ఆదివారం
27•1•2019
కరీంనగర్
• వెల. రూ.8
• సంపుటి 8 • సంచిక 212
• పేజీలు : 16 + 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD


గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న రాష్ట్ర గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్


గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం ఢిల్లీలోని రాజ్‌పథ్‌లో సైనిక దళాల కవాతు

జంగిల్ బచావో
జంగిల్ బడావో

అడవుల సంరక్షణకు ముఖ్యమంత్రి సరికొత్త నినాదం

అటవీశాఖకు సాయుధ పోలీసుల అండ • కలప స్మగ్లర్లపై పీడీ యాక్టు నమోదుచేస్తాం
పూచికపుల్ల కూడా బయటకుపోవద్దు • అటవీప్రాంతాల్లో పెద్దసంఖ్యలో చెక్‌పోస్టులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న అడవిని కాపాడాలని, పోయిన అడవిని పునరుద్ధరించాలని అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశించారు. 'జంగిల్ బచావో, జంగిల్ బడావో' అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఓ వైపు చెట్లు పెంచడంకోసం హరితహారం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ, మరోవైపు అడవులు అంతరించిపోతుంటే చూస్తూ కూర్చోవడం వల్ల లాభం లేదని, ఉన్న అడవిని కాపాడకుండా.. హరితహారం లాంటి ఎన్ని కార్యక్రమాలు అమలుచేసినా ఫలితం రాదని అన్నారు. అడవిని కాపాడే విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని, ఇందుకోసం పోలీసులు, అటవీ శాఖ అధికారులు కలిసి పనిచేయాలని తెలిపారు. 'అటవీ శాఖకు సాయుధ పోలీసులు అండగా నిలుస్తారు. అడవులను నరికేవారిని, స్మగ్లింగ్‌చేసేవారిని గుర్తించే పనిలో ఇంటెలిజెన్స్ ఉంది. వారిని గుర్తించగానే చర్యలు ప్రారంభం కావాలి. స్మగ్లింగ్ జీరో సైజుకు రావాలి. స్మగ్లింగ్‌కు పాల్పడేవారిపై పీడీ యాక్టు నమోదుచేయాలి' అని స్పష్టం చేశారు. అడవుల సంరక్షణ, మొక్కల పెంపకంకోసం తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కేసీఆర్ శనివారం ప్రగతిభవన్‌లో పోలీస్, అటవీశాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.

> రాష్ట్రంలో పచ్చదనం పెంచడానికి బహుముఖ వ్యూహం రూపొందించి, అమలు చేయాలి. ప్రస్తుతమున్న అడవిని పూర్తిస్థాయిలో రక్షించాలి. అటవీ భూమిలో కోల్పోయిన పచ్చదనాన్ని పునరుద్ధరించాలి. గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక వనాలను పెంచాలి. హైదరాబాద్, వరంగల్ లాంటి మహా నగరాలతోపాటు అన్ని పట్టణ ప్రాంతాల్లో కాలుష్య నివారణకు పచ్చదనం పెంచాలి.
> - ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

అంకితభావం కావాలి

'ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఇంకా అడవి ఉన్నది. ఆ జిల్లాల్లోనే స్మగ్లింగ్ కూడా

మిగతా 2వ పేజీలో



- జాయింట్ ఫ్లయింగ్ స్క్వాడ్లతో సోదాలు
- టీఆర్‌ఎస్ నేతలు స్మగ్లింగ్‌కు పాల్పడితే.. ముందు వారినే అరెస్టుచేయండి
- పర్యావరణ రక్షణ కోసం కొత్తచట్టం రూపొందించాలి
- నిధుల కొరత రాకుండా గ్రీన్‌ఫండ్ ఏర్పాటు
- అడవుల సంరక్షణ, మొక్కల పెంపకంపై సీఎం కేసీఆర్ సమీక్ష


శనివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన 70వ గణతంత్ర వేడుకల్లో ప్రసంగిస్తున్న రాష్ట్ర గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్

- ఉక్కు సంకల్పంతో సాగునీటి ప్రాజెక్టులు
- అటవీ, పర్యావరణ పరిరక్షణకు కఠినచర్యలు
- కాళేశ్వరంతో మూసీ అనుసంధానం
- 70వ గణతంత్ర వేడుకల్లో గవర్నర్ నరసింహన్ ప్రసంగం

సంక్షేమంలో స్వర్ణయుగం

మహనీయుల త్యాగస్ఫూర్తితో సమగ్రాభివృద్ధికి అంకితం: గవర్నర్

ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ:

తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమరంగానికి స్వర్ణయుగం నడుస్తున్నదని గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్ అన్నారు. దేశంలో మరే రాష్ట్రం కూడా సంక్షేమంకోసం ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంలేదని తెలిపారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకొనేందుకు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.99.647 కోట్లు ఖర్చు చేసిందని, రానున్న రోజుల్లో మరో రూ.1.17 లక్షల కోట్ల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మానవ జీవన ప్రమాణాల్లో గుణాత్మకమైన మార్పు తీసుకొచ్చేందుకు ఆయా రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. మూసీని కాళేశ్వరంతో అనుసంధానిస్తామన్న గవర్నర్.. వ్యవసాయం దాని అనుబంధ రంగాల అభివృద్ధికి కృషిచేస్తున్నామని చెప్పారు. వెయ్యి మెగావాట్ల ఉత్పత్తి

మిగతా 2వ పేజీలో

కొన్నచోటే వాహనాల రిజిస్ట్రేషన్

ఏప్రిల్ 1 నుంచి అమలు • డీలర్ల వద్దే హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్లు 3


శనివారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో కురుస్తున్న భారీవర్షం

పలుచోట్ల భారీ వర్షం

ధర్మపురిలో అత్యధికంగా 5 సెం.మీ. వర్షపాతం

- రాష్ట్రంపై ఉపరితల ద్రోణి
- చలిగాలులతో తగ్గిన ఉష్ణోగ్రతలు
- నేడు, రేపు ఓ మోస్తరు వానలు
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

7

ఉపరితల ఆవర్తనం, ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలోని పలుచోట్ల భారీవర్షం కురిసింది. శనివారం రాత్రి పది గంటల తర్వాత హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో కుండపోత పడింది. రహదారులపై నీరు నిలిచి వాహన రాకపోకలకు అంతరాయం కలిగింది. జగిత్యాల జిల్లా ధర్మపురిలో అత్యధికంగా 5 సెం.మీ. వర్షపాతం నమోదైంది. చలిగాలుల తీవ్రత పెరిగి ఉష్ణోగ్రతలు తగ్గాయి. ఆది, సోమవారాల్లోనూ రాష్ట్రంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో తేలికపాటి వర్షాలు, అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీవానలు కురువొచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

వారంలో మూడువేల ఉద్యోగాల భర్తీ

గణతంత్ర వేడుకల్లో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పెండింగ్‌లో ఉన్న మూడువేల ఉద్యోగాలను రాబోయే వారంరోజుల్లో భర్తీ చేయనున్నట్టు టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి తెలిపారు. ఇప్పటి వరకు 18 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, గత ఒక్కఏడాదే పది వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. శనివారం టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్సీ ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారన్నారు. ఈ నాలుగేండ్లలో 20 వేల ఉద్యోగాలు ఇవ్వడం మామూలు విషయం కాదని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల్లో సమస్యలు, కోర్టు కేసుల ఇబ్బందుల నేపథ్యంలో టీఎస్‌పీఎస్సీకి సంబంధం లేనప్పటికీ విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తున్నదన్నారు. కొన్ని శాఖలు రిక్రూట్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసుకుంటున్నాయని, గ్రూప్ పరీక్షలు, పాలనాపరమైన ఉద్యోగాల భర్తీ మాత్రమే టీఎస్‌పీఎస్సీ పని అని వెల్లడించారు. ట్యూటర్లు, పారా మెడికల్, టీచర్ పోస్టుల భర్తీ పూర్తి అయితే దాదాపు అన్ని పూర్తయినట్టేనని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ నిర్వహించాల్సిన పరీక్షలు, విడుదల చేయాల్సిన నోటిఫికేషన్లు ఏమీలేవన్నారు. కమిషన్‌కున్న పలు సమస్యలు ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించుకుంటామన్నారు.

పీజీ ప్రవేశ పరీక్షలు ఆన్‌లైన్‌లో

వర్సిటీలవారీగా ప్రవేశాల కౌన్సెలింగ్
వారంలో జరిగే వీసీల సమావేశంలో తుదినిర్ణయం!

3



పద్మశ్రీ పురస్కారాన్ని తిరస్కరించిన గీతా మెహతా

4

షట్‌డౌన్‌కు తాత్కాలిక విరామం

- రాజకీయ ఒత్తిడితో దిగివచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- ఫిబ్రవరి 15 వరకు ప్రభుత్వాన్ని తెరిచేందుకు అంగీకారం
- గోడ నిర్మాణంపై ఒప్పందానికి రాకపోతే మళ్లీ షట్‌డౌన్
- అత్యవసర స్థితి విధించి అయినా గోడ నిర్మిస్తానని పునరుద్ఘాటన



4



శనివారం 70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్. చిత్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, నగర పోలీస్ కమిషనర్ అంజనీకుమార్ తదితరులు కూడా ఉన్నారు.



పరేడ్‌మైదానంలో జాతీయ గీతాలాపన సందర్భంగా గౌరవ సూచకంగా లేచి నిలుచున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, హోంమంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ తదితరులు



గణతంత్ర దిన వేడుకల కోసం పరేడ్‌గ్రౌండ్‌కు చేరుకున్న గవర్నర్ నరసింహన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు



గణతంత్ర వేడుకల్లో డీజీపీ మహేందర్‌రెడ్డి



పరేడ్‌గ్రౌండ్‌లో సైనికుల స్మారకస్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సీఎం కేసీఆర్



పరేడ్‌మైదానంలో జాతీయ గీతాలాపన సందర్భంగా గౌరవ సూచకంగా లేచి నిలుచున్న శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీలు జితేందర్‌రెడ్డి, జోగినిపల్లి సంతోష్‌కుమార్, మాజీ డిప్యూటీ సీఎం కడియం, మాజీ మంత్రులు కే తారకరామారావు, జగదీశ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు

మురిసిన మువ్వన్నెలు

- పరేడ్‌గ్రౌండ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు
- హాజరైన సీఎం కేసీఆర్ ప్రభృతులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో శనివారం గణతంత్ర దిన వేడుకలు ఘనంగా జరిగాయి. పోలీసుల కవాతు, ఎన్సీసీ క్యాడెట్ల ఉత్సాహం, బ్రాస్‌బ్యాండ్, పైప్‌బ్యాండ్ ప్రదర్శనలతో సంబురాలు అంబరాన్నంటాయి. మొదట ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పరేడ్‌గ్రౌండ్‌కు చేరుకొని సైనిక స్మారకస్తూపం వద్ద పుష్పగుచ్ఛాన్ని ఉంచి నివాళులర్పించారు. సీఎంకు ఎయిర్ వైస్ మార్షల్ ఎస్‌కే ఝా, వింగ్ కమాండర్ కేవీ శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి అధర్‌సిన్హా తదితరులు స్వాగతం పలికారు. ఉదయం 11 గంటలకు పరేడ్‌గ్రౌండ్ చేరుకున్న గవర్నర్ నరసింహన్‌కు ముఖ్యమంత్రితోపాటు ఇతర అధికారులు స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ ప్రదర్శనకుగాను టీఎస్‌ఎస్పీ ఆరో బెటాలియన్, ఎన్‌సీసీ బాయ్స్, తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విభాగాలకు బహుమతులు లభించాయి. వేడుకల్లో హోంమంత్రి మహమూద్ అలీ, శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, సీఎస్ ఎస్కే జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే జీ జగదీశ్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

ప్రణబ్‌ముఖర్జీకి గవర్నర్ అభినందనలు

దేశంలో అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డుకు ఎంపికైన మాజీ రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీకి గవర్నర్ నరసింహన్ అభినందనలు తెలిపారు. శనివారం గవర్నర్ ఆయనకు ఫోన్‌చేసి మాట్లాడారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ప్రణబ్ భారతరత్నకు పూర్తి అర్హుడని గవర్నర్ పేర్కొన్నారు.

సంక్షేమంలో స్వర్ణయుగం

మూడోపేజీ తరువాయి...

సామర్థ్యంతో భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ ఈ ఏడాది నుంచి ఉత్పత్తి ప్రారంభిస్తుందని వెల్లడించారు. 70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన శనివారం పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. మహనీయుల త్యాగస్ఫూర్తితో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడంతోపాటు ప్రజలంతా సమానాభివృద్ధి పొందేలా బంగారు తెలంగాణ నిర్మాణంకోసం రాష్ట్రప్రభుత్వం మనసావాచా, కర్మణా పునరంకితమవుతుందని ప్రకటించారు.

రాష్ట్ర అభివృద్ధికి పునరంకితం

తెలంగాణలో కే చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో ఏర్పడిన తొలి ప్రభుత్వం అన్నిరంగాల్లో పునర్నిర్మాణ ప్రక్రియను భారీగా చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తక్కువకాలంలోనే బాలారిష్టాలను అధిగమించి అద్భుత విజయాలను సాధించిందన్నారు. ప్రజాసంక్షేమంలోనూ, అభివృద్ధిలోనూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల హృదయాలను గెలుచుకున్నాయని చెప్పారు. అందుకే గత ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని పూర్తిగా సమర్థించారని, రెండోసారి అధికార బాధ్యతలను చేపట్టిన ప్రభుత్వం తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏటా రూ.40 వేల కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు.

ఉక్కుసంకల్పంతో సాగునీటి ప్రాజెక్టులు

గోదావరి, కృష్ణ బేసిన్లలో తెలంగాణ వాటా 1300 టీఎంసీల నీటిని వాడుకోవడానికి రూ.2.25 లక్షల కోట్ల అంచనాతో సాగునీటి ప్రాజెక్టుల పనులు పూర్తిచేసి 1.25 కోట్ల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని గవర్నర్ చెప్పారు. ఇప్పటికే రూ.99 వేల కోట్లమేర వ్యయమైందని, మిగతా పనుల కోసం మరో రూ.1.17 లక్షల కోట్లతో ప్రణాళికలు సిద్ధమయ్యాయని వివరించారు. మిషన్ కాకతీయ వల్ల భూగర్భజలమట్టం పెరిగిందని చెప్పారు. తాగునీటి ప్రాజెక్టు మిషన్ భగీరథ మార్చినాటికి పూర్తవుతుందని తెలిపారు.

రైతుబంధుకు విశ్వవ్యాప్త గుర్తింపు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం జాతీయ ఎజెండాలో భాగం కావడమే కాకుండా ఐక్యరాజ్యసమితి ప్రశంసలను పొందిందని, అనేక రాష్ట్రాలు తెలంగాణ మార్గాన్ని అనుసరిస్తున్న విషయాన్ని గవర్నర్ ప్రస్తావించారు. రైతుబంధు ప్రయోజనాలను సమర్థంగా ప్రజలకు అందించడానికి చేపట్టిన భూరికార్డుల ప్రక్రియ 94 శాతం సక్సెస్ అయిందని తెలిపారు. వ్యవసాయం, దాని అనుబంధ వృత్తులను నిలబెట్టేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను అమలుచేస్తున్నదన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటికి తీవ్ర సంక్షోభంలో ఉన్న విద్యుత్ రంగంలో ఇప్పుడు అద్భుతాలు జరుగుతున్నాయని గవర్నర్ కొనియాడారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను సరఫరాచేయడమే కాకుండా మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చడానికి ప్లాంట్ల నిర్మాణాన్ని శరవేగంగా పూర్తిచేస్తున్నదన్నారు.

మానవప్రగతికి అత్యంత ప్రాధాన్యం

నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పుడే ప్రజల జీవన ప్రమాణాల్లో గుణాత్మక మార్పు సాధ్యమని గట్టిగా నమ్మిన తెలంగాణ ప్రభుత్వం.. ప్రగతికాముకులు గుర్తిస్తున్న మానవ ప్రగతి సూచికల్లో ప్రధానమైన ఈ రంగాలకు ప్రాధాన్యమిస్తున్నదని గవర్నర్ చెప్పారు. విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తున్నదని, ఈ ఏడాది నియోజకవర్గానికొక బీసీ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని ప్రారంభించబోతున్నట్టు తెలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను పటిష్ఠపరిచేందుకు అన్ని దవాఖానల్లో వసతులను ప్రభుత్వం మెరుగుపరిచిందని గవర్నర్ చెప్పారు. కంటివెలుగు పథకం దిగ్విజయంగా కొనసాగుతున్నదని, త్వరలోనే చెవి, ముక్కు, గొంతు, దంత వ్యాధుల నివారణకోసం వైద్యబృందాలతో ఊరూరా శిబిరాలు నిర్వహించే కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. దేశంలో అత్యుత్తమ ప్రజావైద్యం అందుతున్న తొలి మూడు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని నీతిఆయోగ్ ఇటీవల ప్రకటించిన సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సూచిక 2018లో పేర్కొనడం మనందరికీ గర్వకారణమని అన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో శాంతిభద్రతల రక్షణ

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకోసం అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీస్ కమాండ్ కంట్రోల్‌రూం తయారవుతున్నదని గవర్నర్ చెప్పారు. దేశంలో మరే రాష్ట్రానికి సాధ్యం కానివిధంగా తెలంగాణ కఠినమైన ఆర్థిక క్రమశిక్షణతో స్థిరమైన వృద్ధిరేటు సాగిస్తున్నదని, కొత్త కార్యక్రమాలను ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. తెలంగాణ ప్రజానీకానికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

ఇండ్ల నిర్మాణానికి ఆర్థికసాయం

పేద ప్రజలకోసం రెండు పడక గదులతో కూడిన 2.72 లక్షల ఇండ్ల నిర్మాణం పురోగతిలో ఉన్నదని, వచ్చేరోజుల్లో పేద ప్రజలకు వారి సొంతస్థలంలో రెండు పడక గదుల ఇల్లు నిర్మించుకునేందుకు ఉచితంగా రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్టు గవర్నర్ తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 12,751 గ్రామాలకు కచ్చితంగా బీటీ రోడ్డు ఉండాలని ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకొన్నదని పేర్కొన్నారు. కొత్త పంచాయతీరాజ్ చట్టంతో తెలంగాణ పల్లెల్లో గ్రామస్వరాజ్యం వెల్లివిరియనుందన్నారు. 3146 గ్రామాల్లో ఎస్టీలే సర్పంచ్‌లుగా ఎన్నికవుతున్నారని చెప్పారు. పరిపాలన ప్రజలకు చేరువ చేయడంకోసం కొత్త జిల్లాలు, డివిజన్లు, మండలాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. త్వరలోనే నారాయణపేట, ములుగు జిల్లా లు కూడా ఏర్పాటవుతున్నాయన్నారు. మూసీనదిని పునర్జీవింపజేయడంకోసం కాళేశ్వరంతో మూసీ పరీవాహక ప్రాంతాన్ని అనుసంధానంచేయాలని, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను కూడా కాళేశ్వరంతో అనుసంధానానికి ప్రభుత్వం సంకల్పించినట్టు పేర్కొన్నారు. అటవీ, పర్యావరణ పరిరక్షణకు కఠినచర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.

కలప స్మగ్లర్‌పై పీడీ యాక్టు

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ: కలప స్మగ్లింగ్ చేస్తున్న ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన షేక్ షబ్బీర్‌పై పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేశారు. ఇచ్చోడ, నేరడిగొండ, గుడిహత్నూర్, ఆదిలాబాద్ గ్రామీణ పోలీస్ స్టేషన్లలో కలప అక్రమ రవాణా కేసులు 12, అటవీశాఖలో 9 కేసులు షబ్బీర్‌పై నమోదయ్యాయి.





శనివారం ప్రగతిభవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం వందనం చేస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, ఎంపీ సంతోష్‌కుమార్, ఎమ్మెల్యేలు కే తారకరామారావు, వివేకానంద్, బాల్క సుమన్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కర్నె ప్రభాకర్, శంభీపూర్ రాజు, కార్పొరేషన్ల చైర్మన్లు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, సీఎంవో ఓఎస్డీ దేశపతి శ్రీనివాస్ తదితరులు

ముహూర్తం

సూర్యోదయం: 6.53 గంటలకు

సూర్యాస్తమయం: 6.05 గంటలకు

విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంతరుతువు, పుష్యమాసం, కృష్ణపక్షం, సప్తమి మధ్యాహ్నం 3.04 వరకు, తదుపరి అష్టమి, నక్షత్రం: చిత్త మధ్యాహ్నం 2.25 వరకు, తదుపరి స్వాతి, అమృతఘడియలు: ఉదయం 8.12 నుంచి 9.48 వరకు, రాహుకాలం సాయంత్రం 4.41 నుంచి 6.05 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 4.35 నుంచి 5.20 వరకు, వర్జ్యం: రాత్రి 8.02 నుంచి 9.38 వరకు.

లోకం పోకడ



జైలు నుంచి ఎలా బయటపడాలో కూడా ఆల్రెడీ యూ ట్యూబ్‌లో చూసేశారట సార్!

జంగిల్ బచావో.. జంగిల్ బడావో

మూడోపేజీ తరువాయి...

జరుగుతున్నది. అడవులు ఎక్కువగా నరికివేతకు గురవుతున్న ప్రాంతాలను గుర్తించాలి. అక్కడ ఒక్కచెట్టు పోకుండా జాగ్రత్త పడాలి. కఠినంగా వ్యవహరించాలి. చిత్తశుద్ధి, దృఢచిత్తం, అంకితభావమున్న అధికారులను ఆయాప్రాంతాల్లో నియమించాలి. వారికి సాయుధ పోలీసు భద్రత కూడా అందిస్తాం. పోలీసులు, అటవీశాఖ అధికారుల సంయుక్త నిర్వహణలో (జాయింట్ ఫ్లయింగ్ స్క్వాడ్) అడవికి వెళ్లే అన్నిమార్గాల్లో పెద్దసంఖ్యలో చెక్ పోస్టులు ఏర్పాటుచేయాలి. అక్కడా సాయుధ పోలీసుల పహారా పెట్టాలి. మొత్తంగా అడవిలో ఒక్కచెట్టు నరికివేతకు గురికాకుండా, అంగుళం కూడా ఆక్రమణకు లోనుగాకుండా వ్యవహరించాలి' అని సీఎం కేసీఆర్ ఆదేశించారు. రాష్ట్రంలో అడవులను కాపాడే విషయంలో ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని, కలప స్మగ్లర్లపై పీడీ యాక్టు నమోదుచేసి శిక్షిస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్‌వోలు కలిసి తమ జిల్లా పరిధిలో అడవుల సంరక్షణకు కావాల్సిన కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో పోలీస్ ఇన్‌స్పెక్టర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో అడవుల రక్షణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. అటవీ చట్టాలను నిశితంగా సమీక్షించాలని, అడవుల సంరక్షణతోపాటు ఆక్రమణదారులను, స్మగ్లర్లను కఠినంగా శిక్షించడానికి చట్టంలో మార్పులు తీసుకురావాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు.

పచ్చదనం పెంచడానికి బహుముఖ వ్యూహం

'రాష్ట్రంలో పచ్చదనం పెంచడానికి నాలుగు విధాల చర్యలు తీసుకోవాలి. ఒకటి.. ప్రస్తుతమున్న అడవిని పూర్తిస్థాయిలో రక్షించాలి. రెండు.. అటవీ భూమిలో కోల్పోయిన పచ్చదనాన్ని (చెట్లను) పునరుద్ధరించాలి. మూడు.. గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక వనాలను పెంచాలి. నాలుగు.. హైదరాబాద్, వరంగల్‌లాంటి మహా నగరాలతోపాటు అన్ని పట్టణ ప్రాంతాల్లో కాలుష్యాన్ని నివారించడానికి పచ్చదనం పెంచాలి. నగరాలు, పట్టణాల్లో చెట్ల పెంపకానికి ప్రత్యేక వ్యూహం రూపొందించాలి' అని సీఎం కేసీఆర్ అధికారులకు దిశానిర్దేశంచేశారు. 'మాకు ప్రజలే ముఖ్యం. వారి భవిష్యత్తే లక్ష్యం. అంతకుమించిన ప్రాధాన్యం మరొకటి లేదు. రాజకీయ ప్రయోజనంలేదు. భావితరాలు బాగుండాలనే అడవుల రక్షణ, పచ్చదనం పెంచే కార్యక్రమాన్ని ప్రాధాన్యాంశంగా తీసుకున్నాం. స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతాం. కలప స్మగ్లింగుకు పాల్పడేవారు ఎంతటి వారైనాసరే చర్య తీసుకోవాలి. టీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు స్మగ్లింగుకు పాల్పడితే అందరికన్నా ముందు వారినే అరెస్టుచేయండి' అని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.



అడవుల సంరక్షణ, మొక్కల పెంపకానికి తీసుకోవాల్సిన చర్యలపై శనివారం ప్రగతిభవన్‌లో పోలీస్, అటవీశాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్. చిత్రంలో సీఎస్ ఎస్కే జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డి, అటవీశాఖ పీసీసీఎఫ్ పీకే ఝా, అడిషనల్ డీజీ జితేందర్, ఐజీలు నవీన్‌చంద్, స్టీఫెన్ రవీంద్ర, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, బాల్క సుమన్, ఎమ్మెల్సీలు కర్నె ప్రభాకర్, శంభీపూర్ రాజు, కార్పొరేషన్ల చైర్మన్లు శేరి సుభాష్‌రెడ్డి, గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు కూడా ఉన్నారు.

12 శాతం కూడా పచ్చదనం లేదు

'భూ భాగంలో 33 శాతం పచ్చదనం ఉంటేనే పర్యావరణం సమతుల్యంగా ఉంటుంది. తెలంగాణలో 24 శాతమే అటవీభూమి ఉన్నదని అధికారిక లెక్కల్లో ఉంది. కానీ, రాష్ట్ర భూభాగంలో 12 శాతం కూడా పచ్చదనం లేదు. అటవీ ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత విషాదకరంగా ఉంది. సమైక్య రాష్ట్రంలో పెద్దఎత్తున అడవుల నరికివేత జరిగింది. లక్షల ఎకరాల్లో అడవిపోతున్నా ప్రేక్షక పాత్ర వహించారు. ఇప్పటికైనా మేల్కొనాలి. పర్యావరణం సమతుల్యంగా లేకుంటే మానవ మనుగడలేదు. అటవీ భూభాగంలో పోయిన పచ్చదనాన్ని తిరిగి సంపాదించాలి. పెద్దఎత్తున అటవీ పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టాలి. అటవీ భూభాగమంతా పచ్చని చెట్లతో నిండి ఉండాలి. అటవీభూములపై సాగుహక్కులున్న వారితో కూడా ఉభయతారకంగా ఉండే మొక్కల పెంపకం చేయించాలి. వారికి ఆదాయం రావాలి. ఇటు అడవి పెరగాలి. అలాంటి చెట్లను ఎంపికచేయాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.

అటవీ చట్టాలను సమీక్షించాలి

అడవుల సంరక్షణ కోసం ప్రస్తుతమున్న అటవీచట్టాలను పూర్తిస్థాయిలో సమీక్షించాలని సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచడం, అడవులను రక్షించడం, స్మగ్లర్లను శిక్షించడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా పర్యావరణ రక్షణ కోసం కొత్తచట్టం రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పచ్చదనం పెంచే కార్యక్రమానికి నిధుల కొరత రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కాంపా నిధులను వినియోగించుకోవడంతోపాటు, బడ్జెట్లో నిధులు కేటాయిస్తామని, అవసరమైతే గ్రీన్‌సెస్ వసూలుచేస్తామని, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర ప్రజాప్రతినిధులనుంచి నెలకు కొంత మొత్తంలో విరాళం రూపంలో స్వీకరిస్తామని, సీఎస్‌ఆర్ నిధులను కూడా ఈ కార్యక్రమం కోసమే వినియోగిస్తామని చెప్పారు. మొత్తంగా రాష్ట్రంలో నిధుల కొరత రాకుండా గ్రీన్‌ఫండ్ ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, సీఎస్ ఎస్కే జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డి, అటవీశాఖ పీసీసీఎఫ్ పీకే ఝా, అడిషనల్ డీజీ జితేందర్, ఐజీలు నవీన్‌చంద్, స్టీఫెన్ రవీంద్ర, నాగిరెడ్డి, సీసీఎఫ్ రఘువీర్, సీఎంవో అధికారులు భూపాల్‌రెడ్డి, ప్రియాంక వర్గీస్, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, బాల్క సుమన్, ఎమ్మెల్సీలు కర్నె ప్రభాకర్, శంభీపూర్ రాజు, కార్పొరేషన్ల చైర్మన్లు శేరి సుభాష్‌రెడ్డి, గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నర్సరీల ఏర్పాటు

'తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో భారీగా మొక్కల పెంపకం చేపట్టాలి. ప్రతీఇంట్లో చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలి. గ్రామాల్లో చెట్ల పెంపకం కోసం పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు తెచ్చాం. ప్రతీగ్రామంలో కచ్చితంగా నర్సరీలు ఏర్పాటుచేయాలి. విరివిగా మొక్కలు నాటి, వాటిని రక్షించే బాధ్యతను స్థానికసంస్థలు స్వీకరించాలి' అని సీఎం కేసీఆర్ కోరారు. 'నగరాలన్నీ కాలుష్యంతో నిండిపోయాయి. ఢిల్లీలో కాలుష్యం వల్ల రోగాలొస్తున్నాయి. మిగతా నగరాల పరిస్థితి కూడా అలాగే ఉన్నది. హైదరాబాద్‌లో ఉండటం ఇప్పటివరకు మన అదృష్టమని భావిస్తున్నాం. కానీ జాగ్రత్తగా ఉండకపోతే అది దురదృష్టంగా మారుతుంది. పట్టణ ప్రాంతాల్లో జనాభాకు తగ్గట్టుగా పచ్చదనం పెంచకుంటే భావితరాలకు ముప్పు ఏర్పడుతుంది. కాబట్టి హైదరాబాద్, వరంగల్‌లాంటి మహానగరాలతోపాటు అన్ని నగరాలు, పట్టణాల్లో విరివిగా చెట్లు పెంచాలి. అటవీ బ్లాకులను గుర్తించాలి. వాటిని పార్కులుగా మార్చాలి. వాటిలో వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటుచేయాలి. వాకర్స్ క్లబ్బులు ఏర్పాటుచేసి, ఆయా ఫారెస్టు బ్లాకుల సంరక్షణ బాధ్యతలను వారికే అప్పగించాలి. అని సీఎం చెప్పారు.



గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఎట్‌హోం కార్యక్రమంలో గవర్నర్ నరసింహన్ దంపతులు, సీఎం కేసీఆర్ , నల్లగొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ సలీం



ఎట్‌హోం కార్యక్రమంలో సీఎం కేసీఆర్‌తో ముచ్చటిస్తున్న సీఎల్పీ నేత భట్టివిక్రమార్క. చిత్రంలో శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, ఏపీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, హోం మంత్రి మహమూద్ అలీ కూడా ఉన్నారు.



శనివారం రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి, మాజీ హోం మంత్రి నాయిని, సైయెంట్ కంపెనీ వ్యవస్థాపక చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, టీటీడీపీ అధ్యక్షుడు ఎల్ రమణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, ఎంపీ కే కేశవరావు, టీఎస్‌ఎఫ్‌సీ చైర్మన్ జీ రాజేశం గౌడ్, మండలి మాజీ చైర్మన్ చక్రపాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, పీసీసీచీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు



ఎట్‌హోం కార్యక్రమంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాటామంతి. చిత్రంలో మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, టీ సుబ్బరామిరెడ్డి

అకాన్కాగో శిఖరంపై తరుణ్‌జోషి



హైదరాబాద్ స్పెషల్ బ్రాంచి జాయింట్ పోలీసు కమిషనర్ తరుణ్‌జోషి.. జనవరి 24న దక్షిణ అమెరికాలో అత్యంత ఎత్తైన (20,886 అడుగులు) అకాన్కాగో పర్వతాన్ని అధిరోహించారు. పర్వతారోహణకు 14 గంటల 15 నిమిషాలు పట్టింది. ఈ ఘనత సాధించిన తరుణ్‌జోషిని సీపీ అంజనీ కుమార్ అభినందించారు.

- హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

రాజ్‌భవన్‌లో ఎట్‌హోం

- గవర్నర్ తేనీటి విందుకు హాజరైన సీఎం కేసీఆర్
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు
- అతిథులను ఆప్యాయంగా పలుకరించిన గవర్నర్ దంపతులు

ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గవర్నర్ నరసింహన్ శనివారం రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన ఎట్‌హోం కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. గవర్నర్ దంపతులు అతిథులకు స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ దంపతులు సీఎంతో కలిసి విందుకు హాజరైన అతిథులను ఆప్యాయంగా పలుకరించారు. శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మండలి చైర్మన్ స్వామిగౌడ్, సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్, ఏపీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, మంత్రి పితాని సత్యనారాయణ, ఎంపీ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్, టీటీడీపీ అధ్యక్షుడు ఎల్ రమణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, టీ సుబ్బరామిరెడ్డి, మాజీ గవర్నర్ రోశయ్య, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి, సభ్యులు సీహెచ్ విఠల్, మొయినుద్దీన్, నమస్తే తెలంగాణ ఎడిటర్ కట్టా శేఖర్‌రెడ్డి, తెలంగాణ టు డే ఎడిటర్ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమానికి హాజరైన పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కరచాలనం చేస్తున్న సీఎం కేసీఆర్.. సీఎం కేసీఆర్‌ను ఆలింగనం చేసుకొని ఆనందం పంచుకుంటున్న సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి

సీఎంను ఆలింగనం చేసుకున్న జానారెడ్డి

ఎట్‌హోం కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ సీనియర్ నేత కే జానారెడ్డి తనతో కరచాలనం చేసిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావును గట్టిగా ఆలింగనం చేసుకున్నారు. సీఎం కేసీఆర్‌తో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్, సీఎల్పీనేత మల్లు భట్టివిక్రమార్క కొద్దిసేపు ముచ్చటించారు. పవన్‌కల్యాణ్‌ను గవర్నర్ ఆత్మీయంగా పలుకరించారు. పవన్‌కల్యాణ్ టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావుతో ప్రత్యేకంగా మాట్లాడి ఆలింగనం చేసుకున్నారు.

గవర్నర్, సీఎం సుదీర్ఘభేటీ

ఎట్‌హోం కార్యక్రమం తర్వాత రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌తో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇద్దరి మధ్య గంటన్నరపాటు సుదీర్ఘ చర్చ జరిగినట్టు తెలిసింది. చండీయాగం విజయవంతం కావడం, పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తుది అటవీ అనుమతులు రావడం, అటవీ నేరాలను అదుపుచేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యల విషయాలను సీఎం గవర్నర్‌కు వివరించినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై కూడా చర్చ జరిగినట్టు తెలిసింది. ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ మద్దతుదారులు ఘన విజయం సాధిస్తుండటం, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏకగ్రీవంగా సర్పంచ్‌లు ఎన్నికవడం, వారికి తగిన ప్రోత్సాహం వంటి అంశాలను సీఎం గవర్నర్‌కు వివరించినట్టు సమాచారం.

టీఆర్‌ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ



టీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం తెలంగాణ భవన్‌లో టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో హోంమంత్రి మహమూద్‌అలీ, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కవిత, సహాయ కార్యదర్శి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. -నమస్తే తెలంగాణ, హైదరాబాద్

ఏప్రిల్ నుంచి కొన్నచోటే రిజిస్ట్రేషన్

- ఏజెంట్ల మోసాలు, అవినీతిని తగ్గించేందుకు ఏర్పాట్లు
- డీలర్ల వద్దే హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్లు
- ఎక్కువ ఫీజు వసూలుచేసే డీలర్లపై కఠినచర్యలు
- కసరత్తు మొదలుపెట్టిన రాష్ట్ర రవాణాశాఖ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వ్యక్తిగత వాహనాల రిజిస్ట్రేషన్లను వాహన డీలర్ల వద్దే జరిపేందుకు రాష్ట్ర రవాణాశాఖ చర్యలు చేపట్టింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలులోకి తీసుకొచ్చేందుకు తీవ్ర కసరత్తు చేస్తున్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను డీలర్లకే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. దాంతో రాష్ట్రంలో తొలుత రవాణేతర వాహనాల రిజిస్ట్రేషన్లను డీలర్ల దగ్గరే నిర్వహించేందుకు చర్యలు ప్రారంభించారు. ఈ విధానంతో రవాణాశాఖ కార్యాలయాల వద్ద ఏజెంట్ల మోసాలు, అవినీతిని తగ్గించేందుకు అవకాశాలు ఉన్నాయి. అలాగే రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీఏ కార్యాలయాల చుట్టూ తిరుగాల్సిన అవసరం తప్పుతుంది. దీనికి సంబంధించిన జీవో నంబరు 83ను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జారీచేసింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలులోకి రానున్న ఈ విధానంలో తొలుత వ్యక్తిగత వాహనాలైన కార్లు, బైకులను విక్రయించే దుకాణాల వద్దే రిజిస్ట్రేషన్ చేసుకొనే వీలు కల్పిస్తూ మార్గదర్శకాలు రూపొందించారు. వాహన రిజిస్ట్రేషన్లకు నిర్దేశించిన మొత్తం కన్నా ఎక్కువగా వసూలుచేసే డీలర్లకు భారీ జరిమానా విధించడంతోపాటు డీలర్‌షిప్‌ను కొన్ని నెలలపాటు సస్పెండ్ చేయనున్నారు. హైసెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లను (హెచ్‌ఎస్‌ఆర్పీ) డీలర్లే అమర్చాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టంచేశారు. హెచ్‌ఎస్‌ఆర్పీ లేకుండా వాహనం బయటకువస్తే భారీగా జరిమానా విధించనున్నారు. అలాగే నెలపాటు రిజిస్ట్రేషన్లు చేయకుండా సదరు వాహన డీలర్‌పై నిషేధం విధించనున్నారు. రెండోదఫా కూడా ఇదే తప్పు చేస్తే మూడునెలలపాటు డీలర్ రిజిస్ట్రేషన్ లైసెన్స్‌ను సస్పెన్షన్‌లో పెట్టడంతోపాటు రూ.5 లక్షల జరిమానా వసూలు చేస్తారు. ఇదే తప్పు మళ్లీమళ్లీ చేస్తే రిజిస్ట్రేషన్ లైసెన్సు రద్దుచేసి డీలర్లపై కేసులు నమోదుచేయనున్నారు. అలాగే ప్రభుత్వ నిర్దేశిత ఫీజు కంటే ఎక్కువగా వసూలుచేసే డీలర్లకు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు జరిమానా విధించేలా మార్గదర్శకాలు రూపొందించారు.

ఆన్‌లైన్ వ్యవస్థ కోసం రూ.11 కోట్లు

కొత్త విధానం అమలుకు ప్రస్తుతం ఉన్న వ్యవస్థను సమూలంగా మార్చాల్సి వస్తుంది. డీలర్ల వద్ద వాహనాల రిజిస్ట్రేషన్లు చేపట్టేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకోసం దాదాపు రూ.11 కోట్లు అవసరం అవుతాయని రవాణాశాఖ అధికారులు లెక్కలేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిధుల విడుదలకు ఆటంకం ఏర్పడటం వల్ల ఆన్‌లైన్ వ్యవస్థ ఏర్పాటుకు కొంత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. ఫ్యాన్సీ నంబర్లు కావాలనుకొనేవారు తప్పనిసరిగా రవాణా శాఖ కార్యాలయాలకు రావాల్సి ఉంటుంది.

త్వరలోనే అమలు



కార్లు, బైకులను డీలర్ల దగ్గరే రిజిస్ట్రేషన్ చేయించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి డీలర్ల దగ్గరే రిజిస్ట్రేషన్‌తోపాటు హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్లు కూడా ఇప్పిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా అమలుచేయడానికి ముందుగా కొన్ని ప్రాంతాల్లో ప్రయోగాత్మక అమలుకు ఏర్పాట్లుచేస్తున్నాం. ప్రస్తుతం ఉన్న ఆన్‌లైన్ వ్యవస్థను సమూలంగా మార్చాల్సిన అవసరం ఉన్నది.

– రమేశ్, జాయింట్ కమిషనర్

డీటీసీపీలో ఆన్‌లైన్ సేవలు

- దేశంలోనే తెలంగాణలో ప్రప్రథమం
- ప్రధాన కార్యాలయం, రెండు ప్రాంతీయ, తొమ్మిది జిల్లా కార్యాలయాల్లో సులభంకానున్న అనుమతులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దేశంలోనే ప్రప్రథమంగా డీటీసీపీ కార్యాలయాల్లో ఆన్‌లైన్‌లో ఆఫీసు కార్యకలాపాలను నిర్వహించే విభాగంగా తెలంగాణ డీటీసీపీ (డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్) అవతరించింది. డీటీసీపీ పరిధిలో కొత్త లేఅవుట్లు, అపార్టుమెంట్లు, వాణిజ్య సముదాయాలకు అనుమతులు తీసుకోవాలంటే రెండు నుంచి మూడు నెలల సమయం పట్టేది. ఈ ప్రక్రియ మొత్తం ఫైళ్ల ద్వారా (మాన్యువల్‌గా) జరిగేది. కానీ నేడు అంతా ఆన్‌లైన్‌లోనే కొనసాగుతున్నది. దీనివల్ల ఇండ్ల అనుమతుల ప్రక్రియ సులభతరం అవుతుంది. డీటీసీపీ కార్యాలయానికి సంబంధించిన కార్యకలాపాలన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగడంవల్ల సిబ్బందికి చాలా సమయం ఆదా అవుతుంది. ఫైళ్లను వెతకడమూ సులభమవుతుంది. తొలుత డీటీసీపీ ప్రధాన కార్యాలయంలో ఆన్‌లైన్ విధానం ఆరంభమైంది. ఆ తర్వాత రెండు ప్రాంతీయ కార్యాలయాలు, తొమ్మిది జిల్లా కార్యాలయాలకు ఈ విధానాన్ని విస్తరించారు.

కాగితరహిత విధానం..

ప్రస్తుతం డీటీసీపీ కార్యాలయాల్లో కాగితరహిత విధానం పూర్తిగా అందుబాటులోకి వచ్చేసింది. ఇంటి అనుమతి కోసం డీటీసీపీ కార్యాలయంలో దరఖాస్తు చేసిన వెంటనే.. అట్టి దరఖాస్తును తపాల్ విభాగంలో ఉన్న సిబ్బంది స్కాన్ చేసి క్లర్క్‌కు పంపిస్తారు. అక్కడి నుంచి టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్‌కు వెళ్తుంది. ఆ తర్వాత అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్‌కు, చివరగా డైరెక్టర్ వద్దకు చేరుతుంది. ఈ మొత్తం ప్రక్రియకు గరిష్ఠంగా 30 రోజులు పడుతుంది. ఇల్లు, ప్రాజెక్టు స్థాయిని బట్టి అనుమతినిచ్చే వ్యవధి ఆధారపడుతుంది. దీనివల్ల ప్రజలకు ఇండ్ల అనుమతులు సులువుగా లభిస్తాయి. ఇలా దేశంలోని ఏ ఒక్క డీటీసీపీ కార్యాలయంలోనూ ఆన్‌లైన్‌లో కార్యకలాపాలు జరుగుతున్న దాఖలాల్లేవని.. అప్పటి మంత్రి, టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రోత్సాహంతో విజయవంతంగా ఈ విధానాన్ని అందుబాటులోకి తేగలిగామని డీటీసీపీ సంచాలకుడు కే విద్యాధర్ తెలిపారు.

పీజీకి కామన్ ఆన్‌లైన్ టెస్ట్!

- యూనివర్సిటీలవారీగా ప్రవేశాల కౌన్సెలింగ్
- విద్యార్థులపై భారం తగ్గించేందుకే సంస్కరణలు
- వారంలో జరిగే వీసీల సమావేశంలో తుదినిర్ణయం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఎంసెట్, ఐసెట్, ఎడ్‌సెట్ వంటి ప్రవేశపరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి.. ఇకనుంచి యూనివర్సిటీ పోస్టు గ్రాడ్యుయేషన్ కాలేజీల్లో సీట్లభర్తీకి కూ డా ఆన్‌లైన్‌లో కామన్ పరీక్షను నిర్వహించాలని యోచిస్తున్నది. వారంలో జరుగబోయే విశ్వవిద్యాలయాల వైస్‌చాన్స్‌లర్ల (వీసీ) సమావేశంలో చర్చించి తుదినిర్ణయం ప్రకటించనున్నది. ఇప్పటికే అన్ని యూనివర్సిటీల్లో సీబీసీఎస్(చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం), కామన్ సిలబస్ విధానం అందుబాటులోకి వచ్చింది. దీనివల్ల రాష్ట్రంలోని ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ వంటి పోస్టు గ్రాడ్యుయేషన్ కాలేజీల్లో ప్రవేశాల కోసం ఒకే రకమైన దరఖాస్తుతో అందరికీ కామన్‌గా ఆన్‌లైన్‌లో పరీక్షను నిర్వహించడం సాధ్యమవుతుందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి భావిస్తున్నది. అన్ని వర్సిటీలకు కలిపి కామన్ పీజీ పరీక్షలను నిర్వహించినప్పటికీ.. యూనివర్సిటీల వారీగానే ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగనున్నది. రాష్ట్రవ్యాప్తంగా పీజీ కాలేజీల్లో ప్రవేశాలకు యూనివర్సిటీలవారీగా నిర్వహించే పరీక్షలకు విద్యార్థులు విడివిడిగా దరఖాస్తులు చేయాల్సి వస్తున్నది. దీనివల్ల విద్యార్థులకు ఆర్థికభారంపడటంతోపాటు సమయం వృథా అవుతున్నది. పైగా పరీక్ష కేంద్రాలు కూడా యూనివర్సిటీలవారీగా ఉంటున్నాయి. ఇలాంటి అన్నిరకాల పరిస్థితులపై అధ్యయనంచేసిన తర్వాతే పీజీ ప్రవేశ పరీక్షల నిర్వహణలో సంస్కరణల అవసరాన్ని గుర్తించామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు తెలిపారు. వాస్తవానికి ఈ ప్రతిపాదన రెండేండ్ల క్రితం నాటిది. ఇంతకాలం ఆ యూనివర్సిటీల్లో కామన్ సిలబస్ అందుబాటులో లేకపోవడం వల్ల విడివిడిగానే ప్రవేశ పరీక్షలను నిర్వహించారు. ప్రస్తుతం అన్నివర్సిటీల్లో కామన్ సిలబస్ ఉండటం వల్ల కామన్ ప్రవేశ పరీక్షల నిర్వహణకు ఎలాంటి అవాంతరాలు ఉండబోవని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

రాజ్యాంగ విలువల పరిరక్షణకు కృషిచేద్దాం

- ప్రజలకు మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ పిలుపు
- భారతరత్న అవార్డు ప్రకటించినందుకు కృతజ్ఞతలు



న్యూఢిల్లీ, జనవరి 26: రాజ్యాంగ మౌలిక పునాదులను, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయ, సౌభ్రాతృత్వ విలువలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మాజీ రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ పిలుపునిచ్చారు. 70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన సెంట్రల్ ఢిల్లీలోని తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అక్కడి సీఆర్పీఎఫ్ సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం దేశ ప్రజలకు గంణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. రాజ్యాంగ విలువలకు అనుగుణంగా జీవించేందుకు మరింత దృఢ సంకల్పంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. 'సర్వసత్తాక దేశంగా భారత్ 70వ వసంతంలో ప్రవేశించిన సందర్భంగా దేశ, విదేశాల్లోని భారతీయులందరికీ శుభాకాంక్షలు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగంలో మన పితామహులు బలమైన పునాదులు వేశారు. వీటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నది' అని ఆయన ట్వీట్ చేశారు. తనకు దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న' అవార్డును ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ప్రణబ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నానన్నారు. సుదీర్ఘ ప్రజా జీవితంలో దేశం నుంచి, ప్రజల నుంచి ఎంతో పొందిన తాను ఈ పురస్కారాన్ని వినమ్రంగా స్వీకరిస్తున్నానని పేర్కొన్నారు. 'దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లి మన స్వప్నాలను సాకారం చేసుకునేందుకు దృఢ సంకల్పంతో కృషిచేద్దాం' అని ప్రణబ్ పిలుపునిచ్చారు.

పద్మశ్రీ పురస్కారాన్ని తిరస్కరించిన గీతా మెహతా



భువనేశ్వర్, జనవరి 26: పద్మశ్రీ అవార్డును స్వీకరించేందుకు ప్రముఖ రచయిత్రి, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సోదరి గీతా మెహతా (76)నిరాకరించారు. సాహిత్య, విద్యా రంగాల్లో గీతా మెహతా సేవలకు గుర్తింపుగా కేంద్రం ఆమెకు ఈ అవార్డును ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది లోక్‌సభతోపాటు ఒడిశా శాసనసభ ఎన్నికలు కూడా జరుగనున్న నేపథ్యంలో తాను ఈ అవార్డును స్వీకరిస్తే తప్పుడు సందేశం వెళ్తుందని ఆమె పేర్కొన్నారు. పద్మశ్రీ అవార్డు పొందేందుకు తాను అర్హురాలినని కేంద్రం గుర్తించడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నానని, అయితే త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఈ అవార్డు స్వీకరించడం తనకు, ప్రభుత్వానికి ఇబ్బందికరంగా పరిణమించే అవకాశం ఉన్నందున విచారంతో ఈ పురస్కారాన్ని తిరస్కరిస్తున్నానని శనివారం న్యూయార్క్ నుంచి విడుదల చేసిన ఓ ప్రకటనలో గీతా మెహతా తెలిపారు. 'కర్మ కోలా', 'ఏ రివర్ సూత్రా', 'స్నేక్స్ అండ్ లాడర్స్: గ్లింప్సెస్ ఆఫ్ మోడ్రన్ ఇండియా', 'ఎటర్నల్ గణేశ: ఫ్రం బర్త్ టు రీబర్త్' తదితర పుస్తకాలను రచించి ఎంతో ప్రాచుర్యాన్ని పొందిన గీతా మెహతా 14 డాక్యుమెంటరీలకు దర్శకత్వం వహించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు నవీన్ పట్నాయక్‌ను ఇబ్బందుల్లోకి నెట్టేందుకే మోదీ ప్రభుత్వం గీతా మెహతాకు ఈ అవార్డును ప్రకటించినట్టు పలువురు భావిస్తున్నారు.

'అయోధ్య'పై సుప్రీంకోర్టు త్వరగా తేల్చాలి

- చేతగాకపోతే ఆ సమస్యను మాకు అప్పగించాలి
- కేవలం 24 గంటల్లో వివాదాన్ని పరిష్కరిస్తాం
- రామాలయ నిర్మాణంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్



న్యూఢిల్లీ, జనవరి 26: అయోధ్యలో వివాదాస్పద రామజన్మభూమి-బాబ్రీమసీదు కేసును త్వరగా తేల్చేందుకు సుప్రీంకోర్టు కృషి చేయాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కోరారు. ఈ విషయంలో అనవసర జాప్యం జరిగితే న్యాయ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లే ప్రమాదమున్నదని ఆయన ఓ టెలివిజన్ చానల్‌తో అన్నారు. 'రామమందిర నిర్మాణంపై సుప్రీంకోర్టు త్వరగా తీర్పు ఇవ్వాలి. అది సాధ్యపడకపోతే ఈ అంశాన్ని మాకు అప్పగించాలి. రామజన్మభూమి వివాదాన్ని మేము 24 గంటల్లో పరిష్కరిస్తాం. అంతకంటే అదనంగా ఒక్క గంట సమయాన్ని కూడా తీసుకోము' అని ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. లక్షల మంది ప్రజలను సంతృప్తి పరిచేందుకు సుప్రీంకోర్టు త్వరగా న్యాయం చేయాలని, అది ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచేలా ఉండాలని అన్నారు. ఈ వివాదంలో అనవసర జాప్యం జరుగుతుండటం సంక్షోభానికి, ప్రజల్లో అసహనానికి దారితీస్తున్నదని చెప్పారు. అయోధ్య వివాదం పరిష్కారమవడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదని ఆయన ఆరోపించారు. ఈ సమస్య పరిష్కారం, ట్రిపుల్ తలాక్‌పై నిషేధం అమలుతో దేశంలో సంతుష్ట రాజకీయాలకు శాశ్వతంగా తెరపడుతుందన్నారు. యూపీలో సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ పొత్తు పెట్టుకోవడంపై ఆదిత్యనాథ్ స్పందిస్తూ.. రాష్ట్రంలో ఇప్పటికీ 70 శాతం మంది ఓటర్లు బీజేపీ వెంటే ఉన్నారని, కేవలం 30 శాతం మంది ఓటర్లు మాత్రమే మహాకూటమి వైపు ఉన్నారని చెప్పారు.

షట్‌డౌన్‌కు తాత్కాలిక విరామం

- రాజకీయ ఒత్తిడితో దిగివచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- ఫిబ్రవరి 15 వరకు ప్రభుత్వాన్ని తెరిచేందుకు అంగీకారం
- గోడ నిర్మాణంపై ఒప్పందానికి రాకపోతే మళ్లీ షట్‌డౌన్‌కు సిద్ధమేనని ప్రకటన



వాషింగ్టన్, జనవరి 26: అమెరికా చరిత్రలోనే రికార్డు స్థాయిలో కొనసాగుతున్న ప్రభుత్వ షట్‌డౌన్‌కు తాత్కాలికంగా తెరపడింది. రాజకీయ ఒత్తిడికి తలొగ్గిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మెక్సికో సరిహద్దుల్లో గోడ నిర్మాణానికి నిధులు సాధించలేకపోయినప్పటికీ ప్రభుత్వాన్ని తాత్కాలికంగా మళ్లీ తెరిచేందుకు అంగీకరించారు. గోడ నిర్మాణానికి 570 కోట్ల బిలియన్ డాలర్లు కేటాయించాలని ట్రంప్ పట్టుబడుతున్న విషయం తెలిసిందే. ఇందుకు డెమోక్రాట్లు అంగీకరించడం లేదు. ఇది ప్రభుత్వ షట్‌డౌన్‌కు దారితీయడంతో దాదాపు 8 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు జీతాల్లేక అవస్థలు పడుతున్నారు. గురువారం కుదిరిన ఒప్పందం ప్రకారం ఫిబ్రవరి 15 వరకు ప్రభుత్వానికి నిధులు అందుతాయి. ఈ సమయంలో వలస విధానంపై విస్తృత ఒప్పందంపై చట్టసభ సభ్యులు చర్చించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్లాన్‌కు ప్రతినిధుల సభ, సెనేట్ ఆమోదం తెలుపగా, అనంతరం ట్రంప్ కూడా దీనిపై సంతకం చేశారని శ్వేతసౌధం వెల్లడించింది. కాగా, షట్‌డౌన్ ముగింపునకు సంబంధించిన రెండు బిల్లులను గురువారం సెనేట్ తిరస్కరించింది. మరోవైపు సరిహద్దు భద్రతపై చర్చలు ప్రారంభించాలంటే ముందు ప్రభుత్వాన్ని తెరవాలని డెమోక్రాట్లు హౌస్‌లో డిమాండ్ చేశారు. తాజా ఒప్పందాన్ని ట్రంప్ ఓటమిగా విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే అత్యవసర పరిస్థితి విధించి అయినా గోడ నిర్మిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. 'సరిహద్దు గోడ నిర్మించడం తప్ప మనకు మరో మార్గం లేదు. దీనిపై కాంగ్రెస్ సరైన ఒప్పందానికి రాకపోతే ఫిబ్రవరి 15న మళ్లీ షట్‌డౌన్ విధించేందుకు నేను సిద్ధమే. అవసరమైతే అత్యవసర పరిస్థితి విధిస్తాను' అని ట్రంప్ హెచ్చరించారు. తాజా ఒప్పందంపై స్పీకర్ నాన్సీ పెలోసీ హర్షం వ్యక్తం చేశారు.

బ్రెజిల్‌లో ఘోర ప్రమాదం.. కూలిన ఆనకట్ట

300 మంది గల్లంతు

11 మంది దుర్మరణం

బ్రుమాదిన్హో: బ్రెజిల్‌లో ఘోర ప్రమాదం సంభవించింది. ఆగ్నేయ బ్రెజిల్‌లోని ఓ గని వద్ద శుక్రవారం టైలింగ్స్ డ్యామ్ (మైనింగ్ వ్యర్థాల నిర్వహణ కోసం నిర్మించినది) కుప్పకూలడంతో దాదాపు 300 మంది వరకు గల్లంతయ్యారు. వీరిలో 11 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. మినాస్ గెరియాస్ రాష్ట్రంలో హారిజాంటే నగర సమీపాన ఐరన్‌వోర్ గని వద్ద నిరుపయోగంగా ఉన్న డ్యామ్ కూలడంతో బురద వరదలా పోటెత్తింది. దీంతో బ్రుమాదిన్హో పట్టణ రహదారులు బురదమయం అయ్యాయి. పలు నివాసాలు దెబ్బతిన్నాయి. శుక్రవారం ప్రమాదం జరిగిన కొన్ని గంటల తర్వాత ఏడుగురి మృతదేహాలను వెలికితీశారు. శనివారానికి మృతుల సంఖ్య 11కు పెరిగిందని, మరో 300 మంది వరకు గల్లంతయ్యారని స్థానిక అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఈ గని బ్రెజిల్ దిగ్గజ కంపెనీ వాలేకి చెందినది. 2015లో ఇదే కంపెనీకి చెందిన గని కూలడంతో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. తాజా దుర్ఘటనలో గల్లంతైన వారిలో 150 మంది వరకు ఈ కంపెనీలో పనిచేసే కార్మికులే. తాజా ఘటనతో వాలే షేర్లు కుప్పకూలాయి. న్యూయార్క్ ట్రేడింగ్‌లో 8 శాతం నష్టాలు చవిచూశాయి. రోడ్లు మూసుకుపోవడంతో హెలికాప్టర్లతో బాధితులను రక్షిస్తున్నారు.



కుప్పకూలిన డ్యామ్ ఇదే

సుమారు నడుము లోతు బురదలో చిక్కుకుపోయిన వారిని హెలికాప్టర్ల ద్వారా రక్షిస్తున్న దృశ్యాలు కనిపించాయి. బ్రెజిల్ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో శనివారం ఘటనాప్రాంతాన్ని సందర్శించారు. తాజా దుర్ఘటన మానవ విషాదం అని వాలే కంపెనీ సీఈవో విచారం వ్యక్తం చేశారు. డ్యామ్ నిరుపయోగంలో ఉందని, దాన్ని తొలగించాల్సి ఉండగా, ఇంతలోనే ఆకస్మికంగా కూలిందని చెప్పారు. ఘటన నేపథ్యంలో ఆయన రాజీనామా చేశారు. కాగా, తాజా దుర్ఘటన నేపథ్యంలో వాలే కంపెనీకి ప్రభుత్వం 6.67 కోట్ల డాలర్ల జరిమానా విధించింది.

గంగలో మునిగిన తర్వాతే బాధ్యతలు?

- కుంభమేళాలో ఫిబ్రవరి 4న ప్రియాంక పుణ్యస్నానం
- అదే రోజు రాహుల్‌తో కలిసి విలేకరుల సమావేశం



న్యూఢిల్లీ: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితురాలైన ప్రియాంకా గాంధీ కుంభమేళా సందర్భంగా వచ్చే నెల 4న గంగానదిలో పవిత్ర స్నానం చేశాక బాధ్యతలు చేపట్టనున్నట్టు సమాచారం. ఇటీవలే క్రియాశీల రాజకీయాల్లో ప్రవేశించిన ప్రియాంక ఫిబ్రవరి 4న లక్నోలో తన సోదరుడు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీతో కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొంటారని తెలుస్తున్నది. మౌని అమావాస్య నాడు (ఫిబ్రవరి 4) ప్రయాగ్‌రాజ్‌లోని పవిత్ర సంగమంలో పుణ్యస్నానం చేయాలని ప్రియాంక, రాహుల్ నిర్ణయించుకున్నట్టు అభిజ్ఞ వర్గాల కథనం. ఒకవేళ 4న సాధ్యపడకపోతే వసంత పంచమి నాడు 10న వారు పుణ్యస్నానం చేయొచ్చని ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

ప్రియాంక నియామకం అభినందనీయం: అఖిలేశ్

ఉత్తరప్రదేశ్ తూర్పు ప్రాంత పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రియాంకా గాంధీని నియమించాలని కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని ఆ రాష్ట్ర మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ అభినందించారు. 'ప్రతిభను నిరూపించుకునేందుకు యువతకు అవకాశం కల్పించడం పట్ల ఎస్పీ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నది. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి అభినందనలు తెలియజేస్తున్నాం' అని అఖిలేశ్ పేర్కొన్నారు.

కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ఇద్దరు మిలిటెంట్లు హతం

- సాంబ సెక్టార్‌లో పాక్ చొరబాటుదారుడి పట్టివేత
- పూంచ్ జిల్లాలో పాక్ కాల్పులు.. దీటుగా భారత్ సమాధానం

శ్రీనగర్/ జమ్ము, జనవరి 26: జమ్ముకశ్మీర్ రాజధాని శ్రీనగర్ నగర శివారుల్లోని ఖున్మోహ్ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారు. ఈ ప్రాంతంలో మిలిటెంట్లు దాచుకున్నారన్న సమాచారం మేరకు ఖున్మోహ్ ప్రాంతాన్ని భద్రతాబలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. భద్రతాబలగాల రాకను చూసి మిలిటెంట్లు కాల్పులు జరిపారు. ఆత్మరక్షణార్థం భద్రతాబలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో మిలిటెంట్లు మృతి చెందారు. కాగా, గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో కశ్మీర్ అంతటా మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. కాగా, సాంబ సెక్టార్ పరిధిలో అంతర్జాతీయ సరిహద్దు (ఐబీ) వెంబడి పాకిస్థాన్ చొరబాటుదారుడిని భద్రతా బలగాలు సజీవంగా పట్టుకున్నాయి. చెక్ ఫకీరా ప్రాంతంలో సరిహద్దు ఆవల నుంచి చొరబడిన సదరు వ్యక్తి శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు లొంగిపోవాలని హెచ్చరించినా వినిపించుకోలేదు. దీంతో భద్రతా బలగాల కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన చొరబాటుదారుడు మరణించాడని భావించారు. కానీ దగ్గరకు వెళ్లి చూసే సరికి ప్రాణాలతో ఉండటంతో దవాఖానకు తరలించారు. అతడి పేరు ఫరూఖ్ అహ్మద్ అని, పాకిస్థాన్‌లోని శంకర్‌గఢ్‌లోని బొల్లియాన్ డా కొత్వాయ్ ప్రాంత వాసి అని గుర్తించారు. పూంచ్ జిల్లా పరిధిలో సరిహద్దు వెంబడి నియంత్రణ రేఖపై పాకిస్థాన్ సైన్యం కాల్పులకు తెగబడింది. భారత్ కూడా దీటుగా జవాబిచ్చింది. దీంతో రిపబ్లిక్ డే సందర్భంగా చకన్ దా బాగ్ వద్ద ఇరు పక్షాల మధ్య సంప్రదాయంగా జరిగే మిఠాయిల పంపిణీ ఈ సారి జరుగలేదు.

కర్ణాటకలో ప్రసాదం వికటించి మహిళ మృతి

బెంగళూరు, జనవరి 26: కర్ణాటకలోని చిక్కబల్లపుర జిల్లా పరిధిలోని ఒక దేవాలయం బయట పంపిణీ చేసిన ప్రసాదం తిన్న భక్తులు అస్వస్థతకు గురయ్యారు. ఒక మహిళ మృతి చెందగా, తొమ్మిది మంది దవాఖాన పాలైన ఘటన శుక్రవారం జరిగింది. ఈ ఘటనతో సంబంధం ఉన్న ముగ్గురు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రసాదం తిన్న కవిత (22) అనే మహిళ మృతి చెందగా, ఆమె కుటుంబానికి చెందిన నలుగురితోపాటు తొమ్మిది మంది అస్వస్థతకు గురయ్యారు. చింతామణి పట్టణంలోని గంగమ్మ దేవాలయం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన ఉత్సవాల్లో ఈ ఘటన చోటుచేసుకుంది.





శనివారం శాసనమండలి ఆవరణలో జాతీయజెండాను ఎగురవేసి వందనం చేస్తున్న మండలి చైర్మన్ స్వామిగౌడ్. చిత్రంలో మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ పాతూరి, విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీలు పూల రవీందర్, బాలసాని లక్ష్మీనారాయణ, ఆకుల లలిత, ఎమ్మెస్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.. అసెంబ్లీ ఆవరణలో జెండాకు వందనం చేస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు

మహనీయుల సేవలు మరువలేం

- జాతీయ జెండా ఆవిష్కరణలో మండలి చైర్మన్ స్వామిగౌడ్
- రాజ్యాంగం అత్యంత విలువైనది: స్పీకర్ పోచారం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శాసనమండలిలో చైర్మన్ స్వామిగౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహనీయుల సేవలు మరువలేమన్నారు. శాసనసభలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం చేయడానికి రచించిన రాజ్యాంగం అత్యంత విలువైనదన్నారు. దేశంలో పేద, ధనికుల మధ్య పెరుగుతున్న అంతరాన్ని తగ్గించాల్సిన అవసరమున్నదని తెలిపారు. కార్యక్రమాల్లో చీఫ్‌విప్ పాతూరి సుధాకర్ రెడ్డి, విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీలు పూల రవీందర్, బాలసాని లక్ష్మీనారాయణ, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఆకుల లలిత, ఎమ్మెస్ ప్రభాకర్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

దేశసేవకు పునరంకితం కావాలి

- పరస్పర సహకారంతోనే సమాజంలో శాంతి
- గణతంత్ర దిన వేడుకల్లో హైకోర్టు చీఫ్ జస్టిస్ టీబీ రాధాకృష్ణన్



శనివారం తెలంగాణ హైకోర్టు ప్రాంగణంలో జాతీయజెండాకు వందనం చేస్తున్న హైకోర్టు చీఫ్ జస్టిస్ టీబీ రాధాకృష్ణన్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దేశసేవ చేసేందుకు మనమంతా మరోసారి ప్రతిజ్ఞ తీసుకోవాలని, ఐక్యంగా పనిచేయాలని హైకోర్టు చీఫ్ జస్టిస్ తొట్టతిల్ బీ రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు ఏర్పడిన తర్వాత జరిగిన మొదటి గణతంత్ర వేడుకలను శనివారం హైకోర్టులో ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండా ఎగురవేసిన చీఫ్ జస్టిస్ రాధాకృష్ణన్.. మన రాజ్యాంగవ్యవస్థ పనితీరులో భిన్నత్వంలో ఏకత్వమనే సూత్రం నిత్యం ప్రతిధ్వనిస్తూనే ఉంటుందని గుర్తుచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ నర్సింహారెడ్డి, హైకోర్టు న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్, ఏఏజీ రామచంద్రారావు, అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్ కే లక్ష్మణ్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు ఎమ్మెల్సీ రామచందర్‌రావు, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రెడ్డి, బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు సునీల్‌గౌడ్, హైకోర్టు బార్ ఉపాధ్యక్షుడు హరిప్రీత్, ప్రధాన కార్యదర్శులు కేవీ నర్సింహారెడ్డి, సుంకరి జనార్దన్‌గౌడ్, కోశాధికారి అమృతరావుతోపాటు ప్రభుత్వ న్యాయవాదులు పాల్గొన్నారు.



తెలంగాణభవన్‌లో జాతీయజెండాకు వందనం చేస్తున్న టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు శ్రీనివాస్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు

తెలంగాణభవన్‌లో జెండా ఆవిష్కరణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు శనివారం తెలంగాణభవన్‌లో జాతీయజెండాను ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి, స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించారు. అంతకుముందు తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో హోంమంత్రి మహమూద్ అలీ, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, టీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



శనివారం టీఎస్‌పీఎస్సీ కార్యాలయం ఆవరణలో జాతీయజెండాకు వందనం చేస్తున్న టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి, విఠల్ తదితరులు



తెలంగాణ పట్టణ ఆర్థిక, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ (టీయూఎఫ్ఐడీసీ) కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. -నమస్తే తెలంగాణ, హైదరాబాద్



బ్రిగు ఉప్పల్

నల్లగొండ జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ తనయుడు బ్రిగు ఉప్పల్ ప్రదర్శించిన మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 5వ తరగతి చదువుతున్న బ్రిగు ఉప్పల్ చేతివేళ్లపైనుంచి కారును పోనిచ్చే విన్యాసాన్ని ప్రదర్శించి అబ్బురపరిచాడు.

-నల్లగొండ, నమస్తే తెలంగాణ

దేశాభివృద్ధికి పునరంకితమవుదాం

- 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా పురోగమిద్దాం
- గణతంత్ర వేడుకల్లో సింగరేణి సీఎండీ శ్రీధర్



హైదరాబాద్, నమస్తే తెలంగాణ : దేశాభివృద్ధికి, రాష్ట్ర ప్రగతికి పునరంకితమవుతూ వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా ముందుకు సాగుదామని సింగరేణి సీఎండీ శ్రీధర్ పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ దిశానిర్దేశంలో సింగరేణి ముందుకు సాగుతున్నదని చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సింగరేణి కార్యాలయంలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటుకు ముందు 2009-14 మధ్యకాలంలో బొగ్గు రవాణాలో కేవలం 90లక్షల టన్నుల వృద్ధిని సాధించిన సింగరేణి, తెలంగాణ ఆవిర్భావం తర్వాత 200 లక్షల టన్నుల ఉత్పత్తి వృద్ధి సాధించినట్టు తెలిపారు. సంస్థను విస్తరించే లక్ష్యంతో ఇతర రాష్ట్రాల్లో బొగ్గు గనులు చేపట్టడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. తద్వారా నిర్దేశిత వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ అడ్వైజర్ డీఎన్ ప్రసాద్, ఈడీ అల్విన్, జీఎంలు ఆంథోనీరాజా, నర్సింహమూర్తి, ఎస్టీపీపీ చీఫ్ కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


వెలుగు జిలుగుల తెలంగాణ

- ప్రభుత్వ తోడ్పాటు, సిబ్బంది అకుంఠిత శ్రమవల్లే సాధ్యం
- గణతంత్ర దినోత్సవంలో టీఎస్‌ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ డీ ప్రభాకర్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సీఎం కేసీఆర్ ప్రోత్సాహం, విద్యుత్ సిబ్బంది అకుంఠిత శ్రమ వల్ల నేడు తెలంగాణ వెలుగు జిలుగుల రాష్ట్రంగా మారిందని ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ డీ ప్రభాకర్‌రావు అన్నారు. యాభైనెలలుగా కోతల్లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాతో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని చెప్పారు. శనివారం విద్యుత్‌సౌధలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ప్రభాకర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మిషన్ భగీరథ, ఎత్తిపోతల పథకాలతోపాటు అన్ని రకాల వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరాచేస్తున్నట్లు చెప్పారు. గత జూన్‌నాటికి కొత్తగూడెంలోని 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ యూనిట్‌ను టీఎస్‌జెన్‌కోతో అనుసంధానించామని.. 41 నెలల్లోనే దీన్ని పూర్తి చేశామన్నారు. మణుగూరు, దామరచర్లలో 5080 మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్ యూనిట్లను టీఎస్‌జెన్‌కో ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు చెప్పారు. విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యవస్థను రూ.21,970 కోట్లతో పటిష్ఠపరిచినట్లు పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 98 ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్లు, 6,359 కిలోమీటర్ల ఈహెచ్‌టీ లైన్స్‌ను కొత్తగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పంపిణీ సామర్థ్యాన్ని 14,059 ఎంవీఏ నుంచి 27,254 ఎంవీఏకు పెంచినట్లు వివరించారు. కార్యక్రమంలో టీఎస్‌ట్రాన్స్‌కో జేఎండీ సీ శ్రీనివాసరావు, టీఎస్‌ట్రాన్స్‌కో డైరెక్టర్లు జీ నర్సింగ్‌రావు, టీ జగత్‌రెడ్డి, జే సూర్యప్రకాశ్, బీ నర్సింగ్‌రావు, టీఎస్‌జెన్‌కో డైరెక్టర్లు ఎం సచ్చిదానందం, సీహెచ్ వెంకటరాజం, ఎస్ అశోక్‌కుమార్, లక్ష్మయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌గారూ.. మీరు చదవండి!

సీఎం సందేశాన్ని చదవలేకపోయిన మధ్యప్రదేశ్ మంత్రి



సందేశాన్ని చదవాలని కలెక్టర్‌కు చెప్పి పక్కకు వెళుతున్న మంత్రి ఇమర్తిదేవి. ఇన్‌సెట్‌లో మంత్రి

గ్వాలియర్, జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఇమర్తి దేవి ముఖ్యమంత్రి కమల్‌నాథ్ సందేశాన్ని చదవలేకపోయారు. దాన్ని చదవాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. తొలుత వచ్చీరాని హిందీలో చదివేందుకు ప్రయత్నించిన ఆమె అనంతరం దాన్ని కలెక్టర్‌కు అందించారు. సీఎం సందేశాన్ని కలెక్టర్ చదివి వినిపిస్తారని చెప్పి పక్కకు తప్పుకున్నారు. అనంతరం కలెక్టర్ దాన్ని చదివి వినిపించారు. ఈ ఘటనపై మంత్రి మీడియాతో మాట్లాడుతూ... రెండు రోజులుగా తన ఆరోగ్యం బాగోలేదని, అందుకే చదవడంలో ఇబ్బంది పడ్డానని వివరించారు. గ్వాలియర్ జిల్లాలోని డాబ్రా నియోజకవర్గం నుంచి ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

మూడు లక్షల పుష్పాలతో
సీపీడబ్ల్యూడీ శకటం!



న్యూఢిల్లీ, జనవరి 26: ఏకంగా మూడు లక్షల పుష్పాలను వినియోగించి కేంద్ర ప్రజా పనుల విభాగం(సీపీడబ్ల్యూడీ) రూపొందించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. న్యూఢిల్లీలోని రాజ్‌పథ్‌లో శనివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో దీన్ని ప్రదర్శించారు. ఈ ఏడాది జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతి వేడుకలను జరుపుకుంటున్న నేపథ్యంలో.. గాంధీజీ 'దండి యాత్ర'ను తలపించేలా రంగురంగుల పుష్పాలతో ఆయన ప్రతిమను రూపొందించారు. సుమారు 3 లక్షల పుష్పాలతో 400 మంది కార్మికులు ఈ శకటాన్ని రూపొందించారని సీపీడబ్ల్యూడీ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. శుక్రవారం ఉదయం పని ప్రారంభించి శనివారం తెల్లవారుజాము ఒంటి గంట కల్లా శకటాన్ని రూపొందించారని, అందుకే పూలు తాజాగా ఉన్నాయని వివరించారు.



ఖాళీ మైదానాన్ని ఉద్దేశించి
గవర్నర్ ప్రసంగం!

ఐజ్వాల్: పౌరసత్వ బిల్లుకు వ్యతిరేకంగా ఈశాన్య రాష్ట్రాల్లో నిరసనలు వెల్లువెత్తడంతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ బిల్లును నిరసిస్తూ గణతంత్ర వేడుకలను బాయ్‌కాట్ చేస్తున్నట్లు పలు సంస్థలు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో శనివారం మిజోరంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎవరూ హాజరుకాకపోవడంతో ఆ రాష్ట్ర గవర్నర్ కుమ్మనం రాజశేఖరన్ దాదాపు ఖాళీ మైదానాన్ని ఉద్దేశించి ప్రసంగించాల్సి వచ్చింది. ఈ కార్యక్రమానికి కేవలం మంత్రులు, శాసనసభ్యులు, పలువురు ఉన్నతాధికారులు మాత్రమే హాజరయ్యారని పోలీసులు తెలిపారు.



మైనస్ 30 డిగ్రీల ఉష్ణోగ్రతలోనూ లద్దాఖ్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సైనికులు

ప్రధాని మోదీ గణతంత్ర శుభాకాంక్షలు

న్యూఢిల్లీ: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కేంద్రమంత్రులు అరుణ్‌జైట్లీ, రాజ్యవర్ధన్‌సింగ్ రాథోడ్, పీయూష్ గోయల్, స్మృతీ ఇరానీ, ప్రకాశ్ జవదేకర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా శుభాకాంక్షలు తెలిపారు.



మోదీ తీరును నిరసిస్తూ పకోడీలు వేస్తున్న జేఎన్‌యూ విద్యార్థులు (ఫైల్)

ఉపాధి కల్పించలేని మోదీ

ఇండియా టుడే-కార్వీ సర్వేలో 48 శాతం మంది పెదవి విరుపు

న్యూఢిల్లీ, జనవరి 26: దేశంలో కొత్తగా 1.2 కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామన్న ప్రధాన హామీని నెరవేర్చకపోవడం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్రమోదీ ప్రభుత్వానికి పెద్ద ప్రతిబంధకంగా పరిణమించనున్నది. మరిన్ని ఉద్యోగాలను సృష్టించేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తున్నదా? అని ఇండియా టుడే-కార్వీ నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ది నేషన్' (ఎంవోటీఎన్) సర్వేలో ప్రజలను అడిగిన ప్రశ్నకు 46 శాతం మంది 'లేదు' అని సమాధానమిచ్చారు. దేశంలో గతేడాది కోటి మందికిపై ఉద్యోగాలను కోల్పోయారని, డిసెంబర్ చివరి నాటికి నిరుద్యోగ రేటు 7.38 శాతానికి చేరి 27 నెలల గరిష్ఠ స్థాయిని తాకిందని సీఎంఐఈ (సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ) స్పష్టం చేసింది. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువ మంది (83 శాతం మంది) ఉద్యోగాలు కోల్పోవడం పట్ల ఎంవోటీఎన్ సర్వేలో అనేకమంది ఆందోళన వ్యక్తం చేశారు. అయితే కొత్త ఉద్యోగాలను సృష్టించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతున్నదని చెప్పినవారి సంఖ్య 5 శాతం పెరిగి 42 శాతానికి చేరింది. రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక నిధులను వెచ్చిస్తుండటంతో నిర్మాణ రంగం ఊపందుకుని ఉద్యోగాలు లభిస్తున్నాయని వీరిలో ఎక్కువ మంది అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ యువతకు ఉపాధి కల్పన విషయంలో తమ ప్రతిష్ఠ క్షీణించిందని బోధపడటంతో వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు భారీస్థాయిలో నియామకాల ప్రక్రియ నిర్వహించాలని అటు మోదీ ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. కాగా, మోదీ ప్రభుత్వ పనితీరు పట్ల దేశంలోని మొత్తం ఓటర్లలో సగం మందికిపైగా (54 శాతం) సంతృప్తితో లేదా అత్యంత సంతృప్తితో ఉన్నట్టు ఎంవోటీఎన్ సర్వేలో తేలింది. ఈ సర్వేలో 23 శాతం మంది ఓటర్లు సంతృప్తిని గానీ, అసంతృప్తిని గానీ వ్యక్తం చేయకపోవడం, కేవలం 21 శాతం మంది మాత్రమే అసంతృప్తిని వ్యక్తం చేయడం గమనార్హం.

రాహుల్ సారథ్యంలో కాంగ్రెస్ పుంజుకుంటుందని 55 శాతం మంది అభిప్రాయం

కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ పరిస్థితిని మెరుగుపర్చగలరని ఇండియా టుడే-కార్వీ సర్వేలో 55 శాతం మంది అభిప్రాయపడ్డారు. ఇటీవల రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చిన రాహుల్.. అంతకుముందు గుజరాత్ శాసనసభ ఎన్నికల్లో మోదీ, అమిత్‌షా ద్వయానికి ముచ్చెమటలు పట్టించిన నేపథ్యంలో వారు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా.. లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని తమ ప్రధాని అభ్యర్థిగా మహాకూటమి అంగీకరిస్తుందని 53 శాతం మంది అభిప్రాయపడ్డారు.



రాహుల్‌కు తొలి వరుసలో సీటు

న్యూఢిల్లీ, జనవరి 26: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి శనివారం ఢిల్లీలో రాజ్‌పథ్ వద్ద జరిగిన 70వ గణతంత్ర దినోత్సవ వేడుకల వేదిక వద్ద తొలి వరుసలో సీటు కేటాయించారు. కేంద్ర ఉపరితల రవాణ, జల వనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పక్కనే చోటు కల్పించారు. రెండో వరుసలో సరిగ్గా ఆయన వెనుకే రాజ్యసభలో విపక్ష నేత గులాం నబీ ఆజాద్‌కు సీటు కేటాయించారు. వారిద్దరికి గతేడాది గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆరో వరుసలో సీటు కేటాయించడం వివాదాస్పదమైంది. చిల్లర రాజకీయాల కోసం సంప్రదాయాలను ప్రభుత్వం పక్కనబెట్టిందని కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. 2017లో తల్లి సోనియాగాంధీ నుంచి రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే.

కదం తొక్కిన నారీమణులు

- అంబరాన్నింటిన 70వ గణతంత్ర దినోత్సవ సంబురాలు
- రాజధానిలోని రాజ్‌పథ్ వీధిలో కదం తొక్కిన త్రివిధ దళాలు

- కట్టిపడేసిన సైనిక విన్యాసాలు.. ఆశ్చర్యచకితులైన ఆహుతులు
- ముఖ్య అతిథిగా హాజరైన దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామ్‌ఫోసా
- దేశ చరిత్రలో తొలిసారిగా కవాతుకు మహిళా కమాండర్‌ల నేతృత్వం
- మహాత్ముడి జీవితమే ఇతివృత్తంగా శకటాల ప్రదర్శన



పరేడ్‌లో అసోం రైఫిల్స్ బృందానికి సారథ్యం వహిస్తున్న మేజర్ కుష్బూ కన్వర్



దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామ్‌ఫోసాతో రాష్ట్రపతి కోవింద్, ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జనవరి 26: త్రివర్ణ పతాక రెపరెపలు.. లయబద్ధంగా సాగుతూ కదం తొక్కిన త్రివిధ దళాల కవాతు.. ఔరా అనిపించేలా ఆకాశంలో యుద్ధ విమానాలు, హెలికాప్టర్ల విన్యాసాలు.. దేశ చరిత్రలోనే పరేడ్‌కు తొలిసారిగా త్రివిధ దళాల్లోని మహిళా బృందాలకు మహిళలే కెప్టెన్‌గా సారథ్యం వహించిన అపూర్వఘట్టం ఆవిష్కరణ.. గంటకు 900 కిలోమీటర్ల వేగంతో ఆకాశంలోకి మెరుపు వేగంతో దూసుకెళ్లి వీక్షకుల్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేసిన ఎస్‌యూ-30 ఎంకేఐ యుద్ధ విమానం విన్యాసాల హోరులో.. అసాధారణ భారీ భద్రత మధ్య 70వ గణతంత్ర దినోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా సాగాయి. ఢిల్లీలోని రాజ్‌పథ్ వీధులు భారత్‌మాతాకీ జై.. జైహింద్ నినాదాలతో హోరెత్తాయి. ఘనమైన దేశ చరిత్ర, సాంస్కృతిక వైవిధ్యం, ఆయుధ సంపత్తిని చాటిచెప్పేలా త్రివిధ దళాల కవాతుతో దద్దరిల్లాయి. దేశ అసమాన సైనిక పాటవాన్ని దశదిశలా చాటేలా పరేడ్ ఆసాంతం అతిథుల్ని కట్టిపడేసింది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రాజ్‌పథ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఈ సంబురాలకు ముఖ్య అతిథిగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామ్‌ఫోసా హాజరయ్యారు. నెల్సన్ మండేలా అనంతరం 24 ఏండ్ల తర్వాత రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరైన రెండో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామ్‌ఫోసాయే కావడం విశేషం. ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, ప్రధాని నరేంద్రమోదీ, మాజీ ప్రధానులు మన్మోహన్‌సింగ్, దేవెగౌడ, కేంద్ర మంత్రులు, త్రివిధ దళాలకు చెందిన ఉన్నతాధికారులు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జీవిత విశేషాలతో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రదర్శించిన శకటాలు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఏడాది మహాత్ముడి 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గణతంత్ర వేడుకల్లో ఆయన జీవిత విశేషాలతో ప్రత్యేకంగా శకటాలను ప్రదర్శించారు. 16 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వశాఖలకు చెందిన ఆరు శకటాలు జాతిపిత జీవిత విశేషాలు, ఆదర్శాలను కవాతులో ప్రదర్శించాయి. అంతకుముందు ఇండియా గేట్ వద్ద అమర వీరులకు ప్రధాని నరేంద్రమోదీ, త్రివిధ దళాల అధిపతులు అంజలి ఘటించారు. ఉగ్రవాదుల చేతిలో హతమైన లాన్స్‌నాయక్ అహ్మద్ వనీ కుటుంబానికి అశోక్ చక్ర పురస్కారాన్ని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అందజేశారు. మొదట్లో ఉగ్రవాదిగా పనిచేసిన అహ్మద్ ఆ తర్వాత పూర్తిగా మారిపోయి సైన్యంలో చేరారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను ఏరిపారేసే క్రమంలో నవంబరులో అహ్మద్ అమరుడయ్యారు.

వేడుకకు హైలెట్ 'ఆ నలుగురు'

స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ వెంట నడిచి, ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్‌ఏ)లో పనిచేసిన నాటి సైనికులు రిపబ్లిక్ పరేడ్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. వీరు వేడుకల్లో పాల్గొనడం ఇదే తొలిసారి. వీరిలో వందేండ్లు దాటిన భాగ్మల్, 99 ఏండ్ల పరమానంద్, 90 ఏండ్లకు పైబడిన లాల్టీ రామ్, హీరా సింగ్ కవాతుకు హాజరై నేటి యువతలో స్ఫూర్తి రగిల్చారు. సుభాష్ చంద్రబోస్ చిత్రంతో ఓపెన్ టాప్ జీపులో వీరు మైదానంలో వెళుతున్నప్పుడు వీక్షకులు భారీ ఎత్తున చప్పట్లతో స్వాగతం పలికారు. దేశవ్యాప్తంగా అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిన 22 మంది బాలలకు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలు అందజేశారు. వీరిలో ఆరుగురు బాలికలు. ఓపెన్ జీప్‌లో వీరంతా కవాతు మార్గంలో పయనిస్తున్నప్పుడు ఆహుతులు ఘన స్వాగతం పలికారు.

అదరహో.. వైమానిక విన్యాసాలు

పరేడ్ సందర్భంగా భారత వైమానిక విన్యాసాలు ఆహుతుల్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి. ఆకాశంలో వాయు వేగంతో దూసుకెళ్లి సప్త వర్ణాల్ని ఆవిష్కరించిన తీరు వీక్షకుల్ని ఆశ్చర్యానికి గురిచేసింది. ఎస్‌యూ-30 ఎంకేఐ యుద్ధ విమానం గంటకు 900 కిలోమీటర్ల మెరుపువేగంతో ప్రయాణించి ఆహుతుల్ని గగుర్పాటుకు గురిచేసింది. బయో ఇంధనంతో నడిచే భారత వైమానిక దళానికి చెందిన విమానాలు వినీలాకాశంలో చక్కర్లు కొడుతూ విన్యాసాలు చేశాయి. మరోవైపు ఆర్మీకి చెందిన మెయిన్ బ్యాటిల్ ట్యాంక్ (ఎంబీటీ) టీ-90 ట్యాంకులు, ఆకాశ్ మిస్సైల్, ఎస్‌యూ-30, మిగ్-29 విమానాలు, కే-9 వజ్ర యుద్ధ ట్యాంకు పెరేడ్‌కు హైలెట్‌గా నిలిచాయి. అమెరికాకు చెందిన హోవిట్జర్ ఎం-777 యుద్ధ ట్యాంకులను వేడుకల్లో ప్రదర్శించారు. రాజస్థాన్‌లోని థార్ ఏడారిలో ఉన్న పాక్ సరిహద్దుల్లో గస్తీ నిర్వహించే బీఎస్‌ఎఫ్ సిబ్బంది రంగురంగులతో అలంకరించిన ఒంటెలపై చేసిన విన్యాసం ఆకట్టుకున్నది. ప్రధాని మోదీ నారింజ రంగు తలపాగా ధరించి హాజరై అందరి దృష్టిని ఆకర్షించారు.

దేశవ్యాప్తంగా 'ఘన'తంత్ర వేడుకలు

దేశవ్యాప్తంగా 70వ గణతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా రాష్ట్రాల సాంస్కృతిక వైభవాలను చాటేలా పరేడ్‌లను నిర్వహించారు. మరోవైపు పౌరసత్వ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈశాన్య రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో వేడుకలను బాయ్‌కాట్ చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ పట్టణాల్లో నివసిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాల యువత కోసం కొత్త పథకాన్ని ప్రకటించారు. వారికి ఏటా 100 రోజుల పాటు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ రైతులకు మరో ఉపశమనం కల్పించారు. రూ.207 కోట్ల మేర సాగునీటి పన్నులను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. భద్రతా కారణాల దృష్ట్యా జమ్ము కశ్మీర్‌లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. కాగా, పలు దేశాల్లోని భారత హైకమిషన్, రాయబార కార్యాలయాల్లోనూ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బైక్‌పై నుంచి కిందపడడంతో ఆరుగురు విద్యార్థులు, కానిస్టేబుల్‌కు గాయాలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో మోటార్ సైకిల్‌పై విన్యాసాలు చేస్తుండగా అదుపుతప్పి కిందపడడంతో ఆరుగురు విద్యార్థులు, ఓ మహిళా కానిస్టేబుల్ గాయపడ్డారు. గుజరాత్‌లోని పాలన్‌పూర్‌లో శనివారం ఈ ఘటన జరిగింది. విద్యార్థులు, మహిళా కానిస్టేబుల్ బైక్‌పై విన్యాసాలు చేస్తుండగా, బ్యాలెన్స్ తప్పడంతో విన్యాసాలు వీక్షిస్తున్న విద్యార్థులపైకి బైక్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న కానిస్టేబుల్‌తో పాటు ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. వెంటనే వారిని పాలన్‌పూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు చెప్పారు. రాంపురా చౌక్‌లోని మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీఎం విజయ రూపానీ కూడా హాజరయ్యారు. ప్రమాదం అనంతరం సీఎంతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలు దవాఖానకు చేరుకుని బాధితులను పరామర్శించారు.

సాహో.. 'నారీ శక్తి'

గణతంత్ర దినోత్సవంలో 'నారీశక్తి' ప్రదర్శన మొత్తం కవాతుకే ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పూర్తి మహిళా బృందంతో పాటు పలు పురుషుల బృందాలకు మహిళలే నాయకత్వం వహించడం దేశ చరిత్రలోనే అపూర్వ ఘట్టం. బైక్ విన్యాసాలతోనూ చూపరులను వీరు కట్టిపడేశారు. పూర్తిగా మహిళలతో కూడిన దేశంలోనే పురాతనమైన, 183 ఏండ్ల చరిత్ర ఉన్న పారా మిలిటరీ విభాగం అసోం రైఫిల్స్ బృందం పరేడ్‌లో అద్భుత ప్రదర్శన ఇచ్చింది. వీరి బృందానికి మేజర్ కుష్బూ కన్వార్ నాయకత్వం వహించారు. పూర్తిగా మహిళలతో కూడిన పారా మిలటరీ బృందం రాజ్‌పథ్ వేడుకల్లో పాల్గొనడం ఇదే ప్రథమం. ఈ బృందంలో భర్తల్ని కోల్పోయిన మహిళలు, కుటుంబ సభ్యుల స్ఫూర్తితో సైన్యంలో చేరిన వారు ఉన్నారు. పలు విభాగాల్లో వీరిని వడకట్టి మొత్తం 38 మందిని కవాతుకు ఎంపిక చేశారు. కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌కు చెందిన కెప్టెన్ శిఖా సురభి పరేడ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డేర్‌డెవిల్స్ బృందంలో భాగంగా పురుషులతో పాటు ఆమె చేసిన బైక్ విన్యాసాలు చూపరులను గగుర్పాటుకు గురిచేశాయి. బైక్‌పై నిలబడి సురభి చేసిన అభివాదానికి వీక్షకుల కేరింతలు, చప్పట్లతో రాజ్‌పథ్ హోరెత్తింది. అలాగే ఆర్మీ, నేవీ బృందాలకు కూడా పలువురు మహిళా అధికారులు నాయకత్వం వహించారు.

బస్ కండక్టర్ కూతురే కెప్టెన్

అసోం రైఫిల్స్‌కు నేతృత్వం వహించిన మేజర్ కుష్బూ కన్వర్ (30) ఓ సాధారణ బస్ కండక్టర్ కూతురు. రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన కుష్బూ 2012లో ఆర్మీలో చేరారు. పలు విపత్కర ఆపరేషన్లలో క్రియాశీలకంగా పని చేశారు. అసోం రైఫిల్స్ మహిళా కంటింజెంట్‌కు సారథ్యం వహించడం తనకు లభించిన అత్యంత గొప్ప గౌరవమని ఈ సందర్భంగా కుష్బూ మీడియాతో అన్నారు. తాను సాధారణ బస్ కండక్టర్ కుమార్తెనని, సాధారణ యువతి సైతం అసాధారణ లక్ష్యాన్ని సాధిస్తారనేందుకు తానే ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పారు. పరేడ్ కోసం గత ఐదునెలలుగా తెల్లవారుజామున 3 గంటలకే లేచి కఠోర సాధన చేశామని పేర్కొన్నారు.

తెలంగాణ ఆడపడుచుకు అరుదైన గౌరవం



144 మంది పురుషులతో కూడిన భారత ఆర్మీ సర్వీస్ కార్ప్స్ బృందానికి సారథ్యం వహించిన తెలంగాణ ఆడపడుచు భావన కస్తూరి

తెలంగాణకు చెందిన మహిళా అధికారి లెఫ్టినెంట్ భావన కస్తూరి అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. 144 మంది పురుషులతో కూడిన భారత ఆర్మీ సర్వీస్ కార్ప్స్ బృందానికి సారథ్యం వహించి ఆర్మీ చరిత్రలో పురుషుల బృందానికి నేతృత్వం వహించిన తొలి మహిళగా ఆమె రికార్డు సృష్టించారు. ట్రాన్స్‌పోర్టబుల్ శాటిలైట్ టెర్మినల్ కంటింజెంట్‌కు కెప్టెన్ భావన సయాల్ నాయకత్వం వహించారు. 144 మంది మహిళా నావికుల నావికాదళ కంటింజెంట్‌కు లెఫ్టినెంట్ కమాండర్ అంబికా సుధాకరన్ సారథ్యం వహించారు.

మహిళపై దాడి.. జుట్టు కత్తిరించారు

సోషల్ మీడియాలో వీడియో వైరల్, ఏడుగురి అరెస్ట్

దాహోద్, జనవరి 26: గుజరాత్ రాష్ట్రం దాహోద్ జిల్లా నాని ఖరాజ్ గ్రామంలో ఇద్దరు పిల్లలకు తల్లి తన ప్రియుడితో కలిసి అహ్మదాబాద్ పారిపోతుండగా ఆమె బంధువులతోపాటు గ్రామస్తులు పట్టుకున్నారు. తీవ్రంగా కొట్టి దుర్భాషలాడారు. అంతటితో ఆగక ఆమె తల వెంట్రుకలను కోసేశారు. కొన్ని రోజుల క్రితం జరిగిన ఈ ఘటనను అసాంతం వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరలైంది. దీంతో స్పందించిన పోలీసు అధికారులు దర్యాప్తునకు ఆదేశించారు. వీడియో ఆధారంగా ఆమెను కొడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు.


మేం మంత్రులకు 'బాస్'లం

మధ్యప్రదేశ్ బీఎస్పీ ఎమ్మెల్యే రమాబాయి సింగ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 26: మధ్యప్రదేశ్‌లోని కమల్‌నాథ్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులందరికీ తాము 'బాస్'లమని బీఎస్పీ ఎమ్మెల్యే రమాబాయి సింగ్ వ్యాఖ్యానించారు. కమల్‌నాథ్ సర్కార్‌కు ఇద్దరు బీఎస్పీ ఎమ్మెల్యేలు మద్దతునిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తనకు క్యాబినెట్‌లో బెర్త్ కల్పించాలని డిమాండ్ చేస్తున్న రమాబాయి సింగ్.. తన డిమాండ్‌పై కాసింత నెమ్మదించారు. కానీ తాజాగా శనివారం స్పందిస్తూ మంత్రులందరికి తాము 'బాస్'లమని పేర్కొన్నారు.మధ్యప్రదేశ్‌లో బీఎస్పీ ఎమ్మెల్యేలు రమాబాయి సింగ్, సంజీవ్ సింగ్ కుశ్వాహా మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది.

టచ్‌లో ఐదుగురు అధికార ఎమ్మెల్యేలు

గోవా పీసీసీ అధ్యక్షుడు గిరీశ్ చోడంకర్ వెల్లడి



పనాజీ, జనవరి 26: తమతో అధికార కూటమికి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు సంప్రదిస్తున్నారని గోవా పీసీసీ అధ్యక్షుడు గిరీశ్ చోడంకర్ చెప్పారు. వారు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న తర్వాత తమ పార్టీ సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని శనివారం పీటీఐ వార్తాసంస్థతో మాట్లాడుతూ అన్నారు. శిరోదా, మాండ్రం స్థానాలకు ఉప ఎన్నికలు జరిగిన తర్వాత ఈ విషయమై స్పష్టత వస్తుందన్నారు. నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన సుభాష్ శిరోద్కర్ (శిరోదా), దయానంద్ సొప్టే (మాండ్రం) గతేడాది ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి బీజేపీలో చేరడంతో ఆ రెండు స్థానాలకు ఉప ఎన్నికలు అనివార్యం అయ్యాయి. ఆ స్థానాల ఉప ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఉప ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత అధికార కూటమి ఎమ్మెల్యేలు తమకు మద్దతు తెలిపే అవకాశం ఉన్నదన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీతో సంప్రదిస్తున్న అధికార కూటమి ఎమ్మెల్యేల పేర్లు వెల్లడించడానికి గిరీశ్ చోడంకర్ నిరాకరించారు. వారు తమను విశ్వసించినందున వారి పేర్లు బయటపెట్టలేమని చెప్పారు. శిరోదా, మాండ్రం స్థానాల్లో అధికార కూటమి అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేయనున్నట్లు మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ (ఎంజీపీ) ప్రకటించిన నేపథ్యంలో గిరీశ్ చోడంకర్ వ్యాఖ్యకు ప్రాధాన్యం ఏర్పడింది. ఇటీవల మార్గావోలో జరిగిన ఒక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేత దిగంబర్ కామత్‌ను ప్రశంసించిన ఎంజీపీ నాయకుడు సుదిన్ ధావాలికర్.. మిత్రపక్షం గోవా ఫార్వర్డ్ పార్టీ (జీఎఫ్‌పీ)పై పరోక్ష విమర్శలు చేశారు. దీనిపై గిరీశ్ చోడంకర్ స్పందిస్తూ.. ఎంజీపీ ఎవరికీ అనుకూలం కాదని, కానీ నిజాలు చెబుతుందన్నారు. బీజేపీతో ఎంజీపీ కలిసి ఉన్నంత వరకు తమ తలుపులు మూసే ఉంటాయన్నారు. కానీ బీజేపీకి వారు మద్దతు ఉపసంహరించుకుంటే వారి మద్దతును స్వీకరించే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భావ సారూప్య పార్టీలు మహా ఘట్‌బంధన్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. తాము అహంకార పూరితంగానూ, అతి విశ్వాసంతోనూ పనిచేయడం లేదని అన్నారు. రెండు లోక్‌సభా స్థానాల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని తెలిపారు. గోవా అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ 12 మంది ఎమ్మెల్యేలతో ప్రధాన ప్రతిపక్షంగా ఉంది.

హవాలా కేసులో గౌతమ్ ఖైతాన్ అరెస్ట్



న్యూఢిల్లీ, జనవరి 29: అగస్టా వెస్ట్ ల్యాండ్ వీవీఐపీ హెలికాప్టర్ల కుంభకోణం కేసులో నిందితుడైన న్యాయవాది గౌతమ్ ఖైతాన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్ చేసింది. నల్లధనంతోపాటు నగదు అక్రమ చెలామణీకి పాల్పడ్డాడనే ఆరోపణలపై ఈడీ శుక్రవారం రాత్రి ఖైతాన్‌ను అరెస్ట్ చేసింది. శనివారం అతడిని ఇక్కడి కోర్టులో ప్రవేశపెట్టింది. సుమారు రూ.500 కోట్ల విలువ చేసే వెల్లడించని ఆస్తులను గుర్తించామని, దానిపై విచారణ జరిపేందుకు ఖైతాన్‌ను వారం పాటు తమ కస్టడీకి అప్పగించాలని కోర్టును అభ్యర్థించింది. దీంతో కోర్టు రెండు రోజుల కస్టడీకి అనుమతించింది. ఆదాయపన్ను శాఖ అధికారులు గతవారం ఖైతాన్ కార్యాలయాలపై సోదాలు నిర్వహించింది. పలు పత్రాలు స్వాధీనం చేసుకుని ఆయనపై నల్లధన చట్టం కింద కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ కూడా అక్రమ నగదు చెలామణీ నిరోధక చట్టం కింద ఖైతాన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. అగస్టా కేసులో ఇదివరకే ఖైతాన్ అరెస్టయ్యారు. అతడిపై చార్జిషీట్ కూడా దాఖలైంది. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు.

ఓ మహర్షి.. ఓ మహాత్మా...

విశ్లేషణ



బి.మన్మథరెడ్డి

ఆయన ఏ ఒక్క వర్గ ప్రజలకు పూర్తి ఆమోదయోగ్యుడు కాడు. కమ్యూనిస్టులు ఆయనను పెట్టుబడిదారుల ప్రతినిధిగా భావిస్తారు. సవర్ణ హిందువులు బడుగు బలహీనవర్గాల ప్రతినిధిగా చూస్తారు. గాడ్సే లాంటి వ్యక్తులకు ముస్లింల ప్రయోజనాలు కాపాడే వ్యక్తిగా కనపడుతాడు. జిన్నా లాంటి ముస్లింలకు ఆయన హిందువుల ప్రయోజనాలు కాపాడే రాజకీయవేత్తగా కనపడుతాడు. కానీ దేశంలో అన్నివర్గాల ప్రజలకు ఎక్కువ ఆమోదయోగ్యుడైన వ్యక్తి కూడా ఆయనే. భారతదేశ నైతిక, ఆధ్యాత్మిక త్యాగమయ జీవనానికి ఆయన నిలువెత్తు నిదర్శనం. ఆయన భావాలతో విభేదించేవాళ్లూ ఉన్నారు. కానీ తాను నమ్మిన సిద్ధాంతాలైన సత్యం, అహింసల కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తి అనే విషయంలో బహుశా ఎవరికీ బేదాభిప్రాయం ఉండదు. ఆయన సిద్ధాంతాలతో ఏకీభవించకపోయినప్పటికీ ఆయన నిరాడంబర జీవితంతో ప్రభావితులైనవారు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. ఆయన మరణించినప్పుడు ప్రపంచ మేధావులు సంతాపాన్ని తెలియజేశారు. ఇటువంటి వ్యక్తి ఒకరు రక్తమాంసాలతో భూమ్మీద నడయాడారని చెప్తే రాబోయే తరాలు నమ్మరని ఐన్‌స్టీన్ నివాళులర్పించారు. చివరి బ్రిటిష్ వైస్రాయ్ లూయీస్ మౌంట్ బాటన్ అతన్ని క్రీస్తు, గౌతమబుద్ధుడు కోవలోకి చెందిన వ్యక్తిగా అభివర్ణించాడు. ఇప్పటికీ ప్రపంచంలోని ఎన్నో ఉద్యమాలకు అతడే స్ఫూర్తి. మార్టిన్ లూథర్‌కింగ్ నుంచి ఆంగ్‌సాన్‌సూకీ వరకు అతని జీవితం నుంచి స్ఫూర్తి పొందినవారే. మీరు చనిపోయిన వ్యక్తుల్లో ఒకరితో భోజనం చేయాలనుకుంటే ఎవరితో చేస్తారని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఒబామా ఏ మాత్రం తడుముకోకుండా గాంధీ అని సమాధానం ఇచ్చాడు. తవాకుల్ కార్మెల్ యెమెన్ దేశపు ముస్లిం ఉద్యమకారిణి. అతిపిన్న వయస్సులో నోబెల్ శాంతి బహుమతి పొందిన వ్యక్తి. ఆమె కూడా గాంధీ జీవితంతో స్ఫూర్తిపొందిన వ్యక్తి. ఇంతకూ అతనిలో ఉన్న గొప్పతనమేంటి? ఐన్‌స్టీన్ లాగా గొప్ప శాస్త్రవేత్త కాడు. అలెగ్జాండర్ లాగా గొప్ప యోధుడు కాడు. కార్ల్‌మార్క్స్ లాగా చరిత్రకు కొత్త భాష్యం చెప్పినవాడు కాదు.

అతడు అనుభవించి పలువరించిన సత్యం, అహింస, ప్రేమ వంటి అంశాలు కూడా అంతకుముందు ఎందరో మహనీయులు ప్రవచించినవే. విద్యార్థిగా కూడా అసాధారణ ప్రజ్ఞాపాటవాలు ప్రదర్శించినవాడు కాదు. ఒక మామూలు సాదాసీదా విద్యార్థి చేసే తప్పులన్నీ అతను కూడా చేశాడు. అయితే చేసి తప్పులను మళ్లీ చేయకపోవడంలోనే ఆయన గొప్పతనం ఉన్నది. గాంధీ, అంబేద్కర్ మధ్య తీవ్రమైన విభేదాలుండేవి. గుజరాతీ పత్రికల్లో కుల వ్యవస్థను సమర్థిస్తూ ఇంగ్లీష్ పత్రికల్లో ఖండిస్తూ వ్యాసాలు రాశారని ఒక బీబీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో గాంధీని తీవ్రంగా ఆక్షేపిస్తాడు. అంబేద్కర్ లాంటి మేధావి చేసిన ఆరోపణ నిజం కాదని అనలేం. కుల వ్యవస్థ తీవ్రతను అంబేద్కర్ అర్థం చేసుకున్నంతలోతుగా గాంధీ అప్పట్లో అర్థం చేసుకోలేదు. ఎంత పెద్ద సమస్యనైనా తన అహింసా పద్ధతుల ద్వారా పరిష్కరించుకోగలమని భావించేవాడు. కుల సమస్యను కూడా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పరిష్కరించుకోవచ్చని భావించాడు. అయితే దేశంలో అంబేద్కర్ తర్వాత హరిజనుల ఉన్నతికి ఆయన చేసిన సేవ దాదాపుగా ఎవరూ చేయలేదు. దశాబ్దాల తరబడి సంఘ సంస్కర్తలు చేయలేని పని ఆయన ఒక్క పిలుపుతో సాధించాడు. లక్షలాది దేవాలయాల్లో హరిజనులకు ప్రవేశం కల్పించబడింది. ఎంతో ప్రఖ్యాతిగాంచిన మీనాక్షి దేవాలయంలోకి హరిజనుల ప్రవేశం ఆయన పిలుపు మేరకే జరిగింది. ఆయన ఢిల్లీలో ఉన్నప్పుడు భంగీవాడలోనే నివసించేవాడు. వారికి చదువు నేర్పుతూ పరిశుభ్రత గురించి చెప్పేవాడు. స్వయంగా వీధులన్నీ శుభ్రం చేస్తూ కుష్టు రోగులకు కట్టు కట్టేవాడు. రూ.లక్షలు వసూలు చేసి వారి సంక్షేమానికి వినియోగించాడు. కొంతమంది అస్పృశ్యత పాటించడం వల్ల బీహార్‌లో కొన్ని ప్రాంతాలు భగవంతుని ప్రతీకారానికి గురయ్యాయని అన్నాడాయన. ఇటువంటి అశాస్త్రీయ భావజాలాన్ని ప్రజల్లో కలిగించడం దురదృష్టకరమని రవీంద్రనాథ్ ఠాగూర్ వ్యాఖ్యానించాడు. గాంధీని మహాత్ముడు అని పిలిచిందీ ఠాగూరే కావడం గమనార్హం. అయితే విశ్వంలో సంభవించే సంఘటనలకు, మనం పాటించే నైతిక సూత్రాలకు సంబంధం ఉందని గాంధీ నమ్మాడు. నా నమ్మకాన్ని నేను ప్రత్యర్థులను అణిచివేయడం కోసం ఉపయోగించుకుంటే అప్పుడది కేవలం మూఢ విశ్వాసంగా మారిపోయేదని భావించాడు. ఆయన అభిప్రాయాలు కొన్ని అంత ఆమోదయోగ్యమైనవిగా కనిపించకపోవచ్చు. అయితే ఆయన నిరంతరం మార్పు చెందుతూ వచ్చాడు. ఒక విషయంపై ఆ సమయానికి ఉన్న అభిప్రాయం కొన్నిరోజుల తర్వాత మారిపోయేవి. మారిన అభిప్రాయం సత్యానికి మరింత చేరువలో ఉండేది. సత్యమనేది సాపేక్షమని, పూర్తి సత్య దర్శనం కావాలంటే నిరంతర పరిశీలన, కఠోర దీక్ష, సంయమనం కావాలని చెప్పేవాడు.

హింస ఒక విష వలయంలాంటిదని, అది మనుషుల మధ్య విద్వేషం సృష్టిస్తుందని ఆయన బలంగా నమ్మాడు. దేశ స్వాతంత్ర్యాన్ని అహింసామార్గం ద్వారా సాధించి ప్రపంచానికి శాంతి సందేశం ఇవ్వాలని ఆశపడ్డాడు. పునాదిలో నుంచి మార్పు తేకుండా పై కట్టడాన్ని మాత్రమే తొందరగా మార్చుకునే విధానాన్ని ఆయన నిరసించాడు. సహాయ నిరాకరణోద్యమం దేశంలో బలంగా జరుగుతున్నప్పుడు చౌరీచౌరా వద్ద పోలీసుల కాల్పుల్లో ముగ్గురు ఉద్యమకారులు చనిపోతారు. దానికి ప్రతిగా ప్రజలు పోలీస్‌స్టేషన్ నిప్పంటించిన సంఘటనలో 23 మంది పోలీసులు చనిపోతారు. ప్రజలు అహింసా పోరాటానికి సిద్ధం కాలేదని ఉద్యమాన్ని ఆపేస్తాడు. నెహ్రూతో సహా కాంగ్రెస్ నాయకులందరూ గాంధీజీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తారు. ఉవ్వెత్తున సాగుతున్న ఉద్యమాన్ని మధ్యలో ఆపేస్తే ప్రజల ఆత్మస్థైర్యం దెబ్బతింటుందని వాదిస్తారు. ఉద్యమాన్ని నిర్మించడంలో విఫలం చెందానని 5 రోజుల నిరాహార దీక్షకు పూనుకుంటాడు. ఏ ఉద్యమాన్ని అయినా ఆ ఉద్యమానికి కారణమైన అంశీభూతంపై పోరాడాలే తప్ప ప్రజలపై కాదంటాడు. స్వాతంత్ర్యం పొందిన రోజున ఆసియా ఖండపు జాతీయ రాజ్యాలన్ని మనలను అభినందించడానికి ఢిల్లీలో సమావేశమైనప్పుడు అవి శ్వేతజాతులకు వ్యతిరేకంగా ఆసియాను సమీకరించే ఆలోచనను విడనాడాలని మహాత్ముడు హెచ్చరిస్తాడు.

> ఆయన సిద్ధాంతాలు అంత ఆచరణీయం కావని భావిస్తారు.
> కానీ ప్రపంచం ఒక న్యూక్లియర్ విస్ఫోటనానికో, కాలుష్య కాటుకో బలైనప్పుడు గాంధీ విత్తనాలతో
> వ్యవసాయం చేయటం మినహా మరో మార్గం లేదు.

ఆయన నమ్మిన సిద్ధాంతాలు ప్రాంతానికి, కాలానికి అతీతమైనవి. స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఒప్పందంలో భాగంగా పాకిస్థాన్‌కు 55 కోట్ల డబ్బు ఇవ్వాల్సి ఉంది. అప్పటికే కశ్మీర్‌ను ఆక్రమించుకునేందుకు గిరిజన పఠానుల సహాయంతో పాకిస్థాన్ అప్రకటిత యుద్ధం ప్రకటిస్తుంది. ఆ సమయంలో డబ్బు పంపిస్తే మనపై యుద్ధం చేయడానికి ఆ దేశం వినియోగిస్తుందని నెహ్రూ, పటేల్ వాదిస్తారు. యుద్ధఫలితాలు ఎలా ఉన్నా నైతిక సూత్రాలకు కట్టుబడి ఉండాలని గాంధీ పట్టుబట్టాడు. చివరికి గాంధీ ని కాదనలేక మన దేశం డబ్బును పాకిస్థాన్‌కు పంపిస్తుంది. ఇంగ్లండ్ లాంటి చిన్న దేశం పెద్ద పరిశ్రమలను స్థాపించి ప్రపంచ దేశాలను గుప్పెట్లో పెట్టుకుందని ఆయన భావించాడు. అటువంటిది భారత్‌లాంటి చిన్నదేశం పెద్ద పరిశ్రమలను స్థాపిస్తే సమస్త విశ్వాన్ని తన గుప్పెట్లో పెట్టుకుంటుందని చెప్పి పెద్ద పరిశ్రమల స్థాపనను నిరసిస్తాడు. వినిమయ సంస్కృతిని తీవ్రంగా వ్యతిరేకించాడు. సరళ జీవనం, విరళ చింతన అనే విధానం మాత్రమే విశ్వంలోని సమస్త ప్రాణులకు స్థిరత్వాన్ని కల్పిస్తుందని ప్రబోధిస్తాడు. ఇప్పుడు ప్రపంచంలోని దేశాలు వనరులను తమ ఆధిపత్యం కోసం ఎంత విచ్చలవిడిగా వాడుతున్నా రో అందరికీ తెలుసు. ఈ విధంగా వాడితే రాబోయే తరాలకు ఏమీ మిగులవని, విశ్వమంతా కాలుష్య కాసారంగా మారుతుందని శాస్త్రవేత్తలు ఎంత హెచ్చరించినా వినిపించుకొనే రాజనీతిజ్ఞులు ప్రస్తుతం ఎవరూ లేరు. మతమనేది గాంధీకి ఎంతో సమ్మతమైన నైతిక విధానం. పరమత సహనం ఆయన దృష్టిలో అందరినీ కలిపి ఉంచే ఏర్పాటు కాదు, అది ఒక జీవన విధానం. భారతదేశాన్ని మత ప్రాతిపదికన విభజించడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోయాడు. దేశ విభజన సమయంలో దేశమంతా మారణహోమంతో రక్తసిక్తమవుతుంది. ముఖ్యంగా పంజాబ్, బెంగాల్‌లలో అదుపు చేయలేని హింస ప్రజ్వరిల్లుతుంది. ఉన్న సైనిక బలగాలన్నింటినీ పంజాబ్‌లోనే మోహరిస్తారు. మౌంట్‌బాటన్‌కు బెంగాల్‌లో హింసను ఎలా అదుపు చేయాలో తోచదు. అప్పటికే గాంధీ కలకత్తాకు చేరుకుంటాడు. అధిక సంఖ్యాకులు నిరసన తెలుపుతారు, రాళ్లు రువ్వుతారు, ఇళ్లంతా ధ్వంసం చేస్తారు, ఆయుధాలను ఆయనపై విసి రేస్తారు. నేను నా జీవితపు చివరి దశలో ఉన్నాను. ఇంకా బతికి ఉండాల్సిన పరమార్థమేమీ లేదు. నన్ను చంపాలనుకుంటే చంపండని వారిని అభ్యర్థిస్తాడు. అతనికి సహకరించే వస్తువులు మూడు పుస్తకాలు మాత్రమే. అవి గీత, ఖురాన్, బైబిల్. చివరికి ఆమరణ నిరాహారదీక్ష చేపడుతాడు. క్రమంగా ప్రజ ల్లో మార్పు వస్తుంది. మెజార్టీ ప్రజల చేత మైనార్టీ ప్రజలను కాపాడుతామని ప్రమాణం చేయిస్తాడు. ప్రపంచమంతా నివ్వెరపోతుంది. సైనిక బలగాలు చేయలేని పని ఒక్క గాంధీ చేయగలుగుతాడు. ఈ లోపల ఢిల్లీలో అల్లర్లు మొదలవడంతో అక్కడకు చేరుకుంటాడు. అక్కడి నుంచి పాకిస్థాన్‌కు వెళ్లాలనుకుంటాడు. ఈ లోపలే హత్య గావించబడుతాడు. ఆయన సిద్ధాంతాలు అంత ఆచరణీయం కావని భావిస్తారు. కానీ ప్రపంచం ఒక న్యూక్లియర్ విస్ఫోటనానికో, కాలుష్య కాటుకో బలైనప్పుడు గాంధీ విత్తనాలతో వ్యవసాయం చేయటం మినహా మరో మార్గం లేదు.

(వ్యాసకర్త: టీఎస్పీఎస్సీ సభ్యులు)

జయాపజయాలు

సినిమా



వారాల ఆనంద్

ప్రస్తుతం భారతీయ సినిమా రంగంలో బయోపిక్ (జీవిత చిత్రాలు) సినిమాల గాలి వీస్తున్నది. హిందీ, తెలుగు సినీ రంగాలతో పాటు అనేక భారతీయ భాషల్లో ఈ బయోపిక్‌ల ధోరణి కొనసాగుతున్నది. అయితే ఇప్పుడు నిర్మాణమవుతున్న బయోపిక్ సినిమాలు కేవలం సినిమా కోసమే జరుగడం లేదు. వ్యక్తి జీవిత వాస్తవాలతో పాటు ఆయా కాలపు సామాజిక చరిత్రను వక్రీకరణకు లోనుచేసి నిర్మాతలు దర్శకులు అపప్రధను మూటగట్టుకుంటున్నారు. అంతేకాకుండా తాము సినిమాలుగా రూపొందించిన వారి జీవితాలకూ మురికి కూడా అంటిస్తుండటం విషాదం.

ప్రపంచ సినిమా చరిత్రలో కూడా బయోపిక్ సినిమాలది ప్రధాన పాత్రే. అక్కడా వాస్తవాలు, వక్రీకరణలు చోటుచేసుకున్నాయి. అనేక బయోపిక్ సినిమాలు విజయాలు, అపజయాలు అందుకున్నాయి. కానీ ఒక స్పష్టమైన రాజకీయ ఉద్దేశంతో ఆ వ్యక్తి జీవితంలోని ప్రతిభను, విజయాలను కాకుండా ఒక నెగెటివ్ అంశాన్ని ఆధారం చేసుకొని చిత్రించాలనుకున్నప్పుడు ఫలితాలు మరింత అధ్వాన్నంగా ఉంటాయి. ఇటీవలి 'యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' సినిమా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ జీవితం ఆధారంగా నిర్మించబడింది. ఆయనకు మీడియా సలహాదారుగా ఉన్న సంజయ్ బారు రాసిన పుస్తకం ఆధారంగా సినిమా తీశామని నిర్మాతలు చెప్పుకున్నారు. కానీ సినిమా మొత్తంలో మన్మోహన్ జీవితానికి, సంజయ్ బారు పుస్తకానికి అనేక అంశాల్లో పొంతన లేదు. రచయితగా సంజయ్ బారూకు, దర్శకుడిగా విజయ్ గుట్టేకి ఉన్న భావ స్వేచ్ఛను కాదనలేం. వారు మన్మోహన్‌ను ఆవిష్కరించాలుచుకున్న కోణం వారిష్టం. కానీ యూపీఏ మొదటి విడుత పాలన కాలం నాటి అంశం సినిమాగా తీస్తున్నప్పుడు ప్రధాన పాత్రధారి మన్మోహన్ మాట, నడక, నడవడిక ఇప్పటి మన్మోహన్ సింగ్‌లా చూపించడంలో దర్శకనిర్మాతల లక్ష్యం స్పష్టం. ఆయన అకస్మాత్తు ప్రధానే కాదు బలహీనమైన ప్రధాని అని చెప్పకనే చెప్పడం కనిపిస్తుంది.

ఇటీవల తెలుగులో విడుదలైన ఎన్టీఆర్ బయోపిక్ ఆర్థిక జయాపజయాల సంగతి పక్కనపెడితే బయోపిక్ సినిమాగా అది విఫల ప్రయత్నంగా చెప్పాలి. మొత్తం సినిమా బాలకృష్ణ సినిమాగా కనిపించింది తప్ప ఎన్టీఆర్ జీవిత సినిమాగా లేకపోవడం ఇందులో ప్రధానమైన లోపం. మంచి బయోపిక్ సినిమాకు పాత్రకు పోలికలున్న నటుడితో పాటు మంచి వాచకం నటనా సామర్థ్యం ఉన్న నటుడు కూడా కావాలి. ఏది లోపించినా అది వైఫల్యంగానే మిగులుతుంది. అంతే కాకుండా ఎన్టీఆర్, ఏఎన్నార్‌లతో పాటు తెలుగు సినిమారంగంలో ప్రధానమైన మరో హీరో కాంతారావుకు సినిమాలో స్థానం లేకపోవడంలాంటి ఇతర లోటుపాట్లు కూడా ఎన్టీఆర్ బయోపిక్‌ను అసంపూర్ణ అసమగ్ర సినిమాగా మిగిల్చాయి. ఇక్కడొక అంతర్జాతీయ సినిమా గురించి చెప్పుకోవాలి. 2007లో టాడ్ హైన్స్ అనే దర్శకుడు సుప్రసిద్ధ సంగీతకారుడు 'బాబ్ డిలాన్' బయోపిక్ తీశాడు. 'ఐయాం నాట్ దేర్' అన్న ఆ సినిమాలో బాబ్ డిలాన్ వివిధ రూపాలను పోషించేందుకు కేట్ బ్లాంచెట్, క్రిసియన్ బాలే, హీత్ లేడ్జర్ లాంటి పలువురు నటులను తీసుకున్నాడు. దాంతో మొత్తం సినిమా కు సంపూర్ణత్వం వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా పెద్ద గుర్తింపును అందుకున్నది. అంటే బయోపిక్‌లో పాత్రలు ఆయా కాలాల వయసులను ప్రతిబింబించాలి. ఇది ఒక విజయవంతమైన అంశంగా 'ఐ యాం నాట్ దేర్' నిరూపించింది.

విజయవంతమైన ప్రయత్నాలే కాకుండా చేదైన ఫలితాలను ఇచ్చి న బయోపిక్‌లు ప్రపంచ సినిమా ల్లో కూడా ఉన్నాయి. ఎంతో ఆర్భాటంగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రారంభ సినిమాగా ప్రదర్శించిన 'గ్రేస్ ఆఫ్ మొనాకో'లో నికోల్ కిడ్మాన్ లాంటి పెద్ద నటుడు నటించినప్పటికీ దాన్ని విమర్శకులు చీల్చిచెండాడా రు. ప్రపంచవ్యాప్త ప్రాచుర్యం పొందిన వికీలీక్స్ జూలియన్ అస్సాంజేపై తీసిన 'ఫిఫ్త్ ఎస్టేట్' కూడా పెద్ద డిజాస్టర్.

నిజానికి కథాత్మక సినిమా నిర్మాణంతో పోలిస్తే జీవితచరిత్రల ఆధారంగా నిర్మించే సినిమాలను రూపొందించడం సులభమైనదేమీ కాదు. సాధారణంగా ఇలాంటి సినిమాల్లో 'కథను చెబుతాం, సినిమాలో చూపిస్తాం' కాబట్టి రూపొందించదలచుకున్న వ్యక్తి జీవితంలోని సారాంశాన్ని లేదా ముఖ్యమైన ఒక అంశాన్ని తీసుకొని సినిమాను అల్లుకుంటూ పోయినప్పుడే ఆ సినిమా ఆసక్తికరంగా రూపొంది ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. అందుకే సినిమాకు అత్యంత ప్రధానమైంది స్క్రీన్ ప్లే. దానిపైన ప్రధాన కృషి పెట్టినప్పుడే సినిమా గొప్పగా రూపొందుతుంది. బయోపిక్‌లో అతి నాటకీయత, కృత్రిమంగా రూపొందే అంశాలు, చరిత్రను వక్రీకరించే అంశాలు జొప్పిస్తే సినిమా అసలుకే మోసం వస్తుంది.

> బయోపిక్ సినిమాలు ఇవాళ 'ఆర్డర్ ఆఫ్ ద డే'గా నిలుస్తున్నాయి. కానీ, గొప్పవాళ్ల జీవిత చరిత్రలు రూపొందిస్తున్న దర్శకనిర్మాతలు వాస్తవాలను వక్రీకరించకుండా, అవాస్తవాలను జోడించకుండా నిజాయితీగా తీయగలుగాలి. అప్పుడు వాళ్లు కూడా చరిత్రలో మిగిలిపోతారు. లేదా గొప్పవ్యక్తుల జీవితాలను వక్రీకరించినవాళ్లుగా మకిలీ అంటుతుంది.

విజయవంతమైన బయోపిక్‌ల గురించి చెప్పుకున్నప్పుడు అటెన్‌బరో రూపొందించిన 'గాంధీ' సినిమా మన దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని ఆర్జించింది. ఆర్థిక విజయంతో పాటు అనేక ఆస్కార్ అవార్డులనూ 'గాంధీ' సినిమా సొంతం చేసుకున్నది. అందులో గాంధీగా వేసిన బెన్ కింగ్ స్లే తన అజరామరమైన నటనతో సినిమాకు జీవం పోశారు. ఆ సినిమా ఒక తరాన్ని ప్రభావితం చేసింది. ఇక ఇటీవలికాలంలో 2012 స్పిల్బర్గ్ రూపొందించిన 'అబ్రహం లింకన్' విజయవంతమైన సినిమాగా రూపొందింది. ఇక బ్రిటన్ 6వ కింగ్ జార్జ్ జీవిత చిత్రం 'కింగ్స్ స్పీచ్'. ఆర్థికంగానూ, ఆస్కార్ అవార్డులు అందుకోవడంలోనూ విజయం సాధించింది. అట్లే పయానిస్ట్ సినిమా కూడా బయోపిక్‌లలో విజయవంతమైనది. మనదేశంలో క్రీడాకారుల జీవితాలపైన రూపొందిన దంగల్, భాగ్ మిల్కా భాగ్, మేరీ కొం, ఎం.ఎస్. ధోని లాంటి సినిమాలు విజయాన్ని అందుకున్నాయి.

బయోపిక్ సినిమాలు ఇవాళ 'ఆర్డర్ ఆఫ్ ద డే'గా నిలుస్తున్నాయి. కానీ, గొప్పవాళ్ల జీవిత చరిత్రలు రూపొందిస్తున్న దర్శకనిర్మాతలు వాస్తవాలను వక్రీకరించకుండా, అవాస్తవాలను జోడించకుండా నిజాయితీగా తీయగలుగాలి. అప్పుడు వాళ్లు కూడా చరిత్రలో మిగిలిపోతారు. లేదా గొప్పవ్యక్తుల జీవితాలను వక్రీకరించిన వాళ్లుగా మకిలీ అంటుతుంది.



ప్రణబ్ ముఖర్జీ మనకాలపు గొప్ప వ్యక్తి. అతను దశాబ్దాలుగా దేశం కోసం నిస్వార్థ సేవలందించారు, తనదైన ముద్రవేశారు. అతని భవిష్యత్ దృష్టి, మేధావిత్వం సాటిలేనిది. అందుకే అతన్ని భారతరత్నతో గౌరవించుకుంటున్నాం.

నరేంద్రమోదీ



తిరువనంతపురం వాసులు ఇద్దరికి పద్మభూషణ్ వచ్చినందుకు అభినందనలు. ఇస్రో శాస్త్రవేత్త నంబినారాయణన్, ప్రముఖ నటుడు మోహన్‌లాల్ సేవలకు తగిన గుర్తింపు లభించింది. బీజేపీ ఉద్దేశాలేవైనా వారి నిర్ణయానికి నా సలాం.

శశిథరూర్



నీరవ్ మోదీకి చెందిన వందకోట్ల విలువైన బంగ్లాను కూల్చేస్తున్నట్లు పత్రికలు రాస్తున్నాయి. విలువైన వస్తువులన్నింటినీ ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఆ బంగ్లాను కూల్చడమెందుకు? దాన్ని అనాథల కోసమో, వృద్ధుల కోసమో వినియోగించవచ్చు కదా!.

ప్రితిష్ నంది



నీ నిబద్ధతను, ఆకాంక్ష తీవ్రతను, విజయం కోసం చేసే ప్రయత్నాన్ని నీ వైఫల్యాన్ని చూసి ప్రజలెప్పుడూ తప్పుగా అర్థం చేసుకుంటారు, అవహేళన చేస్తారు. కానీ నీ లోపలి పట్టుదలను చంపలేరు. అప్పుడు నీవు మరింత పట్టుదలతో ముందుకుపోవటమే.

శేఖర్ కపూర్

రిజర్వేషన్ల పరిణామాలు

సామాజికం



బి.ఎస్.రాములు

ఇటీవల ఆర్థికంగా వెనుకబడిన సెక్షన్లకు కేంద్రం 10 శాతం రిజర్వేషన్లు అమల్లోకి తెచ్చింది. దాం తో అవి రాజ్యాంగ వ్యతిరేకమని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని కొందరు చరిత్ర తెలియకుండా మాట్లాడుతున్నారు. ఆ మాటకొస్తే బీసీ రిజర్వేషన్లు కూడా రాజ్యాంగంలో మొదట లేవు. మొదటి రాజ్యాంగ సవరణతోనే 1951లో బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు ప్రాతిపదికలైన 15,16 ఆర్టికల్స్‌లో 15(4), 16(4) సబ్‌క్లాజ్‌లు చేర్చబడినాయి. నాడు బ్రిటిష్ ప్రభు త్వం చేపట్టిన సంస్కరణల్లో 1919 సంస్కరణలు ప్రసి ద్ధం. కుల, మతాలవారీగా రిజర్వేషన్లు ప్రజల డిమాండ్లను, విజ్ఞప్తులను అనుసరించి సంస్కరణలు చేపట్టే ప్రయత్నాలు జరిగాయి. అలా ముస్లింలకు, సిక్కులకు, ఎస్సీలకు, ఎస్టీలకు 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిన రాజ్యాంగానికి ముందే ఆమోదించడం జరిగింది. ఆ తర్వాత రాజ్యాంగంలో చేర్చకుండా అగ్రకులాలు పక్కనబెట్టాయి. మొదట బ్రాహ్మణులకు 50 శాతం రిజర్వేషన్లు ఉండేవి. బ్రాహ్మణేతరులకు 50 శాతం రిజర్వేషన్లు సాహుమహారాజ్ అమలు జరిపారు. 1902లో సాహు మహరాజ్ మహారాష్ట్రలో బ్రాహ్మణేతరులకు 50 శాతం రిజర్వేషన్లు అమలు జరిపారు. 1921లో జస్టిస్ పార్టీ మద్రాసు ప్రావిన్సులో సామాజికవర్గాలకు రిజర్వేషన్లు ప్రారంభించింది. దేశవ్యాప్తంగా నేటి రిజర్వేషన్లకు సాహు మహరాజ్, అంబేద్కర్, జస్టిస్ పార్టీ, ద్రవిడ ఖజగం, పెరియార్ రామస్వామి నాయకర్ చేసిన కృషి ప్రధానమైనది. ఈ రాజ్యాంగ పరిణామాల చరిత్ర తెలుసుకోవాలి.

రాజ్యాంగ పరిణామంలో సామాజికవర్గాలకు సంబంధించి కీలకపాత్ర నిర్వహించింది తమిళనాడు ప్రజా ఉద్యమాలు, ప్రభుత్వాలు. తమిళనాడులో నేడు 69 శాతం మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు అమలవుతున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో బీసీలకు 30 శాతం, ఎంబీసీలకు 20 శాతం, ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 1 శాతం రిజర్వేషన్లు కలిపి మొత్తం 69 శాతం రిజర్వేషన్లు 1994 నుంచి అమల్లో ఉన్నాయి. 1982లో అంబాశంకర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఛైర్మన్‌గా ఏర్పడిన అంబాశంకర్ కమిషన్ చేసిన సామాజిక విద్య, ఉద్యోగ, ఆర్థిక సర్వే బీసీ, ఎంబీసీ రిజర్వేషన్లు పెంచడానికి ప్రాతిపదిక అయింది. 1993లో బీసీ కమిషన్ ఇచ్చిన నివేదిక దాన్ని విస్తరింపజేసింది. వీటి ప్రాతిపదికలపై 1994లో తమిళనాడు 45వ చట్టం చేసింది. దాని ద్వారానే 69 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వేసిన కేసు పెండింగ్‌లో ఉన్నది. జస్టిస్ తిరు ఎం.ఎస్. జనార్దనమ్ ఛైర్మన్‌గా తమిళనాడు బీసీ కమిషన్ తమిళనాడు ప్రభుత్వానికి 2011 జూలై 8న విస్తారమైన నివేదికను అందజేసింది. ఈ నివేదిక సుప్రీంకోర్టుకు కూడా ఒక డాక్యుమెంట్‌గా అందించబడింది. జస్టిస్ జనార్దనమ్ నివేదిక రాజ్యాంగ పరిణామాన్ని విస్తృతంగా చర్చించింది. రిజర్వేషన్ల పుట్టుపూర్వోత్తరాలను, మద్రాసు ప్రావిన్స్‌లో ప్రవేశపెట్టిన రిజర్వేషన్లు 1921 నుంచి ఎలా పరిణామం చెందుతూ వచ్చాయో పేర్కొన్నారు. దాంతోపాటు 1858 నుంచి భారత రాజ్యాంగం ఎలా రూపొందుతూ వచ్చిందో సంక్షిప్తంగా వివరించారు. అందులో భాగంగా ఆయా సామాజికవర్గాలకు, మతాలకు, ప్రాంతాలకు రిజర్వేషన్లు కల్పించిన తీరును వివరించారు.

అంటరాని కులాలుగా వర్గీకరించిన సామాజిక వర్గాల రిజర్వేషన్ల కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిది. అందుకు సైమన్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు ఒక ప్రాతిపదికను ఏర్పరిచింది. సైమన్ కమిషన్ సిఫార్సులు కమ్యూనల్ అవార్డుగా ప్రసిద్ధం. కమ్యూనల్ అవార్డు సామాజికవర్గాలు, మతాలవారీగా, చట్టసభల్లో ప్రాతినిధ్యం గురించి సిఫార్సులు చేసింది. గాంధీజీ దీన్ని వ్యతిరేకించి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. అంబేద్కర్ గాంధీజీ మధ్య చర్చలతో పూనా ఒప్పందం కుదిరింది. 1932 అక్టోబర్‌లో కుదిరిన పూనా ఒప్పందం 1935 రాజ్యాంగంలో చేర్చబడింది. దీని ప్రకారం 1937లో బ్రిటిష్ పాలిత ప్రాంతా ల్లో ఎన్నికలు జరిగి కాంగ్రెస్, ముస్లిం లీగ్ పార్టీలు ఎన్నికవుతూ వచ్చాయి. 1946 రాజ్యాంగ పరిషత్ భారతీయులతో ఏర్పడింది. అగ్రకులాల వారితో నిండిపోయిన ఈ రాజ్యాంగ పరిషత్ కులాల వారీ, మతాల వారీ రిజర్వేషన్ల ను చర్చించి పక్కనబెట్టింది. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను ఆమోదించింది. అం దుకు అంబేద్కర్ రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉండటం ప్రధాన కారణం. బీసీలకు సైమన్ కమిషన్ సిఫార్సుల నుంచి రిజర్వేషన్లు అమల్లోకి రావాల్సి ఉండింది. 1931లో ఇలాంటి వివరాలు సేకరించడానికి జనాభా లెక్కల్లో కులాలవారీగా లెక్కలు తీసింది. బీసీలు కులవృత్తుల్లో ఉండిపోవడం, ఇంగ్లీషు భాషలో మాట్లాడి ఒప్పించే జాతీయస్థాయి నాయకులు లేకపోవ డం, సంఘటితశక్తిగా ఎదుగకపోవడం, పొట్టకూటి కోసం కులవృత్తులను కాపాడుకోవడానికి కులసంఘాల ద్వారా ఉద్యమాలకు పరిమితం కావడం వంటి అనివార్య స్థితులు కొనసాగాయి.

ఇదిలా ఉండగా ఉత్తరాది నుంచి రామ్‌మనోహర్ లోహియా బీసీలకు అన్ని రంగాల్లో 60 శాతం రిజర్వేషన్లు ఉండాలని ఉద్యమించారు. సోషలిస్ట్ పార్టీలో వారికి పెద్ద పీట వేశారు. తద్వారా 1967 నుంచి ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో లోహియా సిద్ధాంతాలతో సోషలిస్టు పార్టీ అధికారంలోకి రావడం జరుగుతూ వస్తున్నది. లోహియా ఆలోచనలతోనే జనతా పార్టీ హయాంలో మొరార్జీ దేశాయ్ ప్రధానిగా 1978 డిసెంబర్‌లో మండల్ కమిషన్‌ను నియమించారు. ఆ రిపోర్టు ఇచ్చేనాటికి 1980లో ఇందిరా గాంధీ ప్రధాని అయ్యారు. ఇందిరా గాంధీ ఆ రిపోర్ట్‌ను అటకెక్కిస్తే, ఐదేండ్లకు 1989 లో జనతాదళ్ అధికారంలోకి వచ్చాక వి.పి.సింగ్ దాన్ని బయటకుతీశారు. తమిళనాడులో బీసీ, ఎంబీసీ రిజర్వేషన్లు పెంపుదలకు అవకాశం ఏర్పడింది. అం బాశంకర్ కమిషన్, జస్టిస్ జనార్దనమ్ కమిషన్ నివేదికలు, సిఫార్సులు నేటికీ 69 శాతం రిజర్వేషన్లు కొనసాగడానికి ప్రాతిపదికలు. ఇలా మహారాష్ట్ర, తమిళనాడు, లోహియా కృషి వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రాజ్యాంగంలో చేరి రాజ్యాంగం ద్వారా కొనసాగుతున్నాయి.

ప్రస్తుతం 10 శాతం ఆర్థికంగా వెనుకబడిన సెక్షన్లకు క్రీమీలేయర్ పరిధిలో రిజర్వేషన్లను ఆమోదిస్తూ 103వ రాజ్యాంగ సవరణ చేసింది. దీంతో అన్ని సామాజికవర్గాలు, కులాలు రిజర్వేషన్ల పరిధిలోకి రావడం జరిగింది. సైమన్ కమిషన్ నాటి పరిస్థితులకు, 1919లో రూపొందించిన భారత రాజ్యాంగ చట్టం నుంచి ఇలా భారత రాజ్యాంగం విస్తరిస్తూ వస్తున్నది. ఈ పరిణామాలను అర్థం చేసుకోవడం అవసరం. అన్ని సామాజికవర్గాల అసమానతలను తొలిగించడానికి అనేక రాజ్యాంగ సవరణలు, రాజ్యాంగ షెడ్యూల్లు చేర్చారు. ఇలా సమకాలిక అవసరాలను, ఉద్యమాలను అనుసరించి రాజ్యాంగం పరిణామం చెందుతూ వస్తున్నది.

ప్రస్తుత ఈడబ్ల్యూఎస్ నేపథ్యం ఏమిటి? డెబ్బై ఏండ్ల స్వాతంత్ర్యం తర్వాత అగ్రకులాల్లో కూడా కొందరు వెనుకబడిపోయారు. తమ కులంలో సంపన్నులు, అధికారులు, నాయకులు ఉన్నంతమాత్రాన ఎస్సీ, ఎస్టీ పేదలకు, పేద కుటుంబాలకు ఒరిగిందేమిటి? రిజర్వేషన్ల ద్వారా లబ్ధి పొందినవాళ్లు తమ కులాల జనాభాకు ప్రతినిధిగా, దామాషా పద్ధతిలో ఆ అవకాశాలు పొందారు. అయితే అలా విద్య, ఉద్యోగ, పారిశ్రామిక, ఆర్థిక అవకాశాలు పొందిన వాళ్లు తమ కులాలకు, సామాజిక వర్గాలకు, ఏమేరకు లబ్ధి చేకూర్చారు? ఏ మేలు చేశారనేది అసలైన ప్రశ్న. అంబేద్కర్ కూడా దీనిపట్ల నిరాశ వ్యక్తంచేశారు. కేవలం తమ కుటుంబాల అభివృద్ధికి పరిమితం కావడం పట్ల బాధపడి ఇందు కోసమా రిజర్వేషన్లు సాధించింది అని ఆవేదన చెందారు. ఈ ఆవేదన దశాబ్దాల తర్వాత మరింత పెరిగింది. అందువల్లనే ఎంతమంది ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఎదిగినా మిగతా పేద కుటుంబాలు, అలాగే ఉండిపోతున్నాయి. ఇదే పరిస్థితిని అగ్రకులాల పేదలు కూడా అనుభవిస్తున్నారు.

> తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో దేశంలోనే ఒక అడుగు ముందుకేసి నియోజకవర్గానికి కనీసం ఒకటి చొప్పున రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభించింది. అలాగే స్థానికులకే 95 శాతం ఉద్యోగాలు అని, 371డి ఆర్టికల్‌ను రాజ్యాంగంలో సవరించుకున్నది. ఇలా ఓపెన్ కాంపిటీషన్‌లో గల 50 శాతంలో తమ జనాభా దామాషా మేరకు ప్రైవేట్, పబ్లిక్‌రంగాల్లో విద్య, ఉద్యోగ అవకాశాలు పొందేవిధంగా ఎదుగాలి, ఎదిగించాలి.

రాజ్యాంగ సమీక్ష కమిషన్ పేర్కొన్నట్టు ప్రైవేట్ రంగంలో అగ్రకులాల ఆధిపత్యం ఉన్నదని గుర్తించింది. ఇందుకు పరిష్కారంగా ప్రతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు, బాలికలకు, బాలురకు కనీసం ఒకటి చొప్పున ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీలు ఏర్పర్చి ఓపెన్ కాంపిటీషన్‌లో అవకాశాలు పొందేవిధంగా తీర్చిదిద్దాలని, అందుకు రాజ్యాంగంలో కొన్ని ఆర్టికల్స్ కూడా చేర్చాలని సూచించింది. అది ఆచరణలోకి రాలేదు. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో దేశంలోనే ఒక అడుగు ముందుకేసి నియోజకవర్గానికి కనీసం ఒకటి చొప్పున రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభించింది. అలాగే స్థానికులకే 95 శాతం ఉద్యోగాలు అని, 371డి ఆర్టికల్‌ను రాజ్యాంగంలో సవరించుకున్నది. ఇలా ఓపెన్ కాంపిటీషన్‌లో గల 50 శాతంలో తమ జనాభా దామాషా మేరకు ప్రైవేట్, పబ్లిక్‌రంగాల్లో విద్య, ఉద్యోగ అవకాశాలు పొందేవిధంగా ఎదుగాలి, ఎదిగించాలి. అలాగే చట్టసభల్లో, న్యాయవ్యవస్థలో, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కనీసం 27 శాతం బీసీలకు, 27 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం అవసరం. దేశ సంపద పెరుగాలన్నా, నైపుణ్యాలు, జీవన ప్రమాణాలు పెరుగాలన్నా, జాతీయ ఆదాయం, ప్రభుత్వాల ఆదాయం పెరుగాలన్నా, ఇది తక్షణ కర్తవ్యంగా స్వీకరించడం అవసరం.

(వ్యాసకర్త: రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్)

Printed and Published by Damodar Rao Divakonda, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: Katta Shekar Reddy. Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.



మలిసంధ్యవేళలో మన్యం అందాలు కట్టిపడేస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఆర్ కొత్తగూడెం గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం ఈ సుందర దృశ్యం ఆవిష్కృతమైంది. - చర్ల



కొనసాగుతున్న ఆరాధనోత్సవాలు

వేములవాడ కల్చరల్: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయ ప్రాంగణంలో త్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాలు కొనసాగుతున్నాయి. రెండో రోజైన శనివారం ఆలయ ప్రాంగణంలో ఉదయం 4 గంటలకు సుకృతి మేఘమాల భక్తి సంగీతం, 5గంటలకు గౌతమ్‌శర్మ శాస్త్రీయ సంగీతం, 6 గంటలకు హైదరాబాద్ సిస్టర్స్ లలిత, హరిప్రియల శాస్త్రీయ సంగీత కచేరీలు ఆకట్టుకున్నాయి. శాస్త్రీయ వాయిద్య కచేరీతో సితార్ గుమ్మడి జనార్దన్ శ్రోతలను ఆనందపరవశులను చేశారు. పరకాల వసుమతి వేదం ఆర్ట్స్ బృందం చేసిన శాస్త్రీయ నృత్యం, కురుకంటి కళా క్షేత్రానికి చెందిన రాధిక బృందం చేసిన కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నది. కార్యక్రమంలో ఆలయ ఈవో దూస రాజేశ్వర్, ఏసీ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



కమ్మేసిన పొగమంచు

కొండగట్టు ఆలయం, గుట్టపై కమ్ముకున్న పొగమంచు

ఆదిలాబాద్, నమస్తే తెలంగాణ ప్రతినిధి / మాల్యాల: జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టును పొగమంచు దట్టంగా ఆవరించింది. శుక్రవారం, శనివారాల్లో వర్షం కురిసి వెలిసిన తర్వాత గుట్టపై, ఆలయ ఆవరణలో పొగమంచు నిండుకున్నది. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా శనివారం పొగ మంచు కమ్ముకున్నది. దట్టమైన మబ్బులు, పొగ మంచు కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తీవ్రమైన చలితో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రధాన రోడ్లతోపాటు వీధుల్లో జనసంచారం కన్పించలేదు. ఇంద్రవెల్లి, ఇచ్చోడ, నేరడిగొండ మండలాల్లోని గుట్టలు, అడవులు పొగమంచుతో నిండిపోయాయి.

రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షం



కరీంనగర్ జిల్లా రామడుగు మండలం తిర్మలాపూర్‌లోని కోళ్ల ఫారం గాలివానకు కూలిపోవడంతో చనిపోయిన కోడిపిల్లలు



వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలో వర్షానికి తడిసి ముద్దయిన వేరుశనగ పంట



పెద్దపల్లి జిల్లా జూలపల్లిలో నేల కొరిగిన మక్కపంట

ధర్మపురిలో అత్యధికంగా 5 సెం.మీ. వర్షపాతం

కొనసాగుతున్న ఉపరితల ద్రోణి.. చలిగాలుల ప్రభావంతో తగ్గిన ఉష్ణోగ్రతలు

నేడు, రేపు ఓ మోస్తరు వానలు.. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్ సిటీబ్యూరో/ హైదరాబాద్, నమస్తే తెలంగాణ/నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: ఉపరితల ఆవర్తనం, ఉపరితలద్రోణి ప్రభావంతో శనివారం రాష్ట్రంలోని పలుచోట్ల భారీవర్షం కురిసింది. జగిత్యాల జిల్లా ధర్మపురిలో అత్యధికంగా 5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్‌లో శుక్రవారం రాత్రి నుంచి శనివారం రాత్రి వరకు పలుప్రాంతాల్లో భారీ వర్షం పడింది. హైటెక్‌సిటీ, కూకట్‌పల్లి, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అయ్యప్ప సొసైటీ, పంజాగుట్ట, బోయిన్‌పల్లి, అల్వాల్, మల్కాజ్‌గిరి, బాలానగర్, మెహిదీపట్నం, లంగర్‌హౌస్, రాజేంద్రనగర్, హిమాయత్‌నగర్, అబిడ్స్, నాంపల్లి, సికింద్రాబాద్, తార్నాక, హబ్సిగూడ, ఉప్పల్, బోడుప్పల్ తదితర ప్రాంతాల్లో శనివారం రాత్రి పదిగంటల తర్వాత కుండపోత కురిసింది. రోడ్లపై నీరు నిలిచి పలుచోట్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాల్లో కొద్దిసేపు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తూర్పు విదర్భ, దాని పరిసర ప్రాంతాల్లో 1.5 కిలోమీటర్ల ఎత్తు వద్ద ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మరోవైపు తెలంగాణ నుంచి ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక వరకు 1.5 కిలోమీటర్ల ఎత్తు వద్ద ఉపరితల ద్రోణి కొనసాగుతున్నదని పేర్కొన్నది. ఈ రెండింటి ప్రభావంతో రాష్ట్రంలో ఆది, సోమవారాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతోకూడిన తేలికపాటి వర్షాలు, అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి రాజారావు తెలిపారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం మేఘావృతంగా మారడంతోపాటు చలిగాలుల తీవ్రత కొంత పెరిగిందని, రాత్రి ఉష్ణోగ్రతల్లో తగ్గుదల నమోదయ్యే అవకాశమున్నదని చెప్పారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో శనివారం అత్యధికంగా 5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, సంగారెడ్డి జిల్లా హత్నూర్‌లో 4 సెం.మీ., పెద్దపల్లి జిల్లా జూలపల్లె, కామారెడ్డి జిల్లా మాచారెడ్డిలో 3 సెం.మీ. చొప్పున, జగిత్యాల జిల్లా మల్యాల, మెదక్ జిల్లా చేగుంట, మంచిర్యాల జిల్లా కోటపల్లి, కుమ్రంభీం జిల్లా బెజ్జూరు, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట, జగిత్యాల జిల్లా సారంగాపూర్, మెదక్ జిల్లా రామాయంపేట, మంచిర్యాల జిల్లా భీమినిలో 2 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదైంది.

గ్రేటర్ హైదరాబాద్‌లో తగ్గిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్ నగరంలో చలిగాలుల కారణంగా ఉష్ణోగ్రత సాధారణంకంటే తక్కువగా నమోదైంది. మరో రెండురోజులపాటు ఇదేరకమైన వాతావరణం కొనసాగే అవకాశమున్నదని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. శనివారం నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రత సాధారణ స్థాయికంటే మూడు డిగ్రీలు తగ్గి 28 డిగ్రీలుగా, కనిష్ఠ ఉష్ణోగ్రత 20 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైందని వెల్లడించారు.

పలుచోట్ల కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

భారీవర్షాలకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపడ్డాయి. కరీంనగర్ జిల్లాలో శనివారం 38.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీవర్షానికి చొప్పదండి మండలంలో 115 ఎకరాలు, గంగాధరలో 20 ఎకరాలు, మానకొండూర్‌లో 15 ఎకరాల్లో మక్కజొన్న, పత్తి, వేరుశనగ పంటలకు నష్టం సంభవించిందని అధికారులు ప్రాథమిక అంచనావేశారు. రామడుగు మండలం తిర్మలాపూర్‌లో కోళ్లఫారం కూలిపోయి కోళ్లు చనిపోవడంతో రూ.20 లక్షల మేర ఆస్తి నష్టం జరిగింది. జగిత్యాల జిల్లాలో మామిడి పూతరాలి నష్టం వాటిల్లింది. పెద్దపల్లి జిల్లాలో బలమైన గాలులతో కూడిన వర్షం రావడంతో పలుచోట్ల రహదారులపైనే చెట్లు నేల కూలాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 7.16 మి.మీ., మంచిర్యాల, సిద్దిపేట జిల్లాల్లో భారీవర్షం కురిసింది. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఓ మోస్తరు వర్షం పడింది. నాగార్జునసాగర్‌లో రెండుగంటలపాటు భారీ వర్షం కురువడంతో రోడ్లపై వరదనీరు పొంగి పొర్లింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పలుచోట్ల భారీ వర్షం కురువగా.. మరికొన్నిచోట్ల ఓ మోస్తరు వాన పడింది. పలుచోట్ల వేరుశనగ పంట దెబ్బతిన్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. టేకుమట్ల, మొగుళ్లపల్లి, ఏటూరునాగారం, మంగపేట మండలాల్లో వర్షానికి మిర్చి, పత్తి పంటలు తడిసిముద్దయ్యాయి. వరంగల్ నగరంలో శనివారం రాత్రి భారీవర్షం కురువగా పలు కాలనీల్లో రోడ్లు జలమయమయ్యాయి. అదే సమయంలో కరెంట్ పోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో అకాల వర్షానికి మార్కెట్‌యార్డులో విక్రయానికి తీసుకొచ్చిన ధాన్యం తడిసిపోయింది.



ఖైరతాబాద్‌లోని ఆర్టీఏ కార్యాలయ సమీపంలో వర్షపునీరు నిలిచిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జీహెచ్‌ఎంసీ కమిషనర్ దానకిశోర్, హైదరాబాద్ సీపీ అంజనీకుమార్

చలికాలం

జిల్లా	కనిష్ఠం	గరిష్ఠం
సూర్యాపేట	15.0	30.0
సంగారెడ్డి	15.3	29.9
నిర్మల్	16.0	24.0
రాజన్న సిరిసిల్ల	16.0	27.0
రంగారెడ్డి	17.0	27.0
నల్లగొండ	17.0	28.4
ఆదిలాబాద్	17.8	29.2
ఆసిఫాబాద్	17.8	29.2
మంచిర్యాల	17.8	29.2
మెదక్	17.8	30.2
జయశంకర్	18.0	23.0
కామారెడ్డి	18.0	24.0
జగిత్యాల	18.0	26.0
వరంగల్ రూరల్	18.0	27.0
వరంగల్ అర్బన్	18.0	29.0
వికారాబాద్	18.0	30.0
మహబూబ్‌నగర్	18.2	34.6
నాగర్‌కర్నూల్	18.3	32.4
భద్రాద్రి కొత్తగూడెం	19.0	29.0
మహబూబాబాద్	19.2	32.1
నిజామాబాద్	19.4	30.1
సిద్దిపేట	19.4	32.1
వనపర్తి	19.5	32.1
హైదరాబాద్	20.0	28.0
మేడ్చల్‌మల్కాజిగిరి	20.0	28.0
ఖమ్మం	20.0	29.0
జనగామ	20.0	31.3
యాదాద్రి	20.3	29.7
జోగుళాంబ గద్వాల	20.4	34.7
కరీంనగర్	20.5	30.3
పెద్దపల్లి	20.8	22.4

ప్రేమజంట ఆత్మహత్య

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా మహాగాంలో ఘటన



భరత్, గౌరుబాయి (ఫైల్)

వాంకిడి: పెద్దలు పెండ్లికి నిరాకరించడంతో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం మహాగాంలో ఓ ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాగాంకు చెందిన కుర్సంగ గౌరుబాయి (18), అదేగ్రామానికి చెందిన ఆమె మేనమామ కేశవరావు కుమారుడు భరత్(22) ఏడాదిగా ప్రేమించుకుంటున్నారు. కాగా గౌరుబాయి తల్లిదండ్రులు వారి పెండ్లికి నిరాకరించారు. దీంతో మనస్తాపం చెందిన ఆమె శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబసభ్యులు గమనించి వాంకిడి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం శనివారం ఆసిఫాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. విషయం తెలుసుకున్న గైరుబాయి ప్రియుడు భరత్ కూడా పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబసభ్యులు అతడిని ఆసిఫాబాద్ దవాఖానకు తరలిస్తుండగా శనివారం మార్గమధ్యంలో ప్రాణాలు వదిలాడు. వీరి మృతితో ఇరు కుటుంబాల్లో విషాదం అలుముకున్నది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

భూపాలపల్లి తహసీల్దార్ సస్పెన్షన్

వీఆర్వో బదిలీ.. ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

లంచం డబ్బుల కోసం వృద్ధ దంపతుల భిక్షాటన ఎఫెక్ట్

భూపాలపల్లి టౌన్(జయశంకర్ భూపాలపల్లి): పాస్‌పుస్తకాలు జారీచేసేందుకు వృద్ధ దంపతులను లంచం డిమాండ్ చేసినందుకు గాను జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి తహసీల్దార్ సత్యనారాయణ స్వామిపై సస్పెన్షన్ వేటు పడింది. ఇదే ఘటనలో ఆజంనగర్ వీఆర్వో శ్రావణ్‌ను బదిలీచేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు ఇలా.. భూపాలపల్లి మండలం ఆజంనగర్‌కు చెందిన మాంతు బసవయ్య, లక్ష్మి దంపతులకు చెందిన 9.17 ఎకరాల భూమికి పాస్ పుస్తకాలు జారీచేసేందుకు తహసీల్దార్ సత్యనారాయణ లంచం డిమాండ్ చేశారు. దీంతో వృద్ధ దంపతులు లంచం కోసం శుక్రవారం జిల్లాకేంద్రంలో భిక్షాటన చేపట్టారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో ఆర్డీవో అదే రోజు వృద్ధ దంపతులకు పాస్‌పుస్తకాలు జారీచేయగా.. శనివారం సంబంధిత అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకున్నారు.

రాయపర్తిలో పసికందు మృతదేహం లభ్యం

రాయపర్తి: వరంగల్ రూరల్ జిల్లా రాయపర్తిలోని పాడుబడ్డ బావిలో శనివారం పసికందు మృతదేహం లభించింది. ఎస్సై జలకం లక్ష్మణ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. యాదవుల కాలనీ సమీపంలోని ఓ పాడుబడ్డ వ్యవసాయ బావిలో పసికందు మృతదేహం (నెలల నిండని మగ శిశువు) ఉన్నట్టు గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు పసికందు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని వర్ధన్నపేటలోని మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు వివరించారు. పసికందు మృతదేహంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

శతాధిక వృద్ధుడి మృతి

గాంధారి: కామారెడ్డి జిల్లా గాంధారి మండలం సోమారం తండాకు చెందిన జాట్రోత్ నాన్య (110) శనివారం మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కొడుకులు, ఐదుగురు కూతుళ్లు ఉన్నారు. తండాలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మనుమలు, ముని మనుమలు, తండావాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



భూమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా బిచ్కుందలో వెయ్యి అడుగుల పొడవైన జాతీయ జెండాతో ప్రదర్శన..

గణతంత్ర దినోత్సవాన్ని శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువజన సంఘాలు, ఇతర సంఘాల వారు ముఖ్య కూడళ్లలో వేడుకలు జరిపారు. భూమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా బిచ్కుందలో వెయ్యి అడుగుల పొడవైన జాతీయ జెండాను ప్రదర్శించారు. ఖమ్మం జిల్లా తల్లాడలో మెకానిక్ వర్కర్స్ యూనియన్ కార్మికులు 500 అడుగుల జాతీయ పతాకంతో భారీప్రదర్శన నిర్వహించారు. నేలకొండపల్లి మండలం ఉషోదయ కేరళ పబ్లిక్ పాఠశాల ఆధ్వర్యంలో తొమ్మిది అడుగుల వెడల్పుతో 1400 అడుగుల పొడవుతో తయారు చేసిన జాతీయజెండాను ప్రదర్శించారు. - నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

టీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: టీఆర్‌ఎస్‌లోకి చేరికలు జోరందుకున్నాయి. శనివారం పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో గులాబీ కండువా కప్పుకొన్నారు. వరంగల్ రూరల్ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్, నీరుకుళ్ల గ్రామాలకు చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం మిట్టపూర్ సర్పంచ్ అనిత, మట్టయ్య ఫారం సర్పంచ్ రాంబాబు, వార్డుమెంబర్లు నిజామాబాద్‌లో టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, రాష్ట్ర నాయకుడు రాంకిషన్‌రావు సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మాజీ ఎంపీటీసీ గట్కు వీరేశంతోపాటు స్థానిక దళితవాడకు చెందిన 50 మంది జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ద్రోణవల్లి సతీశ్ సమక్షంలో, పెద్దకొడప్‌గల్ మండలం జగన్నాథ్‌పల్లికి చెందిన ముగ్గురు కాంగ్రెస్ నాయకులు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకొన్నారు.



వరంగల్ రూరల్ జిల్లా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరిన ఆత్మకూర్ మండల కాంగ్రెస్ నాయకులు



టీఆర్‌ఎస్‌లో చేరిన నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలంలోని సర్పంచ్‌లు, వార్డుమెంబర్లతో టీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేటలో జూట్ బ్యాగును చూపిస్తూ మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు


ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపు

సిద్దిపేట కలెక్టరేట్, నమస్తే తెలంగాణ: ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పంచాయతీలను బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చారని చెప్పారు. శనివారం సిద్దిపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు

టీఆర్‌ఎస్ మద్దతుదారులను గెలిపించండి

దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకులలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

అడ్డాకుల/దేవరకద్ర రూరల్ : పంచాయతీ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ మద్దతుదారులను గెలిపించాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల, రాచాలా, పొన్నకల్, కందూరు, ఇస్రంపల్లి, కౌకుంట గ్రామాల్లో టీఆర్‌ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అడ్డాకులలో గురుకుల పాఠశాలను మంజూరు చేయిస్తానని హామీఇచ్చారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లతోపాటు మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.

క్యాన్సర్ సెంటర్‌ను సందర్శించిన కెనడా వైద్య బృందం

మహబూబ్‌నగర్ వైద్యవిభాగం: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జనరల్ దవాఖానలోని పాలియేటివ్ కేర్ సెంటర్‌ను వరల్డ్ క్యాన్సర్ కొలాబరేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ సీమాన్ సుట్‌క్లేఫీ, కెనడా వైద్య బృందం సభ్యులు డాక్టర్ సీమన్ క్లేఫీ, కుమరవన్, రిమాన్, డాక్టర్ గిల్లికెన్ ఫ్లై, హీటర్ లూయిస్, సన్‌డ్రా డ్రాటెన్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీమన్ సుట్‌క్లేఫీ మాట్లాడుతూ.. పాలియేటివ్ క్యాన్సర్ కేర్ సెంటర్‌కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పాలియేటివ్‌కేర్‌లో వైద్యసేవలు పొందుతున్న రోగులకోసం ఎంత మంది, వైద్యసేవలు ఎలా అందుతున్నాయి? మిగితా ప్రాంతాలకు ఈ సేవలు విస్తరించాల్సిన అవసరం ఉందా? తదితర విషయాలపై వారు ఆరాతీశారు.

నమస్తే తెలంగాణ కళ్యాణమస్తు





...మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

వధువు కావలెను

★రెడ్డి డాక్టర్: 27Yrs, 5'8", MBBS, MD, Doctor, 10Cr Property వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి: 31Yrs, 5'10", MS, SWE, USA, 120 KPA, 15 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★రెడ్డి: 27Yrs, 5'10", B.Tech MS SWE, (USA),150KPA, 10 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★రెడ్డి: 29Yrs, 5'6", B.Tech MS, SWE, USA, 115 KPA, Well Settled వరునికి తగిన వధువు కావలెను. 7207930999

★రెడ్డి: 26Yrs, 5'11", MS, SWE USA, 80KPA, 4 Crores Property, వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి: 30Yrs, 5'11" B.Tech, (IIT), MBA, SWE, 25LPA, 10 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★రెడ్డి: 28Yrs, 5'10", M.Tech, Govt Lecturer, 70,000/-PM 1 Crores, Property వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★రెడ్డి: 31Yrs, 5'7", MBA, Business, 3LPM, 30 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 7207930999

★రెడ్డి: 27Yrs, 5'11", CNA, Central 25LPA, 8 Crores Property, వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి రెండవ పెళ్ళి: 33Yrs, 5'10", B.Tech, MS, SWE, USA, 100 KPA, 15 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9246960888

వరుడు కావలెను

★రెడ్డి డాక్టర్: 28Yrs, 5'4", MBBS, PG, Doctor, Well Settled వధువుకు తగిన డాక్టర్ వరుడు కావలెను. 9246960888

★రెడ్డి: 27Yrs, 5'5", B.Tech, MS, SWE, USA, 80KPA, 5 Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★రెడ్డి: 28Yrs, 5'7", MS, SWE, USA, 85KPA, 2Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★రెడ్డి: 24Yrs, 5'4", B.Tech, MS, SWE, USA, 80KPA, 2Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★రెడ్డి: 26Yrs, 5'2", MS, SWE , USA, 85KPA, 2 CRORES PROPERTY అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★రెడ్డి: 30Yrs, 5'3", B.Tech, PG, Govt Employ, 25,000/-PM వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★రెడ్డి: 26Yrs, 5'6", B.Tech, SWE, 3 Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★రెడ్డి: 28Yrs, 5'4", B.Com, MSC, Private Job, 25,000/-PM వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★రెడ్డి: 31Yrs, 5'3", MD, Asst Professor, Hyd, 1.5LPM, వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★రెడ్డి రెండవ పెళ్ళి: 31Yrs, 5'7", BSC, HR, 50,000/-PM వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

వధువు కావలెను

★రెడ్డి: 31/ 6'0"/ BE/ 8LP/A/ 5 Cr * 24/ 5'11"/ BE/ BITS/ 10LP/ A/ 3 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 33/ 5'9"/ B.Sc/ MS/ Australia/ 80K/ 8 Cr * 28/5'11"/ BE/ MS/USA/H1/100K/ 20 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 32/ 5'8"/ BE/ Own Industry/ 80LP/A/200 Cr * 38/ 5'9"/ B.Com/ MBA/ 6LP/A/6 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 31/ 6'0"/ BE/ H1/ USA/120K/ 15 Cr * 26/ 5'8"/ BE/ MS/USA/ Own Business/Hyd/ 100 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 28/ 5'9"/ BE/ MBA/ USA/ Hyd/ Own Company/ Rich Family/ 26/ 5'10/ BE/ MBA/ 18LP/A / 50 Cr సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 32/ 5'11"/ BE/ MBA/ USA/ 180K/ H1/ 5 Cr. * 29/ 6'0"/ BE/ USA/ Citizen/ 100K/ 10 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 28/ 5'6"/ BE/ 5LP/A/ 10 Cr. * 31/ 5'7"/ BE/ Govt Job/ 8LP/A/ 12 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 31/ 5'11"/ MD/ Paediatrics/ 25 Cr * 33/ 5'8"/ MBBS/ 12L P/A/ 30 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 28/ 5'8"/ Residency Doctor/ USA/ 5 Cr * 28/ 5'8"/ MD/ Gen. Med/ 8 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి రెండవ పెళ్ళి: 35/ 5'11"/ BE/ MS/ UK/ 20L P/A/ Hyd/ 10 Cr * 33/ 5'10"/ MBBS/ 8L P/A/ 2 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

వరుడు కావలెను

★రెడ్డి: 25/ 5'4"/ BE/ MS/ USA/ H1/ 160K Full time/ 1 Cr * 28/ 5'5"/ BE/IIT/ MBA/ USA/ 100K/ 2 Cr సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 26/ 5'4"/ BE/ MS/ USA/ H1/ 100K/ 8 Cr * 27/ 5'4"/ BE/ MS/ H1/ USA/ 60K/ 5 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 26/ 5'4"/ BE/ MS/ Germany/ 2 Cr * 28/ 5'3"/ BE/ MS/ USA/ H1/ 100K/ 1 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 28/ 5'7"/ BE/ MS/ USA/ 90 K/ 2 Cr * 28/ 5'5"/ BE/ IIT/ MS/ USA/ 180K/ H1/ 15 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 25/ 5'4"/ B.Com/ CA/ 10LP/A / 5Cr. * 27/ 5'3"/ BE/ MBA/ IIM/ 14L P/A/ 3 Cr సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.


★రెడ్డి: 27/ 5'2"/ BE/ IIT/ Civils Selected/ 2 Cr * 25/ 5'2"/ BE/ 10LP/A/ 50 L, సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 23/ 5'5"/ BE/ MS/ USA/ 15 Cr * 25/ 5'3"/ MBA/ 8LP/A/ 25L, సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 25/ 5'3"/ BE/ Civils Prepared/ 5 Cr * 28/ 5'5"/ BE/ 12LP/A/ 2 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి: 29/ 5'5"/ MS/ Gynacology/ 2 Cr * 23/ 5'2"/ MBBS/ Rich Family/ Only One Daughter సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★రెడ్డి రెండవ పెళ్ళి: 25/ 5'4"/ BE/ 3Cr * 32/ 5'2"/ BE/ 1 Cr. సం|| కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.



కళ్యాణ వేదికలు


★T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D. Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

★శ్రీశ్రీశ్రీ కొమురవెల్లి మల్లన్న వివాహ వేదిక: ప్రత్యేకముగా యాదవులకు, కురుమలకు, లేట్, 2వ & ఇతర కులాలవారికి సంబంధాలు చూడబడును. Hyd. 9701552985, Whats App: 7680857955

★ లక్ష్మీనరసింహా గౌడ్స్ మ్యారేజ్ బ్యూరో: 1వ, 2వ సంబంధాలు గౌడ్స్‌కి మాత్రమే చూడబడును. B.B.R. Hospital ప్రక్కన, బాలానగర్, హైదరాబాద్. Ph: 9603676103

★ పద్మశాలి కులబాంధవులకు శుభవార్త! గత కొన్ని దశాబ్దాలుగా నామ మాత్రపు ఫీజుతో సేవలందిస్తున్న వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు వారి ఆధ్వర్యములో పద్మశాలి పరిణయ పరిచయ వేదికను తేది: 17-02-2019 ఆదివారం రోజున 1 PM నుండి 5 PM వరకు నిర్వహిస్తున్నాము. సంప్ర: పద్మశాలి భవన్, నారాయణగూడ, హైదరాబాద్. ఫోన్ నెం. 040-24765557/8/9

★SCమాల మాదిగ వివాహ సంబంధాలకై ఫోటో మరియు వివరాలను7981782162 నంబర్‌కు వాట్సాప్ పంపగలరు. వివరాలకు సంప్రదించండి. "హిమశ్రీ మ్యారేజెస్" రామ్‌నగర్ క్రాస్ రోడ్, ముషీరాబాద్, హైదరాబాద్. 7981782162



వధువు కావలెను

★మేరు:29/5'6"/టైలర్/15,000/- PM, Hyderabad, వేములవాడలో సొంత ఇల్లు కలిగిన అబ్బాయికి అమ్మాయి కావలెను. సంప్రదించండి: 9010150541

★ఆర్య, వైశ్య, డైవర్స్ 41 Yrs, B.Com., 5'6", బిజినెస్ నెలసరి ఆదాయం 1 లక్ష, ఫిట్‌నెస్ గల వరునికి Any Forward Caste దైవ గుణాలు కలిగిన అందమైన వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర:8341742398

★లింగాయత్ LM-7-2-78, 5'5" SWE Senior Product Support Specialist Eurofins IT Solution Pvt.Ltd, Banglore, 11 Lakhs PA Smart అబ్బాయికి తగిన వధువు కావలెను. WS No. 09739320488 WS Mother: 9573155582

★మాదిగ: 28Yrs, 5'8", B.Tech, C.Govt. Postal Dept. in Hyd, 50,000/-PM వెల్ సెటిల్డ్ అయిన వరుడికి వధువు కావలెను. ఫోన్: 8008050350

★మాదిగ: 30Yrs, 5'10", B.Tech, C.Govt. Asst.Manager in SBI 60,000/-PM వెల్ సెటిల్డ్ అయిన వరుడికి వధువు కావలెను. ఫోన్: 8142220475

★కాపు: 36Yrs, 5'8", B.Tech, Own Business Monthly Income, 1 lakh వెల్ సెటిల్డ్ అయిన వరుడికి వధువు కావలెను. (రెండవ సంబంధం అయినా ఓకె)ఫోన్: 8008050350



వరుడు కావలెను

★రెడ్డి:33, విడో మరియు రెడ్డి 55, విడో Govt. Employee వధువులకు రెడ్డి వరులు కావలెను. ST/ 31 వధువుకు కులపట్టింపులేని వరుడు కావలెను. పెన్షనర్స్ కూడా OK. 9603309135/7981322231

★CNB/కమ్మ, విడో, 55 సం.లు, 5'5" ఎత్తు మంచి తెలుపు, స్వంత ఇల్లు, BA మంచి వధువుకు స్థిరపడిన వరుడు కావలెను. వెరీ అర్జెంటు ఫోన్: 9505530124

★మాదిగ: 26Yrs, 5'4", MBA, HR SWE in Hyd (HSBC) 50,000/- PM వెల్ సెటిల్డ్ అయిన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 8142220475

★కాపు: 28Yrs, 5'4", B.Tech, Own SWE Company, Monthly Income 2 Lakhs వెల్ సెటిల్డ్ అయిన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 8008050350

గమనిక: "కళ్యాణమస్తు" ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటన దారులకు సంబంధించిన హామీలకు పత్రిక బాధ్యత వహించదు. ప్రకటనల అన్ని విషయాలలో వధూ వరులు, పెండ్లి పెద్దలే నిర్ణయాలు తీసుకోవాలి. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

కళ్యాణమస్తు
8-2-603/1/7, 8, 9, Krishnapuram, Road. No.10 Banjara Hills, Hyderabad - 500034.
80966 77819

వధువు కావలెను

★రెడ్డి: 30Y/ 5'9"/ MS-USA/ SWE-130K/ 10Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 27Y/ 5'11"/ MS-USA/ SWE/135K/ 15Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 28Y/ 5'9"/ B.Tech/ SWE-Hyd./10Lac's P/A 10Cr ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 5'10"/ B.Tech MS-USA/ SWE - Hyd 16Lac's P/A/ 10Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 6"/ MBBS, MS-Orthopedics Doctor 1Lac P/M 7Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★Goldsmith: 30Y/ 5'7"/ MBBS PG Emargency Medicine Doctor 90,000/- P/M 2Cr ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు: 29Y/ 5,9"/ B.Tech, SWE-Bangalore 90,000/- P/M, 5Cr ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు: 29Y/ 5,11"/ B.Tech, SWE-EMP 80,000/- P/M 7Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★పద్మశాలి: 30Y/ 5,9"/ B.Tech, SWE-EMP 70,000/- P/M 3Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★ముస్లిం: 29Y/ 5,8"/ B.Tech, PvtJob 50,000/- P/M 7Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రజక: 31Y/ 5,7"/ B.Tech, Govt Emp 40,000/- P/M 2Cr ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★వైశ్య: 30Y/ 5,8"/ M.Pham Pvt Job 75,000/- P/M 4Cr ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★ముదిరాజ్: 28Y/ 5,9"/B.Tech SWE-Emp Hyd 60,000/- P/M 2Cr ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★గౌడ్: 30Y/ 5,10"/ B.Tech SWE-Hyd 50,000/- P/M 2Cr ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★SC-Madiga: 27Y/ 5,8"/ 10th Class Govt Job 30,000/- P/M Hyd Own House గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★బ్రాహ్మణ్: 28Y/ 5,9"/ B.Tech SWE-Emp 78,000/- P/M గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవపెళ్ళి: 32Y/ 5,11"/ B.Tech SWE - Bangaloare 5 Lac's P/M 6Cr ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవపెళ్ళి: 31Y/ 5,8"/ B.Tech SWE - USA 130K 7Cr ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి లేట్ మ్యారేజ్: 33Y/ 5,10"/ B.Tech SWE - Emp 80,000/- 50Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి లేట్ మ్యారేజ్: 37Y/ 5,10"/ MBBS-MBA SWE - Emp 30 Lac'P/A 50Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

వరుడు కావలెను

★రెడ్డి: 25Y/ 5'7"/MS-USA/ SWE-USA/ 90K/ 10 Crs ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 24Y/ 5'5"/MS-USA/ SWE-USA/ 100K/ 5 Crs ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 22Y/ 5'7"/B.Tech NIT/ SWE, 10Lac P/A 8Crs ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 25Y/ 5'4"/B.Tech/SWE-Hyd/ 60,000/- P/M 2Crs ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 27Y/ 5'6"/M.Tech/SWE-Hyd/ 14Lac's P/A/ 2Crs ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 27Y/ 5'4"/MBBS-PG. Radialogy Doctor 90,000/- P/M 3Crs ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 32Y/ 5'3"/MBBS-MD(Paediatrics)/ Doctor 1Lak P/M 3Crs ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★బెస్త: 27Y/ 5'4"/MBBS MD.Desmatalogy Doctor 70,000/- P/M 60Lac's ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు: 25Y/ 5'4"/B.Tech SWE-Hyd, 40,000/- P/M 2Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు: 22Y/ 5'4"/B.Tech SWE-Hyd, 35,000/- P/M 50Lac's ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★లేట్ మ్యారేజ్ Only BC : 35Y/ 5'6"/MBA SWE 80,000/- P/M 2Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★పద్మశాలి : 29Y/ 5'4"/B.Tech SWE-Hyd, 30,000/- P/M 1Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★ముస్లిం : 26Y/ 5'2"/MBA -PGDBM Pvt-Job 25,000/- P/M ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★SC-Mala : 28Y/ 5'3"/MA English Pvt Job 30,000/- P/M 1Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★SC-Madiga : 25Y/ 5'5"/MBA SWE-Hyd 30,000/- P/M 50Lac's ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★పద్మశాలి రెండవ పెళ్ళి: 32Y/ 5'6"/MS -USA SWE-Hyd 90,000/- P/M 2Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్ళి : 28Y/ 5'4"/B.Tech SWE-Emp 45,000/- P/M 1Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్ళి : 30Y/ 5'3"/M.Com Pvt Job 30,000/- P/M 2Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★గౌడ్ రెండవ పెళ్ళి : 30Y/ 5'5"/Graduation Pvt Emp 30,000/- P/M, 50Lac's ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★పద్మశాలి రెండవ పెళ్ళి : 30Y/ 5'3"/B.Tech SWE- 60,000/- P/M ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

వధువు కావలెను

★రెడ్డి: 29Yrs, 6:Ft; B.Tech, SWE, USA: 130KP.A 5CR Property గల వరుడికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 30Yrs, 5,9" MS SWE, USA: 140 KP.A 20 Cr Property, H1B; గల వరుడికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 28Yrs, 5,7" MS SWE, USA: 110K; 6Cr, H1B గల వరుడికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 29Yrs, 5,11" MS SWE, USA: 100K; 3Cr, H1B Fair గల వరుడికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: MBBS, MS, Neurologist, 28Yrs, 5'8" 10Cr Property, Fair, గల వరుడికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 27Yrs, 5,8" B.Tech, MBA, MANAGER, 80K, 5Cr, Fair, గల వరుడికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 53Yrs, 5,9" MA, MANAGER, 50K, 4Cr, గల వరుడికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 30Yrs, 6,00F, Fair, Business, PG, 8 CR, గల వరుడికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: Govt Job: LDC, 35Yrs, 5'5", Fair, 50K గల వరుడికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: MBBS, డాక్టర్: 32 Yrs Fair 5,6" 5Cr, గల వరుడికి తగిన వధువు కావలెను. 7396891999

వరుడు కావలెను

★రెడ్డి: 2nd Marriage: 31Yrs, 5'5", Fair, 100K, Chemist, USA: గల వధువుకి తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: H1B, Software(SWE), USA, MS, 24, 5'2", Fair, 100K, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: SWE, USA, MS, 28Yrs, 5'4" Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: MCA, 30Yrs, 5'5" Fair, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: Govt Job: 2nd Marriage: 33Yrs, 5'2", Fair, 65,000 PM, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: Degree: 26Yrs, 5'3" Fair, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: Govt Job, MCR: 30Yrs 5'4" Fair, 43000 PM, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: SWE, B.Tech, 23yrs, 100 Cr Property, 5'3", fair: 30K గల వధువుకి తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: SWE, M.Tech, 26yrs, 5'7", Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి, డాక్టర్: MBBS, 28yrs, 5'5" Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 9398618816

వధువు కావలెను

★బ్రాహ్మణ్స్: 32Yrs, 6'1", B.Tech, MS, Asst Manager , 1 LPM గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★కాపు: 31Yrs, 5'11", MBA, Senior Finance Executive, 5.4LPA గల వరునికి తగిన వధువు కావలెను. 924696088

★మున్నూరుకాపు:30Yrs, 5'8", B.Com, Business, 30,000PM గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★పద్మశాలి: 32Yrs, 5'6", B.Tech, (IT), Sr. Engineer, 12LPA గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999

★గౌడ్స్: 30Yrs, 5'7", B.A, Business, 12LPA గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★ముదిరాజ్: 27Yrs, 5'10", B.Tech, Govt Job, 28,000PM గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★విశ్వబ్రాహ్మణ్: 28Yrs, 5'9", B.Tech, SWE, 65,000PM గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★గంగపుత్ర: 28Yrs, 5'7", Ph.D, Govt Job, 60,000PM గల వరునికి తగిన వధువు కావలెను. 720793099

★మాల హిందూ: 27Yrs, 5'5", B.Tech, SWE, 50,000/-PM గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★మాదిగ హిందూ: 25Yrs, 5'8", B.Tech, Senior Assistant Process Associate, 2.75LPA గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888

వరుడు కావలెను

★కమ్మ: 26Yrs, 5'5", B.Tech, S/W/E, 8.4LPA వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★మున్నూరుకాపు: 23Yrs, 5'6", B.Tech, Interior Designer వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★పద్మశాలి: 30Yrs, 5'2", B.Tech, SWE, 10 LPA వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★యాదవ: 31Yrs, 5'5", M.Tech, SWE, 8 LPA వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★గౌడ్స్: 26Yrs, 5'6", B.Tech, Sr. Engineer, Bangalore, 12LPA వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★ముదిరాజ్: 29Yrs, 5'5", MBA, SWE, 6.3PA వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★నాయీబ్రాహ్మణ్: 25Yrs, 5'1", B.Tech, SWE 35,000PM వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★హిందూ మాల: 32Yrs, 5'6", MSC, Ph.D, Pursuing, Govt Lecturer, 60,000 PM వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★హిందూ మాదిగ: 29Yrs, 5'6", MBA, HR, Central Govt Employ, 40,000PM వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★మున్నూరుకాపు రెండవ పెళ్లి: 34 Yrs, 5'3", MBA, M.Tech, Teach Teaching, 20,000PM వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

వధువు కావలెను

★Reddy/MBA/Builder/ Bangalore/ V.Smart boy/ only Son/ 50 Cr.Prop/ 29/6'/ Cont K.C. Reddy- Hyd. Ph:9849321309/ 9347807015

★Reddy/MBBS/ Res-Doc-USA/ Fellowship/ Haematology/ 31/6' * Onchology/ 31/ 5'8" * Surgeon/ 29/6'/ 50 Cr * Cont K.C. Reddy/ Hyd. Ph:9849321309.

★Reddy/MBA/ Good Business/ 27/ 5'11"/ V. Smart/ 350 Cr * MS/ 28/ 6'/ 200 Cr/ Hyd. * 29/6' 300 Cr * 30/6'/ 200 Cr * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/B.Tech/MS/ 29/ 5'10"/ 100 Cr * MS/ 30/ 5'8"/ 100 Cr * MBA/ 31/ 5'11"/ 350 Cr/ Hyd * 25/ 5'10"/ 100 Cr * 29/ 6'/ 50 Cr * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ B.Tech/ H1/ USA/ 230K/ Microsoft/ 29/ 5'8" *MS/ 28/5'11"/ 20Cr *30/5'11"/ 200K *28/5'10"/ 140K/ * Cont: K.C. Reddy - Hyd. Ph:9849321309.

★Reddy/ Divorcee/ B.Tech/MS/ Business/ Hyd/ Royal family/ 33/6'/ V.Smart/ 100 Cr +(Prop) Hyd *Cont K.C. Reddy-Hyd. Ph: 9849321309

★Reddy/ MBA/ V. Smart Boy/ Business/ 27/5'11"/ 350 Cr/ Hyd * MS/ 27'6"/ 200 Cr * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ B.Tech/ MBA/ 25/ 5'10"/ 100 Cr - Only Son * 28/ 6'/ 50 Cr/ Only Son * 29/ 5'11"/ Only Son/ 100 Cr * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309.

★Reddy/ B.Tech/ MS/ H1/ USA/ V. Smart 26/6'/ 120K/ 30 Cr * B.Tech/ Business/ 28/ 6'/ 300 Cr * 29/ 5'11"/ 200 Cr * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ Business/ B.Tech/ MS/ 27/ 5'9"/ 75 Cr * 31/ 5'9"/ 200 Cr * 26/ 5'6"/ 50 Cr * 28/ 5'9"/ 100 Cr * 29/ 6'/ 200 Cr * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ Business/ B.Tech/ 31/ 5'10"/ 150 Cr * 30/ 5'10/ 300 Cr * 33/ 5'10/ 200 Cr/ MBA * MBA/ 40/ 6'/ 100 Cr * Cont K.C. Reddy-B.Hills-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ BE(BITS)/ * VIT/ NIT * 28/ 5'10/ 40L/Yr * 28/ 5'11"/ USA/ 120K * 28/ 5'8"/ Bang/ 30 Cr * 29/ 5'11"/ 31L/Yr * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ B.Tech/ VIT/ MBA/ USA/ 200K/ 30/ 5'11"/ H1/ USA * 30/ 5'9"/ 26L/ Yr * 28/ 5'8" * B.Tech/ Pilot/ 34/ 5'11"/ 3L/M * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ MBBS/ PG * 29/ 5'7"/ 50 Cr * MS/ Sur/ 28/ 5'11" * GM/ 29/ 5'7" * Ortho/ 29/6'/ 75 Cr * Ort/ 26/ 5'10" * Rad/ 28/ 5'8" * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309.

★Reddy/ MBBS/ PG/ Sur/ 25/ 5'8" * GM/ 30/ 5'11"/ 25 Cr * Opt/ 31/ 5'10" * Pad/ 30/ 5'9" * GM/ 29/ 5'11 * Anes/ 29/ 5'10" * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ B.Tech/ MS/ H1/ USA/ * 28/ 5'11"/ 120K * 28/ 5'9"/ 120K * 27/ 5'11"/ 120K * 28/ 5'7"/ 50 Cr * 28/ 5'9"/ 90K/ 10 Cr * 29/ 6'/ 125K/ 30 Cr * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ B.S/ USA/ CITIZEN * 28/ 5'11"/ 20 Cr * 30/ 5'11"/ 100K * Doctor/ 28/ 6'/ 50 Cr/ Surgeon * 44/ 6'/ Doc * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ Divorcee/ Aus/ CITIZEN/ 37/ 5'7"/ 25 Cr (Prop) Hyd/ 92K/ B.Tech/ MS * Cont K.C. Reddy-B.Hills-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ Divorcee/ India * M.Sc/ 35/ 5'11"/ 200 Cr * 29/ 5'10"/ 40 Cr * USA/ Doc/ 36/ 5'8" * MBBS/ MD/ 30/ 5'9"/ DM/ 15 Cr * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309.

★Reddy/ B.Tech/ MS/ Now Business/ 29/ 5'9"/ 300 Cr * M.Sc/ Navy/ Lieutenant/ 27/ 5'11" * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

వరుడు కావలెను

★Reddy/USA/CITIZEN/MBBS/RES.DOC 31/5'6" (surgery) *28/5'5" *27/5'7"/50Cr *27/5'4"/50 Cr. Cont: K.C. Reddy-Hyd. Ph:9849321309/9347807015

★Reddy/M.Sc (Food Technology) 26/5'5"/12Cr. Cont: K.C.Reddy-Mar-Bureau-Road No.3, B.hills-Hyd. Ph:9849321309/ 9347807015

★Reddy/ B.Tech/MS/USA/ H1/ Beautiful/ 130K/ 30Cr(Share) Prop- Hyd *Cont K.C. Reddy -B.hills - Hyd. Ph:9849321309/ 9347807015

★Reddy/B.Tech/MBA/28/5'3"/ Father Very Big (Noted) Builder, Hyderabad Huge Prop. *Cont:K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/MBBS/MS/(Gynec) *28/5'5"*26/5'5"*29/5'1"*Cont:K.C. Reddy-Road, No.3, Banjara Hills, Hyd. Ph:9849321309/9347807015.

★Reddy/(Divorcee)/B.Tech/31/5'2½" 10Cr*26/5'3"/10Cr*32/5'6"/20Cr*35/5'3"/ 10Cr*29/5'5"/5Cr* 30/5'5"/10Cr *Cont: K.C. Reddy- Hyd. Ph:9849321309

★Reddy/ MBA/ 26/ 5'4"/ 300 Cr * 27/ 5'6"/ 100 Cr * 24/ 5'6"/ 150 Cr * 23/ 5'6" * 60 Cr * 28/ 5'3"/ 50 Cr * 28/ 5'5"/ 50 Cr * 30/ 5' 2½"/ 100 Cr *Cont K.C. Reddy - Hyd. Ph: 9849321309.

★Reddy/ MBBS/ 22/ 5'3"/40 Cr * 22/ 5'5"/ 30 Cr * MS/ 31/ 5'4"/ 50 Cr * MD/ 30/ 5'8"/ 500 Cr * Cont K.C. Reddy-Road No.3- B.Hills-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ B.Tech/ 28/ 5'3"/ 20 Cr * 28/ 5'3"/ 10 Cr * 25/ 5'6"/ 50 Cr *27/ 5'8"/ 50 Cr * 26/ 5'5"/ 50 Cr * 23/ 5'3"/ CA/ 20 Cr * 26/ 5'4"/ 10 Cr * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ B.Tech/ MS (USA) Ph.D/ 33/ 50 Cr Needs India or USA Proposals * Cont K.C. Reddy-Road No.3- B.Hills-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ MBBS/ USA Res-doc * 26/ 5'7"/ 50 Cr * 26/ 5'5"/ 50 Cr * 29/ 5'5"/ 200K/ 10 Cr * 28/ 5'6" * Cont K.C. Reddy-Road No.3- B.Hills-Hyd. Ph:9849321309.

★Reddy/ B.Tech/ MS/ H1/ USA * 24/ 5'3"/ 10 Cr * 26/ 5'7"/ 30 Cr * 28/ 5'4"/ 30 Cr * 25/ 5'4"/ 25 Cr * 26/ 5'5"/ 10 Cr * 26/ 5'3½"/ 40 Cr * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ B.Tech IIT/ BITS/ MS/ H1/ USA * 25/ 5'7" 240K * 26/ 5'6"/ 105K * 30/ 5'5"/200K * 29/ 5'3"/ 200K * 28/ 5'4" * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ B.Tech/ M.Tech/ 25/ 5'6"/ 60 Cr * 25/ 5'4"/ 20 Cr * 31/ 5'4"/ 70 Cr * 28/ 5'3"/ 10 Cr * 29/ 5'3"/ 50 Cr * 26/ 5'5"/ 10 Cr * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.

★Reddy/ B.Tech/ M.Tech/ Working/ India *24/5'5"/15Cr *26/5'6"/ 15Cr *28/5'3"/ 10Cr *28/5'5"/ 50Cr *27/5'5"/ 20Cr *Cont K.C. Reddy - Hyd. Ph: 9849321309, 9347807015

★Reddy/ B.Tech/ MBA/27/ 5'3'/ 10Cr *28/5'3"/ 20Cr *26/5'6"/ 15Cr *26/ 5' 6"/ 7Cr *Cont K.C. Reddy -Mar-Bureau- Bhills - Hyd. -Hyd. Ph: 9849321309, 9347807015

★Reddy/(IIT)/B.Tech/ MS/H1/ USA *BITS) 25/5'3'/ 240Cr *26/5'6"/ 110K *30/5'5"/ 200K *26/ 5' 2"/ 145K *29/5'4"/200K *Cont K.C. Reddy -Hyd. Ph: 9849321309

★Reddy/ B.Tech/ MBA/ Most beautiful/ 26/5'5"/ 50Cr (her share) (Prop) *Cont : K.C. Reddy -Mar- Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015.

★Reddy/ Rich/ Beautiful/ B.Tech/ 24/ 5'3"/ 50Cr *26/ 5'3½/ 40Cr *30/5'2½/ 100Cr *27/ 5'3"/ 40Cr *28/5'6"/ 100Cr *Cont : K.C. Reddy -Hyd. Ph: 9849321309/ 9347807015.

★Reddy/ B.Tech/ MS/ H1/ USA/ 26/5'3"/ 50Cr *26/5'7"/ 30Cr *26/5'3"/ 40Cr *Cont : K.C. Reddy -Mar-Bureau-B.Hills-Hyd. Ph: 9849321309/ 9347807015.

ఈ ఏడాది బాగుంటుంది

■ దేశీయ ఐటీ రంగంపై గుర్నాని ఆశాభావం

దావోస్, జనవరి 26: బ్రెగ్జిట్ (యూరో జోన్ నుంచి బ్రిటన్ వైదొలుగడం) వంటి ఎన్నో అంతర్జాతీయ ప్రతికూలతలు ప్రస్తుతం భారతీయ ఐటీ రంగాన్ని ఇబ్బందిపెడుతున్నాయని టెక్ మహీంద్రా ఎండీ, సీఈవో సీపీ గుర్నాని అన్నారు. అయినప్పటికీ గ్లోబలైజేషన్ 4.0, 5జీ టెక్నాలజీలు ఈ ఏడాది ఐటీ పరిశ్రమ వృద్ధికి దోహదపడగలవన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కరెన్సీ సమస్యలూ వేధిస్తున్నాయన్న ఆయన డిజిటల్ రంగంలో పెట్టుబడుల నుంచి దేశీయ ఐటీ రంగానికి లాభమే చేకూరనుందని అంచనా వేశారు. శనివారం ఇక్కడ పీటీఐతో మాట్లాడుతూ 'అనిశ్చితి, అమెరికా షట్‌డౌన్ చుట్టూ అలుముకున్న గందరగోళం, బ్రెగ్జిట్.. ఐటీ పరిశ్రమకు ప్రధాన సమస్యలు. అయినప్పటికీ ఐటీ రంగంలో వృద్ధికున్న అవకాశాలు తక్కువేం కాదు. గ్లోబలైజేషన్ 4.0.. టెక్నాలజీ రంగాన్ని పరుగులు పెట్టించనుంది' అన్నారు. టెక్నాలజీ అభివృద్ధితో ఎన్నో అపరిష్కృత సమస్యలు దూరమవుతాయన్నారు.

చోక్సీ, మెహతాల కోసం..

వెస్టిండీస్‌లో వేట

కరేబియన్ దీవులకు సీబీఐ, ఈడీ?

ఎయిర్ ఇండియా ప్రత్యేక విమానంలో వెళ్లనున్న అధికారులు




న్యూఢిల్లీ, జనవరి 26: వేలాది కోట్ల రూపాయల బ్యాంక్ రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన కార్పొరేట్ మోసగాళ్ల భరతం పట్టే దిశగా అడుగులు వేస్తున్నాయి కేంద్ర దర్యాప్తు సంస్థలు. ఇందులో భాగంగానే రత్నాల వ్యాపారి మెహుల్ చోక్సీని, వజ్రాల వర్తకుడు జతిన్ మెహతాలను తిరిగి భారత్‌కు ఎలాగైనా తీసుకురావాలని సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కృషి చేస్తున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) రూ.14,000 కోట్ల కుంభకోణంలో గీతాంజలి జెమ్స్ అధినేత మెహుల్ చోక్సీ ప్రధాన నిందితుల్లో ఒకరిగా ఉన్న విషయం తెలిసిందే. దేశీయ బ్యాంకింగ్ చరిత్రలోనే అతిపెద్దదిగా చెప్పుకోబడుతున్న పీఎన్‌బీ స్కాంలో చోక్సీ మేనల్లుడు, వజ్రాల వ్యాపార సంస్థ ఫైర్‌స్టార్ డైమండ్ అధిపతి నీరవ్ మోదీ కూడా ప్రధాన నిందితుడేనన్న సంగతీ విదితమే. ఇక విన్సమ్ డైమండ్స్ అండ్ జ్యూయెలరీ యజమాని జతిన్ మెహతా కూడా బ్యాంకులకు రూ.7,000 కోట్లు ఎగవేసి విదేశాలకు పారిపోయాడు. బాధిత బ్యాంకుల్లో పీఎన్‌బీ కూడా ఉండగా, దీనికే అత్యధికంగా రూ.1,700 కోట్లకుపైగా నష్టం వాటిల్లింది. ఈ క్రమంలో చోక్సీ, మెహతాలు ప్రస్తుతం వెస్టిండీస్‌లో ఉన్నారు. దీంతో వీరిని భారత్‌కు రప్పించేందుకు సీబీఐ, ఈడీ అధికారులు ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ప్రత్యేక విమానంలో కరేబియన్ దీవులకు వెళ్లనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలు ధ్రువీకరించాయి.

ఆర్థిక నేరగాళ్లకు అడ్డాలు

వెస్టిండీస్‌సహా కరేబియన్ దీవుల్లోని చాలా దేశాలు ఆర్థిక నేరగాళ్లకు అడ్డాగా మారుతున్నాయి. పెట్టుబడులు, ఇతరత్రా ఆర్థిక లావాదేవీలకు ఏకంగా తమ దేశ పౌరసత్వాన్నే ఇచ్చేస్తున్నాయి. ఇది భారతీయ కార్పొరేట్ మోసగాళ్లకు కలిసొస్తుండగా, సెయింట్ కిట్స్-నెవీస్ పౌరసత్వాన్ని మెహెతా, ఆంటిగ్వా-బార్బుడా పౌరసత్వాన్ని చోక్సీ పొందారు. ఇక్కడి ప్రభుత్వాలు జారీ చేసిన పాస్‌పోర్టులపై వీరు ప్రపంచంలోని 132 దేశాలకు ప్రయాణం కూడా చేస్తుండటం గమనార్హం. ఈ క్రమంలోనే కరేబియన్ దీవులకు సీబీఐ, ఈడీలు పయనమవుతుండగా, తమ ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యం చోక్సీ, నీరవ్‌లేనని, అయితే నీరవ్ ఈ దీవుల్లో ఉన్నాడా? లేడా? అన్నదానిపై స్పష్టత లేదన్న ఓ అధికారి.. ఐరోపా దేశాల్లో ఉన్నాడన్న అనుమానాలపై పనిలోపనిగా తిరుగు ప్రయాణంలో నీరవ్ కోసం ఆయా దేశాల్లో గాలింపులు చేపడుతామన్నారు.

ఇదే అసలు సమస్య

కరేబియన్ దీవుల్లోని చిన్నచిన్న దేశాలతో భారత్‌కున్న సంబంధాలు చాలాచాలా తక్కువ. ముఖ్యంగా నేరగాళ్ల అప్పగింత ఒప్పందాలు లేవు. దీంతో భారత్‌లో ఆర్థిక మోసాలకు తెగబడుతున్నవారికి కరేబియన్ దేశాలు స్వర్గధామాలుగా తయారయ్యాయి. గ్రెనెడా, సెయింట్ లూసియా, డొమినికా దేశాలు తమ దేశాల్లో స్వల్ప పెట్టుబడులు పెడితేచాలు పౌరసత్వాన్ని కట్టబెట్టేస్తున్నాయి. ముఖ్యంగా డొమినికా, సెయింట్ లూసియాలు కేవలం లక్ష డాలర్ల (భారత కరెన్సీలో రూ.71 లక్షలు) పెట్టుబడులకే భారతీయులకు తమ దేశ పౌరసత్వాన్ని అందిస్తున్నాయి. గ్రెనెడా 2 లక్షల డాలర్లకు ఇస్తున్నది. ఒకవేళ తమ జీవిత భాగస్వాములకూ పౌరసత్వం ఆధారిత పాస్‌పోర్టులు కావాలనుకుంటే సెయింట్ లూసియాలో 1.65 లక్షల డాలర్లు, డొమినికాలో 1.75 లక్షల డాలర్ల పెట్టుబడులు పెడుతున్నారు. వేల కోట్ల రూపాయల మోసాలకు పాల్పడినవారికి ఈ పెట్టుబడులు అతిస్వల్పం కావడంతో అంతా కుటుంబాలతోసహా తప్పించుకుంటున్నారు. చివరకు ఇంటర్‌పోల్‌సహా అంతర్జాతీయ దర్యాప్తు సంస్థలను భారత అధికారులు ఆశ్రయించిన ఫలితం శూన్యం.

అనాథ విద్యార్థులకు ట్రూజెట్ గగనవిహారం



హైదరాబాద్, జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా 30 మంది అనాథ పిల్లలకు ట్రూజెట్ విమాన యానాన్ని ఉచితంగా అందించింది. హైదరాబాద్‌కు చెందిన ఆశ్రిత రెయిన్‌బో ఫౌండేషన్, కేర్ అండ్ లవ్ స్వచ్ఛంధ సంస్థల సహకారంతో అనాథ విద్యార్థులను శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి కడపకు తీసుకువెళ్లినట్టు ట్రూజెట్ ఒక ప్రకటనలో తెలిపింది. కడప జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను చూపించడంతోపాటు వారికి వసతి, భోజన సౌకర్యాలను కల్పించినట్టు చెప్పింది. తిరిగి ఆదివారం ఉదయం వారిని కడప నుంచి హైదరాబాద్‌కు తీసుకురానున్నట్టు వెల్లడించింది. వింగ్స్ ఆఫ్ హోప్ కార్యక్రమం కింద గత ఏడాదిగా పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్టు వివరించింది. గతంలోనూ రెండుసార్లు 80 మంది అనాథ విద్యార్థులను హంపి, సేలంలకు ఉచితంగా తీసుకువెళ్లిన ట్రూజెట్.. కేరళ వరదల్లో చిక్కుకున్నవారిని త్రివేండ్రం నుంచి చెన్నైకి ఉచితంగా రవాణా చేయడమేగాక, బాధితులకు పునరావాస సామాగ్రిని కూడా అందజేసింది.

13 నుంచి నాసిక్, ఇండోర్‌లకు విమాన సర్వీసులు

వచ్చే నెల 13న అహ్మదాబాద్ నుంచి నాసిక్, ఇండోర్‌లకు సర్వీసులను ప్రారంభిస్తున్నట్టు ట్రూజెట్ వెల్లడించింది. ప్రస్తుతం 5 విమానాలతో 17 మార్గాల్లో సేవలను అందిస్తున్నామని, త్వరలో మరో ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా కేంద్రం కొత్తగా కేటాయించిన రూట్లలో విమాన సేవలను అందించనున్నట్టు చెప్పింది. ఉడాన్ స్కీమ్ కింద ఔరంగాబాద్‌కు విమాన సర్వీసును నిర్వహిస్తున్న ఏకైక సంస్థ ట్రూజెటే కావడం విశేషం.

ఐదు శాతానికి తేవాలి

■ నిర్మాణ సామాగ్రిపై అధిక జీఎస్టీ
■ అపర్ణా ఎంటర్‌ప్రైజెస్ ఎండీ అశ్విన్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 26: సహేతుకంగా లేని వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్లను ఈసారి కేంద్ర బడ్జెట్‌లో సవరించాలని అపర్ణా ఎంటర్‌ప్రైజెస్ ఎండీ అశ్విన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. సిమెంటుపై 28 శాతం జీఎస్టీని విధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిర్మాణ రంగ సామగ్రిని ఐదు శాతం జీఎస్టీలోకి తెచ్చే ప్రక్రియపై కూలంకషంగా చర్చించి నిర్ణయం తీసుకోవడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ బృందమిచ్చే సిఫార్సుల ఆధారంగా నిర్మాణ రంగం భవితవ్యం ఆధారపడుతుందన్న ఆయన నిర్మాణ సామగ్రిపై జీఎస్టీని ఐదు శాతానికి తెస్తే.. దేశీయ నిర్మాణ రంగంలో నూతనోత్సాహం నెలకొంటుందన్నారు. ఇక మౌలిక సదుపాయాలపై కేంద్రం పెట్టుబడుల్ని పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుబాటు గృహాల్ని కొనేవారికి ఆదాయ పన్ను రాయితీని కల్పించాలని కూడా ఈ సందర్భంగా ఆయన కోరారు. దీని వల్ల దేశీయ నిర్మాణ రంగం కళకళలాడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రూ.177 కోట్ల జీఎస్టీ మోసం

అహ్మదాబాద్: నకిలీ బిల్లులతో ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను క్లయిమ్ చేసుకోజూసిన ఓ ఘరానా మోసగాడిని సెంట్రల్ జీఎస్టీ శాఖ శనివారం గుజరాత్‌లో అరెస్టు చేసింది. వడోదరకు చెందిన 29 ఏండ్ల ఎహ్సాస్ అలీ సయ్యిద్.. ఏకంగా 66 నకిలీ సంస్థలను సృష్టించి, వాటి పేరుతో రూ.1,210 కోట్ల ట్యాక్స్ ఇన్వాయిస్‌లను జారీ చేశాడు. ఆపై రూ.177.64 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను పొందడానికి ప్రయత్నించాడు. ఈ మేరకు సెంట్రల్ జీఎస్టీ, సెంట్రల్ ఎక్సైజ్ కమిషనరేట్ గాంధీనగర్‌లో విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నాయి. సీజీఎస్టీ చట్టం కింద అరెస్టు చేశామని, దర్యాప్తు జరుగుతున్నదని వివరించాయి. నిందితుడి వద్ద నకిలీ యజమానుల పేరుతో జీఎస్టీ రిజిస్ట్రేషన్, జీఎస్టీ ఐడెంటిటీ కార్డులు, లాగిన్ పాస్‌వర్డ్, సిమ్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు, ఆన్‌లైన్ పాస్‌వర్డులు ఉన్నాయని సెంట్రల్ జీఎస్టీ శాఖ వర్గాలు తెలిపాయి.

మానేపల్లి జుయెల్లర్స్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డు



హైదరాబాద్, జనవరి 26: తెలంగాణలో ప్రముఖ జుయెల్లరీ బ్రాండ్.. మానేపల్లి జుయెల్లర్స్‌ను సింగపూర్‌కు చెందిన ఏషియా వన్ బిజినెస్ సంస్థ 'భారత్‌లో వేగవంతంగా ఎదుగుతున్న బ్రాండ్స్-2018' పేరుతో అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డు ఇటీవల సింగపూర్‌లో జరిగిన ఏషియా గ్రేటెస్ట్ బ్రాండ్ అండ్ లీడర్స్ మీట్‌లో మానేపల్లి జుయెల్లర్స్ డైరెక్టర్లు గోపీకృష్ణ, మురళి కృష్ణలు యూఏఈ రాయబారి డాక్టర్ మొహమ్మద్ ఓమర్ అబ్దుల్లా బల్ఫాఖి, శ్రీలంక హైకమిషనర్ ఓఎల్ అమీర్ అజ్వాద్‌ల చేతుల మీదుగా అందుకున్నారు. బంగారం, వజ్రాల వ్యాపారంలో అత్యంత నమ్మకమైన సంస్థగా ఖ్యాతిగాంచిన మానేపల్లి జుయెల్లర్స్.. ఎప్పటికప్పుడు కొత్త ట్రెండ్స్‌కు అనుగుణంగా గోల్డ్, డైమండ్స్, కుందన్, స్టోన్, ఫ్యూజన్‌లలో అనేక వెరైటీ ఆభరణాలను తయారు చేయడంలో పేరుగాంచినది. భారతీయ సంప్రదాయ శైలిలో, సరికొత్త డిజైన్లలో ఆభరణాలను రూపొందించే నైపుణ్యం గల అద్భుత స్వర్ణ కళాకారులను కలిగిన ఈ సంస్థ.. వివాహాలకై వెడ్డింగ్ కలెక్షన్స్, సంపూర్ణ శ్రేణి ఆభరణాలను తమ కస్టమర్లకు అనువైన ధరలకే విక్రయిస్తున్నది.

నమస్తే తెలంగాణ
ఆట
10
[కరీంనగర్]
ఆదివారం 27 జనవరి 2019
WWW.NTNEWS.COM



ఒసాకా	ఫైనల్ సాగిందిలా	క్విటోవా
9	ఏస్‌లు	5
4	డబుల్‌ఫాల్ట్స్	4
3/14	బ్రేక్‌పాయింట్స్	3/10
0/3	నెట్‌పాయింట్స్	10/12
33	విన్నర్స్	33
33	అనవసర తప్పిదాలు	39
116	మొత్తం పాయింట్స్	112

నేడు పురుషుల ఫైనల్
నాదల్ x జొకోవిచ్

నంబర్ 1 గెలుపు

ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్ నవోమి ఒసాకా

ఫైనల్లో క్విటోవాపై విజయం • ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్‌లోకి

మహిళల ర్యాంకింగ్స్‌లో తొలిసారి నంబర్‌వన్ పీఠంపై ఆసియా టెన్నిస్ స్టార్ నవోమి ఒసాకా చేరింది..ఆస్ట్రేలియన్ ఓపెన్ విజయంతో ఘనకీర్తిని అందుకున్న జపాన్ స్టార్ టెన్నిస్ ప్రపంచంలో కొత్త చరిత్రను లిఖించింది. ఆస్ట్రేలియన్ ఓపెన్.. ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్..వరుసగా రెండుగ్రాండ్ స్లామ్స్ గెలుచుకున్న తొలి ఆసియా ప్లేయర్‌గా అరుదైన రికార్డులను అలవోకగా నెలకొల్పింది. యూఎస్ ఓపెన్‌లో సెరెనాను ఓడించిన విజయం గాలివాటం కాదని ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో పెట్రా క్విటోవాను చిత్తు చేసి నిరూపించింది. తద్వారా టెన్నిస్ ప్రపంచంలోకి దూసుకువచ్చిన సరికొత్త కిరణంగా భాసించింది..

మెల్‌బోర్న్: ఆసియా ఘనకీర్తిని చాటుతూ జపాన్ యువ టెన్నిస్ స్టార్ నవోమి ఒసాకా ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో జయకేతనం ఎగురవేసింది. గతేడాది చివరి గ్రాండ్‌స్లామ్ యూఎస్ ఓపెన్ టైటిల్ విజయం గాలివాటం కాదని నిరూపించింది. శనివారం చెక్‌రిపబ్లిక్ స్టార్ పెట్రా క్విటోవాతో జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో విజయంతో తొలిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఈ విజయంతో మహిళల విభాగంలో ప్రపంచనంబర్‌వన్‌గా నిలువడంతోపాటు పలు రికార్డులను ఒసాకా నెలకొల్పింది. 2015 తర్వాత వరుసగా రెండు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ సాధించిన సెరెనా రికార్డును సమం చేసింది. అంతేకాదు నాలుగోర్యాంక్ నుంచి ప్రపంచ నంబర్‌వన్‌కు చేరుకుని ఈ ఘనత సాధించిన తొలి ఆసియా ప్లేయర్‌గాను, తొలి జపాన్ ప్లేయర్(పురుషుల,మహిళల విభాగంలో)గా కొత్త చరిత్రను సృష్టించింది. 2 గంటల 27 నిమిషాలపాటు సాగిన ఫైనల్ సమరంలో 28 ఏండ్ల క్విటోవా (8)విజయం కోసం తుదికంటా పోరాడినా 21 ఏండ్ల ఒసాకాను నిలువరించలేకపోయింది. దీంతో కెరీర్‌లో మూడో గ్రాండ్‌స్లామ్ అందుకోవాలన్న క్విటోవా ఆశలకు గండిపడింది. 2015లో సొంతింటిలో ఆగంతకుడి కత్తిపోటుతో ప్రాణాపాయానికి గురైన అనంతరం ..మళ్లీ తొలిసారిగా గ్రాండ్‌స్లామ్ ఫైనల్ చేరిన క్విటోవా స్ఫూర్తిదాయక పోరాటంతో ఆకట్టుకుంది. తొలిసెట్‌లో గెలిచి బోణీ కొట్టినా మిగిలిన రెండుసెట్లను ఓడిపోవడంతో క్విటోవాకు పోరాటమే మిగిలింది. రాడ్‌లేవర్ ఎరీనాలో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో నాలుగోసీడ్ నవోమి ఒసాకా 7-6,(7-2),7-5,6-4స్కోరుతో ఎనిమిదోసీడ్ పెట్రాను ఓడించి తొలిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్‌గా నిలిచింది. టైటిల్‌తోపాటు ప్రపంచ నంబర్‌వన్ పీఠం బోనస్‌గా అందుకుంది.


క్విటోవా

తొలిసెట్ ఒసాకాదే

ఉత్కంఠభరిత ఫైనల్ ఆడుతున్న క్విటోవా, ఒసాకా ఇద్దరూ ముఖాముఖి తలపడడం ఇదే తొలిసారి. వేగవంతమైన క్విటోవా సర్వీసులు.. పిడుగుల్లాంటి ఒసాకా గ్రౌండ్‌స్ట్రోక్‌లతో వీరిద్దరి పోరు హోరాహోరీగా ప్రారంభమైంది. దూకుడుగా ఆడేందుకు ఇష్టపడే ఒసాకా..అద్భుతమైన నియంత్రణతో సర్వీస్ చేసే క్విటోవా ఇద్దరూ పోటాపోటీగా పాయింట్లు సాధిస్తూ పోవడంతో సెట్ స్కోరు సమంగా సాగింది. ఒక్కసెట్ కూడా ఓడిపోకుండా ఫైనల్ చేరిన క్విటోవా మాత్రం ఒసాకా వేగానికి తడబడింది. చివరి రెండు గేముల్లో కష్టపడి సర్వీస్ నిలబెట్టుకుని సెట్‌ను ట్రైబ్రేకర్‌కు తరలించింది. ఒసాకా 7-2తో ట్రైబ్రేకర్‌లో ఆధిక్యంతో తొలిసెట్ దక్కించుకుంది.

క్విటోవా జోరు..

టోర్నీలో తొలిసారిగా సెట్ కోల్పోయిన తర్వాత చెక్‌రిపబ్లిక్ అమ్మాయి క్విటోవా మళ్లీ పుంజుకుంది. రెండోసెట్ ఆరంభంలోనే బ్రేక్ పాయింట్ సాధించి 2-0తో సెట్‌ను మెరుగ్గా ఆరంభించింది. ఈ దశలో క్విటోవా డబుల్‌ఫాల్ట్‌తోపాటు అనవసర తప్పిదాలతో మళ్లీ ఒసాకా పుంజుకుంది. క్విటోవా సంధించిన డ్రాప్‌షాట్లు గురితప్పగా.. అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ఒసాకా స్కోరు సమం చేయడమే కాకుండా 5-3తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మరో పాయింట్ సాధిస్తే చాంపియన్‌షిప్ సొంతం కానుండగాఒసాకా అనవసర తప్పిదాలతో వరుసగా పాయింట్లు సాధించిన క్విటోవా వరుసగా నాలుగు పాయింట్లు సాధించింది. 12వ గేమ్‌లో ఒసాకా చేసిన డబుల్‌పాల్ట్‌తో రెండోసెట్ కైవసం చేసుకుని మ్యాచ్‌లో నిలిచింది.

ఒసాకా గెలుపు

మూడోసెట్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఆడిన ఒసాకా విజయం తనదేనన్నట్లుగా చెలరేగింది. గ్రౌండ్ నలుమూలలకూ ప్రత్యర్థిని పరిగెత్తిస్తూ మూడో గేమ్‌లో బ్యాక్‌హ్యాండ్ విన్నర్‌తో క్విటోవా సర్వీస్ బ్రేక్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అనంతరం మళ్లీ పదోగేమ్‌లో సర్వీస్ నిలబెట్టుకుని చాంపియన్‌షిప్ పాయింట్‌పై నిలబడింది. ఈదశలో ఒసాకా సంధించిన ఫోర్‌హ్యాండ్ షాట్ గురితప్పడంతో తొలి అవకాశం చేజారినా.. క్విటోవా రిటర్న్ బయటకు ఔట్‌గా వెళ్లడంతో విజయం సొంతమైంది. తొలిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ దక్కిన ఆనందంలో నవోమి ఒసాకా మోకాళ్లపై కూర్చొని ఆనందబాష్పాలు రాల్చింది.

టైటిల్‌కు అడుగు దూరంలో..




జకార్తా: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్.. ఈ సీజన్‌లో తొలి టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీస్‌లో ఎనిమిదో సీడ్ సైనా 18-21, 21-12, 21-18తో ఆరోసీడ్ బింగ్‌జియావో (చైనా)పై గెలిచి ఫైనల్లోకి ప్రవేశించింది. గతేడాది రన్నరప్‌తో సరిపెట్టుకున్న 28 ఏండ్ల హైదరాబాదీ టైటిల్ పోరులో ఐదోసీడ్ కరోలినా మారిన్ (స్పెయిన్)తో తలపడుతుంది. బింగ్‌జియావోతో జరిగిన 58 నిమిషాల పోరాటంలో సైనా కోర్టు మొత్తం పాదరసంలా కదిలింది. కండ్లు చెదిరే స్మాష్‌లతో చైనీస్‌ను అదరగొట్టింది. చెరోగేమ్ గెలిచిన తర్వాత నిర్ణయాత్మక మూడో గేమ్‌లో 6-3 ఆధిక్యంతో మొదలైన సైనా దూకుడు క్రమంగా 9-5కు చేరింది. కానీ సైనా కొట్టిన స్మాష్‌లను బలంగా రిటర్న్ చేసిన జింగ్‌బియావో 10-10, 13-13తో సమం చేసింది. ఈ దశలో సైనా కొన్ని కష్టతరమైన షాట్లు కొడుతూ ఒక్కో పాయింట్‌తో 17-16 ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ దశలో చైనీస్ కొట్టిన షటిల్ నెట్‌కు తాకడం, రెండోసారి పక్కకు పోవడంతో సైనాకు అవకాశాలు మెరుగయ్యాయి. ఇదే జోరులో హైదరాబాదీ వరుసగా రెండు మ్యాచ్ పాయింట్లను సాధించి చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది.

పున్నమి వెన్నెల్లో .. పక్కన భార్యతో



మౌంట్ మాంగనుయ్: పున్నమి వెన్నెల్లో.. అందాల భార్యతో.. చేతులో చేయి వేసి.. బీచ్ ఒడ్డున.. అలా నడుస్తూ వెళ్తుంటే..! ఎంతకూ తరగని ఇసుక తిన్నెల్లో.. మజిలీగా వచ్చే బెంచ్ మీద కూర్చొని.. కాలం తెలియకుండా కబుర్లు చెప్పుకుంటూ గడిపిన క్షణాలు..! చల్లని గాలి తీయగా పలుకరిస్తుంటే.. తీరం వెంబడి అలలు చేసే దోబుచులాటను తిలకిస్తూ... తమకు ఉండే బిజీ షెడ్యూల్‌లో దొరికిన అతి స్వల్ప సమయాన్ని ప్రస్తుతం విరుష్క జంట ఇలా ఉపయోగించుకుంటున్నారు. నేపియర్ అందాలను తిలకిస్తూ సేద తీరుతున్న తీరును విరాట్ బీసీసీఐ. టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పంచుకున్నాడు. 'భారత్‌లో అయితే అభిమానుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఇక్కడైతే మమ్మల్ని ఎవరూ గుర్తుపట్టరు. అందుకే ఇక్కడ అద్భుతంగా మా సమయాన్ని వినియోగించుకుంటున్నాం. చుట్టు సముద్ర తీరప్రాంతం, ఎక్కడికెళ్లినా మనసుకు తెలియని ఉత్సాహం ఇచ్చే పరిసరాలు. జీవితాన్ని చాలా సరళం చేస్తున్నాయి' అని విరాట్ పేర్కొన్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో టెన్నిస్ దిగ్గజం ఫెదరర్‌ను కలువడం మర్చిపోలేని అనుభూతి అని చెప్పాడు. జీవితకాలం గుర్తుండిపోయే అద్భుత క్షణాలన్నాడు.

కర్ణాటకకు ఆధిక్యం


శ్రేయాస్ గోపాల్(61★)

బెంగళూరు: కర్ణాటక, సౌరాష్ట్ర మధ్య రంజీ ట్రోఫీ సెమీఫైనల్ మ్యాచ్ రంజుగా సాగుతున్నది. ఆధిక్యం చేతులు మారుకుంటూ వస్తున్న మ్యాచ్‌లో ఆధిపత్యం చెలాయించేందుకు ఇరు జట్లు ప్రయత్నిస్తున్నాయి. 39 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్‌కు దిగిన కర్ణాటక మూడో రోజు ఆట ముగిసే సరికి 8 వికెట్లు కోల్పోయి 237 పరుగులు చేసింది. చేతిలో 2 వికెట్లు ఉన్న కర్ణాటక 276 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతున్నది. ఆదిలోనే ఓపెనర్ సమర్థ్(5), సిద్దార్థ్ (8) వికెట్లను చేజార్చుకున్న కర్ణాటకను..మయాంక్ అగర్వాల్(46), కెప్టెన్ మనీశ్ పాండే(26) గాడిలో పడేశారు. వీరిద్దరు కలిసి సౌరాష్ట్ర బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ స్కోరుబోర్డుకు పరుగులు జతచేశారు. అయితే లెఫ్టార్మ్ స్పిన్నర్ ధరేంద్రసిన్హ జడేజా (3/77) విజృంభణతో మనీశ్, మయాంక్ వెంటవెంటనే వికెట్లు సమర్పించుకున్నారు. ఆ తర్వాత క్రీజులోకొచ్చిన శ్రేయాస్ గోపాల్(61 నాటౌట్) సమయోచిత అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. ఓవైపు సహచరులు నిష్క్రమిస్తున్నా..ఆఖరి వరుస బ్యాట్స్‌మన్ అభిమన్యు మిథున్(35 నాటౌట్)తో కలిసి కీలక పరుగులు జోడించాడు. ఉనద్కట్(3/35), మన్కడ్(2/27) రాణించారు. అంతకుముందు 227/7 ఓవర్‌నైట్ స్కోరుతో మూడో రోజు ఆట కొనసాగించిన సౌరాష్ట్ర తొమ్మిది పరుగుల తేడాతో మిగిలిన మూడు వికెట్లు కోల్పోయింది.

సచిన్ 29 ఏండ్ల రికార్డు బద్దలు


రోహిత్ పౌదెల్

దుబాయ్: భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ 29 ఏండ్ల రికార్డును నేపాల్ కుర్ర క్రికెటర్ రోహిత్ పౌదెల్ బద్దలు కొట్టాడు. యూఏఈతో జరిగిన వన్డే మ్యాచ్‌లో రోహిత్ అర్ధసెంచరీతో అదరగొట్టాడు. ఇలా అతిపిన్న వయసు(16 ఏండ్ల 146 రోజులు)లో అంతర్జాతీయ క్రికెట్‌లో అర్ధసెంచరీ చేసిన రికార్డును రోహిత్ నెలకొల్పాడు. ఈ క్రమంలో 1989లో పాకిస్థాన్‌పై ఫైసలాబాద్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో సచిన్(16 ఏండ్ల 213 రోజులు) నెలకొల్పిన రికార్డును తాజాగా తుడిచిపెట్టాడు. దీంతోపాటు వన్డేల్లో శ్రీలంకపై పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిదీ(16 ఏండ్ల 217 రోజులు) పేరిట ఉన్న అర్ధసెంచరీ ఫీట్‌ను కూడా రోహిత్ అధిగమించాడు. రోహిత్ రాణింపుతో 242/9 స్కోరు చేసిన నేపాల్..యూఏఈని 97 పరుగులకే కుప్పకూల్చి 145 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

సమిష్టిగా.. అలవోకగా

- రెండో వన్డేలోనూ భారత్ గెలుపు
- 90 పరుగుల తేడాతో కివీస్ ఓటమి
- రాణించిన టీమ్‌ఇండియా టాప్ ఆర్డర్
- బ్రాస్‌వెల్ అర్ధసెంచరీ వృథా

దేశాలు మారుతున్నా.. భారత్ జైత్రయాత్రకు ఎదురన్నదే లేకుండా పోతున్నది. కంగారూలపై చూపెట్టిన ఆధిపత్యానికి ఏమాత్రం తగ్గకుండా కివీస్ ఇలాకాలోనూ ఇరగదీస్తున్నది. అటు బ్యాట్స్‌మెన్, ఇటు బౌలర్లు.. ఆతిథ్య జట్టును ఓ ఆటాడుకోవడంతో.. రెండో వన్డేలోనూ విరాట్‌సేన అద్భు త విజయాన్ని సొంతం చేసుకుంది. టీమ్‌ఇండియా బౌలర్ల ఎదురుదాడికి భారీ లక్ష్య ఛేదనలో పెవిలియన్‌కు క్యూ కట్టిన కివీస్.. సిరీస్‌లో 0-2తో వెనుకబడింది. మొత్తానికి విదేశీ గడ్డపై అద్భుత విజయంతో భారతావని 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు విరాట్ వీరులు మరింత వన్నె తెచ్చారు.


కుల్దీప్ (4/45)
రోహిత్ (87)

మౌంట్ మాంగనుయ్:

బలహీనతలను సైతం బలంగా మార్చుకున్న టీమ్ ఇండియా.. న్యూజిలాండ్ గడ్డపై వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. రోహిత్ శర్మ (96 బంతుల్లో 87; 9 ఫోర్లు, 3 సిక్సర్లు), ధవన్ (67 బంతుల్లో 66; 9 ఫోర్లు) సూపర్ ఓపెనింగ్‌కు తోడు కుల్దీప్ యాదవ్ (4/45) కమాల్ చేయడంతో.. శనివారం జరిగిన రెండో వన్డేలో 90 పరుగుల భారీ తేడాతో కివీస్‌ను ఓడించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. దీంతో 2009 తర్వాత న్యూజిలాండ్ గడ్డపై తొలి ద్వైపాక్షిక సిరీస్ గెలిచేందుకు భారత్ అడుగు దూరంలో నిలిచింది. 2009లో 3-1తో సిరీస్ నెగ్గిన టీమ్‌ఇండియా 2014లో 1-4తో చేజార్చుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో 324/4 స్కోరు చేసింది. తర్వాత న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 234 పరుగులకే కుప్పకూలింది. బ్రాస్‌వెల్ (46 బంతుల్లో 57; 5 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్. భారత బౌలింగ్ దెబ్బకు మిగతా బ్యాట్స్‌మెన్ తోకముడిచారు. రోహిత్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' లభించింది. సోమవారం ఇరుజట్ల మధ్య మూడో వన్డే ఇదే వేదికపై జరుగనుంది.

ఆరంభం అదుర్స్

ఆరంభం నుంచే కివీస్ పేసర్లను ఉతికి ఆరేసిన రోహిత్, ధవన్.. భారత్‌కు మెరుపు ఆరంభాన్నిచ్చారు. బంతిని మైదానం నలుమూలలా పరుగెత్తిస్తూ తొలి వికెట్‌కు 25.2 ఓవర్లలో 154 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలో 53 బంతుల్లో అర్ధసెంచరీ చేసిన ధవన్.. 26వ ఓవర్‌లో బౌల్ట్ (2/61) బంతిని షాట్‌గా మల్చబోయి లాథమ్‌కు క్యాచ్ ఇచ్చాడు. రెండోఎండ్‌లో సూపర్ షాట్లతో అలరించిన రోహిత్.. కివీస్ గడ్డపై తొలి శతకం సాధించేటట్లు కనిపించాడు. అతను కూడా 62 బంతుల్లో ఫిఫ్టీ మార్క్‌ను అందుకున్నాడు. కానీ ధవన్ ఔటైన తర్వాత కాస్త నెమ్మదించిన ఈ ముంబైకర్ ఏకాగ్రత కోల్పోయాడు. ఫలితంగా 30 ఓవర్‌లో ఫెర్గుసన్‌కు వికెట్ సమర్పించుకున్నాడు. వన్‌డౌన్ కోహ్లీ (45 బంతుల్లో 43; 5 ఫోర్లు), రాయుడు (49 బంతుల్లో 47; 3 ఫోర్లు, 1 సిక్స్) ఇన్నింగ్స్‌ను నిర్మించే బాధ్యతను సమర్థంగా నిర్వర్తించారు. కివీ బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా కేవలం 9.4 ఓవర్లలో మూడో వికెట్‌కు 64 పరుగులు జోడించి భారీ స్కోరుకు గట్టిపునాది వేశారు. ఉన్నంతసేపు అలవోకగా షాట్లు బాదిన విరాట్.. 40వ ఓవర్లో బౌల్ట్‌కు వికెట్ ఇచ్చుకున్నాడు. రాయుడుతో జత కలిసిన ధోనీ (33 బంతుల్లో 48 నాటౌట్; 5 ఫోర్లు, 1 సిక్స్) ఓ ఎండ్‌లో జోరు చూపెట్టాడు. ఎక్కువగా స్ట్రయిక్ తీసుకుంటూ వేగంగా పరుగులు రాబట్టాడు. 46వ ఓవర్‌లో రాయుడు ఔట్‌కావడంతో నాలుగో వికెట్‌కు 35 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఈ దశలో వచ్చిన కేదార్ జాదవ్ (10 బంతుల్లో 22 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) సునామీలా విరుచుకుపడ్డాడు. దొరికిన బంతినల్లా స్టేడియం దాటిస్తూ ఊచకోత కోశాడు. సునామీకి ఉప్పెన తోడైనట్లు ధోనీ కూడా చెలరేగడంతో చివరి 10 ఓవర్లలో 86 పరుగులు సమకూరాయి. మహీ-జాదవ్ ఐదో వికెట్‌కు అజేయంగా 53 పరుగులు జత చేయడంతో భారత్ భారీ స్కోరు సాధించింది.

మణికట్టు మాయ..

భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు దిగిన కివీస్‌కు సరైన ఆరంభం లభించలేదు. మణికట్టు స్పిన్నర్ల బౌలింగ్‌ను అర్థం చేసుకోలేక ఆతిథ్య బ్యాట్స్‌మెన్ వరుస విరామాల్లో వికెట్లు సమర్పించుకున్నారు. తొలి వన్డేను తలపిస్తూ కుల్దీప్ నాలుగు, చాహల్ రెండు వికెట్లతో మరోసారి మాయ చేశారు. ఆరంభంలో భువనేశ్వర్ (2/42) బౌలింగ్‌లో రెండుసార్లు ఔట్ నుంచి తప్పించుకున్న గప్టిల్ (15) ఎక్కువసేపు వికెట్‌ను కాపాడుకోలేకపోయాడు. మున్రో (31) ఓ మాదిరిగా ఆడినా.. విలియమ్సన్ (20) రెండు సిక్సర్లు కొట్టి జోరు చూపెట్టినా.. షమీ (1/43) దెబ్బకు వెనుదిరిగాడు. ఈ దశలో టేలర్ (22) మూడో వికెట్‌కు 33 పరుగులు జోడించినా... 18వ ఓవర్‌లో ధోనీ చేసిన మెరుపు స్టంపౌట్ మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచింది. జాదవ్ బంతిని ఇలా వదిలేసి అలా క్రీజులో కాలు మోపే క్షణంలోనే మహీ వికెట్లను గిరాటేశాడు. క్రీజులోనే ఉన్నానని టేలర్ అక్కడే నిలబడినా.. రీప్లేలో గాల్లో ఉందని తేలింది. ఓవరాల్‌గా 18వ ఓవర్‌లో 100 మార్క్ చేరేసరికి కివీస్ నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. ఇక ఇక్కడి నుంచి కుల్దీప్ వికెట్ల మోత మొదలుపెట్టాడు. 25వ ఓవర్‌లో లాథమ్ (34)ను, మరో రెండు ఓవర్ల తర్వాత గ్రాండ్‌హోమీ (3)ని, 31వ ఓవర్‌లో డబుల్ ఝలక్ ఇస్తూ వరుస బంతుల్లో నికోలస్ (28), సోధీ (0)లను ఔట్ చేసి ఇన్నింగ్స్‌ను కాకవికలం చేశాడు. బ్రాస్‌వెల్ తొమ్మిదో వికెట్‌కు 58 పరుగులు జత చేసినా అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది.

స్కోరు బోర్డు

భారత్: రోహిత్ (సి) గ్రాండ్‌హోమీ (బి) ఫెర్గుసన్ 87, ధవన్ (సి) లాథమ్ (బి) బౌల్ట్ 66, కోహ్లీ (సి) సోధీ (బి) బౌల్ట్ 43, రాయుడు (సి అండ్ బి) ఫెర్గుసన్ 47, ధోనీ నాటౌట్ 48, జాదవ్ నాటౌట్ 22, **ఎక్స్‌ట్రాలు:** 11, **మొత్తం:** 50 ఓవర్లలో 324/4.**వికెట్లపతనం:** 1-154, 2-172, 3-236, 4-271.
బౌలింగ్: బౌల్ట్ 10-1-61-2, బ్రాస్‌వెల్ 10-0-59-0, ఫెర్గుసన్ 10-0-81-2, సోధీ 10-0-43-0, గ్రాండ్‌హోమీ 8-0-62-0, మున్రో 2-0-17-0

న్యూజిలాండ్: గప్టిల్ (సి) చాహల్ (బి) భువనేశ్వర్ 15, మున్రో ఎల్బీ (బి) చాహల్ 31, విలియమ్సన్ (బి) షమీ 20, టేలర్ (స్టంప్) ధోనీ (బి) జాదవ్ 22, లాథమ్ ఎల్బీ (బి) కుల్దీప్ 34, నికోలస్ (సి) షమీ (బి) కుల్దీప్ 28, గ్రాండ్‌హోమీ (సి) రాయుడు (బి) కుల్దీప్ 3, బ్రాస్‌వెల్ (సి) ధవన్ (బి) భువనేశ్వర్ 57, సోధీ (బి) కుల్దీప్ 0, ఫెర్గుసన్ (సి) శంకర్ (బి) చాహల్ 12, బౌల్ట్ నాటౌట్ 10, **ఎక్స్‌ట్రాలు:** 2, **మొత్తం:** 40.2 ఓవర్లలో 234 ఆలౌట్.
వికెట్లపతనం: 1-23, 2-51, 3-84, 4-100, 5-136, 6-146, 7-166, 8-166, 9-224, 10-234.
బౌలింగ్: భువనేశ్వర్ 7-1-42-2, షమీ 6-0-43-1, శంకర్ 2-0-17-0, చాహల్ 9.2-0-52-2, జాదవ్ 6-0-35-1, కుల్దీప్ 10-0-45-4.



కమ్మిన్స్ విజృంభణ

లంకపై ఆసీస్ ఘన విజయం

బ్రిస్బేన్: ఆస్ట్రేలియా జట్టు గెలుపు బాట పట్టింది. ఇటీవలే భారత్‌తో టెస్ట్ సిరీస్ కోల్పోయి నైరాశ్యంలో ఉన్న ఆసీస్‌కు ఆత్మవిశ్వాసాన్నిచ్చే విజయం దక్కింది. శ్రీలంకతో మూడు రోజుల్లోనే ముగిసిన మొదటి డే అండ్ నైట్ టెస్ట్ మ్యాచ్‌లో ఆసీస్ ఇన్నింగ్స్ 40 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి సిరీస్‌లో 1-0తో ముందంజ వేసింది. ఓవర్‌నైట్ స్కోరు 17/1 మూడో రోజు శనివారం రెండో ఇన్నింగ్స్‌కు దిగిన లంక..ప్యాట్ కమ్మిన్స్(6/23) విజృంభణతో 139 పరుగులకు కుప్పకూలింది. నిప్పులు చెరిగే బంతులతో కమ్మిన్స్ చెలరేగడంతో లంక బ్యాట్స్‌మెన్ క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. పిచ్ పరిస్థితులకు అనుకూలంగా ఈ ఆసీస్ స్పీడ్‌స్టర్ పేస్ ధాటికి లంక జట్టులో ఓపెనర్ తిరిమానే(32) తప్పా..ఎవరూ రాణించలేకపోయారు. కమ్మిన్స్ తన తొలి ఓవర్లోనే లంక కెప్టెన్ దినేశ్ చండిమల్(0)ను ఔట్ చేసి వికెట్ల పతనానికి నాంది పలికాడు. ఆ తర్వాత రెండు పరుగుల తేడాతో కుశాల్ మెండిస్(1), రోషన్ సిల్వా(3)ను పెవిలియన్ పంపాడు. ఆఖర్లో నిరోషన్ డిక్వెల్లా(24), సురంగ లక్మల్(24) పోరాడినా లాభం లేకపోయింది. రిచర్డ్‌సన్(2/19)కు రెండు వికెట్లు దక్కాయి. రెండు ఇన్నింగ్స్‌లో పది వికెట్లు పడగొట్టిన కమ్మిన్స్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.


హెండ్రిక్స్(83★)

సఫారీలదే మూడో వన్డే

సెంచూరియన్: పాకిస్థాన్‌తో ఐదు వన్డేల సిరీస్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన మూడో వన్డేలో సఫారీలు 13 పరుగుల తేడాతో(డక్‌వర్త్ లూయిస్) పాక్‌పై విజయం సాధించారు. పలుమార్లు వర్షం అంతరాయం మధ్య జరిగిన మ్యాచ్‌లో కుదించిన లక్ష్యాన్ని(33 ఓవర్లలో 175) 2 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేసింది. డీకాక్(33), ఆమ్లా(25) అందించిన ఆరంభాన్ని రెజా హెండ్రిక్స్(83 నాటౌట్), కెప్టెన్ డుప్లెసిస్(40 నాటౌట్) సాధికారిక ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించారు. హసన్ అలీ(1/33)కి ఒక వికెట్ దక్కింది. తొలుత ఇమాముల్ హక్(101) సెంచరీకి తోడు బాబర్ ఆజమ్(69), మహ్మద్ హఫీజ్(52) అర్ధసెంచరీలతో పాక్ నిర్ణీత ఓవర్లలో 317/6 స్కోరు చేసింది. తనపై వస్తున్న విమర్శలకు ఇమాముల్ హక్ సెంచరీతో సమాధానమిచ్చాడు. స్టెయిన్, రబాడ రెండేసి వికెట్లు తీశారు.

సర్పంచ్‌లుగా ఎంపీపీ, వైస్ ఎంపీపీలు

జయశంకర్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ: రెండో విడుత పంచాయతీ ఫలితాల్లో పలువురు మండలస్థాయి ప్రముఖులు విజయం సాధించారు. టీఆర్‌ఎస్ మద్దతుతో ఎంపీపీ, వైస్ ఎంపీపీలతో పాటు జెడ్పీటీసీ సభ్యుల భార్యలూ గెలుపొందడం విశేషం. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఒక ఎంపీపీ, మరో వైస్ ఎంపీపీ రెండో విడుత పం చాయతీ ఎన్నికల్లో సత్తాచాటగా.. ఇద్దరు జెడ్పీటీసీ సభ్యులు తమ భార్యలను గెలిపించుకున్నారు. జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలైన మంథని, ములుగు, భూపాలపల్లిలోనూ రెండోవిడుతలో టీఆర్‌ఎస్ మద్దతుదారులే అత్యధికంగా గెలుపొందారు.

కాళేశ్వరం సర్పంచ్‌గా మహాదేవపూర్ ఎంపీపీ

కాళేశ్వరం పంచాయతీ సర్పంచ్‌గా మహాదేవపూర్ ఎంపీపీ వెన్నపురెడ్డి వసంత గెలుపొందారు. మహాదేవపూర్ సర్పంచ్‌గా టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, స్థానిక సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి బాపు కాంగ్రెస్ జెడ్పీటీసీ సభ్యురాలు హసీనాపై విజయం సాధించారు. కాటారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా టీఆర్‌ఎస్ మద్దతుతో పోటీచేసిన వైస్ ఎంపీపీ తోట రాధమ్మ, మహాముత్తారం పంచాయతీకి పోటీచేసిన జెడ్పీటీసీ సభ్యుడు మందల రాజిరెడ్డి భార్య మందల లతారెడ్డి, మల్హర్ మండలంలోని మల్లారం పంచాయతీ సర్పంచ్‌గా పోటీచేసిన జెడ్పీటీసీ సభ్యుడు గోనె శ్రీనివాసరావు భార్య గోనె పద్మ గెలుపొందారు. ఈ నెల 21న జరిగిన తొలిదశ ఎన్నికల్లో మొగుళ్లపల్లి పంచాయతీకి పోటీచేసిన టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు.. కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు పోల్నేని రాజేశ్వర్‌రావుపై గెలుపొందారు. ముల్కలపల్లి సర్పంచ్‌గా టీఆర్‌ఎస్ బలపర్చిన రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ చదువు అన్నారెడ్డి విజయం సాధించారు.

పంచాయతీల్లో గులాబీ హవా

- రెండువిడుతల్లో టీఆర్‌ఎస్‌దే ఘనవిజయం
- 8,580 పంచాయతీయలకు 5,634 స్థానాలు కైవసం
- సర్పంచ్ ఎన్నికల్లో పోటీనివ్వని ప్రతిపక్ష పార్టీలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: గ్రామపంచాయతీ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ హవా కొనసాగుతున్నది. పార్టీ గుర్తులు లేకున్నా.. పార్టీ మద్దతుతో బరిలో నిలిచిన అభ్యర్థులు విజయబావుటా ఎగురవేస్తున్నారు. రెండు విడుతల్లో మెజార్టీ పంచాయతీలను టీఆర్‌ఎస్ తన ఖాతాలో వేసుకున్నది. రెండువిడుతల్లో 8,580 గ్రామాల్లో పోలింగ్ జరుగగా, తొలివిడుతలో 2,769 గ్రామాలు, రెండోవిడుతలో 2,865 గ్రామాల్లో టీఆర్‌ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. స్వతంత్రులు కూడా తొలివిడుతలో 642, రెండోవిడుతలో 379 మంది గెలిచినా.. వీరిలో అత్యధికులు గులాబీ పార్టీ మద్దతుదారులే ఉన్నారు. పల్లెల అభివృద్ధికి సర్కారు తీసుకొచ్చిన సంస్కరణలకు జనం మద్దతు పలుకుతున్నారనడానికి ఈ గణాంకాలే నిదర్శనం. అసెంబ్లీ ఎన్నికల్లో దెబ్బతిన్న ప్రతిపక్ష పార్టీలు ఈ ఎన్నికల్లో సత్తా చాటుతామంటూనే చతికిలపడ్డాయి.

ఊసేలేని టీజేఎస్.. గుడ్డిలో మెల్లగా టీడీపీ

కోదండరాం పార్టీ టీజేఎస్ పంచాయతీ ఎన్నికల్లో పత్తా లేకుండా పోయింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత పలుమార్లు మాట్లాడిన కోదండరాం.. పంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ శ్రేణులు సత్తా చాటుతారని పేర్కొన్నారు. కానీ ఇప్పటివరకు టీజేఎస్ శ్రేణులు ఎక్కడా కనిపించలేదు. టీడీపీది కూడా అదే పరిస్థితి. తొలివిడుతలో 29, రెండోవిడుతలో 39 స్థానాలతో ఏదో ఉన్నామనిపించారు. తొలివిడుతలో 66, రెండోవిడుతలో 43 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయంసాధించారు. కాంగ్రెస్ మద్దతుదారులు తొలివిడుతలో 917, రెండోవిడుతలో 720 మంది గెలిచారు.

మోటకొండూర్‌ను అభివృద్ధి చేస్తా

- నూతన సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత



మోటకొండూర్: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఆ గ్రామ నూతన సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత అన్నారు. సర్పంచ్‌గా గెలుపొందిన సందర్భంగా శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తమ గ్రామంలోని లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తానన్నారు. గ్రామానికి వచ్చే కేంద్ర, రాష్ట్ర నిధులను పేదరిక నిర్మూలనకు ఖర్చు చేస్తామని వివరించారు. మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేసి గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. సంపూర్ణ అక్షరాస్యత గ్రామంగా తీర్చిదిద్దుతానని, పారిశుద్ధ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తానని పేర్కొన్నారు. 794 ఓట్ల మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

ఖానాపూర్, బోథ్‌లో ఏకగ్రీవాల జోరు

- ఉమ్మడి జిల్లాలో 350కాగా రెండు సెగ్మెంట్లలోనే172 ఏకగ్రీవం

యాతాలం చిన్నారెడ్డి, నిర్మల్, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్, బోథ్ సెగ్మెంట్లలో ఏకగ్రీవాల హవా కొనసాగింది. బోథ్‌లో 239 పంచాయతీలకు 103 చోట్ల, ఖానాపూర్‌లో 182 పంచాయతీలకు 69 ఏకగ్రీవమయ్యాయి. టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుతోపాటూ, స్థానిక ఎమ్మెల్యేలు కూడా నిధుల్లో ప్రాధాన్యం ఇస్తామని ప్రకటించడంతో ఆయా గ్రామాల ప్రజలు ఏకగ్రీవాలకు మొగ్గుచూపారు. ఉమ్మడి జిల్లాలో 350 పంచాయతీలు ఏకగ్రీవం కాగా ఖానాపూర్, బోథ్ సెగ్మెంట్లలోనే 172 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1,506 పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చారు. మూడు విడుతల్లో ఎన్నికలు నిర్వహిస్తుండగా, కొన్ని గ్రామాల్లో రిజర్వు చేసిన సామాజికవర్గం లేకపోవటంతో నామినేషన్లు దాఖలుకాలేదు. ఆదిలాబాద్ జిల్లాలో 169, నిర్మల్ 91, ఆసిఫాబాద్ 59, మంచిర్యాల 31 చొప్పున గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. బోథ్ నియోజకవర్గంలోని తాంసి మండలంలో 8, భీంపూర్ 15, గుడిహత్నూర్ 9, బజార్‌హత్నూర్ 11, బోథ్ 12, నేరడిగొండ 16, ఇచ్చోడ 6, సిరికొండ 10, తలమడుగు 16 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఖానాపూర్‌లో మొత్తం పంచాయతీల్లో 37.91 శాతం ఏకగ్రీవమయ్యాయి. ఇంద్రవెల్లి మండలంలో 9, ఖానాపూర్ 10, పెంబి 20, కడెం 9, దస్తురాబాద్ 1, జన్నారం 3, ఉట్నూరు 17 చొప్పున ఏకగ్రీవమయ్యాయి. ఇందులో చాలావరకు కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలే ఉన్నాయి.

రూ.7.44 లక్షలు సీజ్

- రూ.4,69,935 విలువైన మద్యం స్వాధీనం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శనివారం రాష్ట్రవ్యాప్తంగా తనిఖీల్లో రూ.7,44,140 పట్టుకున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రూ.98,170, కామారెడ్డి జిల్లాలో రూ.5,09,590, వనపర్తి జిల్లాలో రూ.39,500, కరీంనగర్ జిల్లాలో రూ.32,880, ఖమ్మం జిల్లాలో రూ.18,500, రామగుండం కమిషనరేట్ పరిధిలో రూ.25,500, వరంగల్ కమిషనరేట్ పరిధిలో రూ.20 వేలు స్వాధీనం చేసుకున్నారు. పది జిల్లాల్లో రూ.4,69,935 విలువైన మద్యం పట్టుకున్నారు. వరంగల్‌లో రూ.20 వేలు తరలిస్తున్న కాంగ్రెస్ నేతను అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేశామన్నారు. ఈ తనిఖీల్లో 17 మందిని అరెస్ట్ చేసినట్టు వెల్లడించారు. శనివారంవరకు మొత్తం రూ.1,93,01,490 నగదును, రూ.51,18,482 విలువైన మద్యం సీజ్‌చేశారు. 44 మందిపై కేసులు నమోదుచేసి 202 మందిని అరెస్ట్ చేసినట్టు ఎన్నికల సంఘం వివరించింది.

పల్లె బరిలో పట్టభద్రులు

- పోటీలో 73శాతం ఉన్నత విద్యావంతులే
- విదేశాలనుంచి వచ్చి పంచాయతీల బరిలోకి..
- మారనున్న గ్రామాల రూపురేఖలు
- వందశాతం అక్షరాస్యత సాధ్యమే

(తంగళ్లపల్లి సంపత్, హైదరాబాద్, నమస్తే తెలంగాణ)

గ్రామ స్వరాజ్యంతోనే దేశాభివృద్ధి సాధ్యం.. ఇది నాడు గాంధీ చెప్పినమాట– నేటి తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం. గ్రామాల రూపురేఖలను సమూలంగా మార్చేందుకు సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన నూతన పంచాయతీరాజ్ చట్టానికి ఉన్నత విద్యావంతులు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల్లో 73శాతం మంది ఉన్నత విద్యావంతులే బరిలో నిలువడం ఈ విషయాన్ని స్పష్టంచేస్తున్నది. ఎంటెక్, ఎంబీఏ, ఎంఫిల్, ఎల్‌ఎల్‌బీ, బీటెక్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డబుల్ పీజీలు.. ఇలా ఉన్నత విద్యావంతులు అనేకమంది గ్రామాల్లో పాలనాపగ్గాలు చేపట్టేందుకు సొంతూళ్లబాట పట్టారు. మూడు విడుతలుగా జరిగే పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగిశాక.. పలు గ్రామాల్లో ఉన్నత విద్యావంతులే బరిలో నిలిచినట్టు తేలింది. అమెరికా, ఆస్ట్రేలియా, దుబాయ్ తదితర దేశాలనుంచి కూడా సొంతూరికివచ్చి బరిలో నిలిచారు. ప్రధానంగా పంచాయతీల అభివృద్ధికి చేసిన నూతన పంచాయతీరాజ్‌చట్టం చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్‌లకు సర్వాధికారాలు కల్పించడం, నిధులు పక్కదారి పట్టకుండా గ్రామాభివృద్ధే లక్ష్యంగా వినియోగించడం, వందశాతం అక్షరాస్యత సాధించడం, గ్రామాభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం పెంచడం, పచ్చదనం, స్వచ్ఛతకు పెద్దపీట వేయడం వంటివి యువతను ఆకర్షిస్తున్నట్టు తెలుస్తున్నది. పల్లెలకు నిధుల కేటాయింపు పెరుగడంతోపాటు, బడ్జెట్ నుంచి నేరుగా అందనున్నాయి. మరోవైపు తెలంగాణలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో యువతకు రాజకీయ అవకాశాలు పెరగడంతో విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తున్నారు.

సొంతూరి కోసం

ఇప్పటివరకు యువత గ్రామ రాజకీయాల్లో తలదూర్చలేదు. సుదీర్ఘ అనుభవం ఉన్న నేతలు గ్రామరాజకీయాలను శాసించడంతో విద్యావంతులు అంతగా పట్టించుకోలేదు. ప్రస్తుతం పరిస్థితి మారింది. అనేక గ్రామాల్లో పట్టభద్రులైన యువత రాజకీయాల్లోకి వచ్చారు. గ్రామ రాజకీయాల్లో మార్పు అంటూ సోషల్ మీడియాతో ప్రచారం చేస్తున్నారు.

ఆదిలాబాద్ జిల్లా హత్నూరు మండలం కాసాల పంచాయతీ బరిలో అమెరికాలోని మేరీల్యాండ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శ్వేత.. గద్వాల జిల్లా మానవపాడు మండలం అమరవాయిలో ముంబైలోని ఐబీఎస్ కాలేజీలో ఎంబీఏ చదువుతున్న లావణ్య.. దేవరకద్ర కాసారం పంచాయతీ పోరులో ఎంటెక్ చదివిన హరిదాస్, గౌరికుంట తండాలో పీజీ చదివిన రాజేశ్వరి.. ఇలా వేలమంది విద్యాధికులు ఆయా పంచాయతీ ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. నామినేషన్ల దాఖలు సమయంలో విద్యార్హత పత్రాలు సమర్పించిన అభ్యర్థుల్లో ఉన్నత చదువులు చదివినవారే ఎక్కువగా ఉన్నట్టు తేలింది.

ఆకట్టుకుంటున్న లోకల్ మ్యానిఫెస్టో

విద్యావంతులు తమ గ్రామానికి తాము ఏం చేస్తామనే అంశాలను వివరిస్తూ 'లోకల్ మ్యానిఫెస్టో' పేరిట కరపత్రాలు రూపొందిస్తున్నారు. గ్రామంలో ఉన్న సమస్యలు ఏంటి? వాటిని ఎందుకు పట్టించుకోలేదు? ఇప్పటివరకు ఉన్నవారు ఎలాంటి రాజకీయాలు చేశారు? తాము గెలిస్తే వాటిని ఎలా పరిష్కరిస్తాం? అనేవి పేర్కొంటూ గ్రామ ప్రణాళికలు రచించారు. ఈ ప్రణాళికలు గ్రామస్థులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

గెలుస్తున్నదీ వారే..

విద్యావంతులకే పంచాయతీ పగ్గాలు అప్పగిస్తున్నారు. పలుచోట్ల విద్యావంతులే ఏకగ్రీవంగా ఎన్నిక కాగా.. రెండువిడుతల్లోనూ వారికే పట్టం కట్టారు. చదువుకున్నవాళ్లే గ్రామాలను అభివృద్ధి పథంలో ఉంచుతారని ప్రజలు భావిస్తున్నారు. గరిష్ఠంగా ఉన్నత చదువులు చదివినవారు సర్పంచ్ స్థానాలకు పోటీపడుతుండగా.. కొన్నిచోట్ల మాత్రం నిరక్షరాస్యులు బరిలో నిలుస్తున్నట్టు తెలుస్తున్నది. జగిత్యాల జిల్లాలోని ఓ గ్రామంలో చదువురాని మహిళను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మూడో విడుత ఎన్నికలు జరిగే హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ఒక గ్రామంలోనూ నిరక్షరాస్యుడు బరిలో నిలిచారు. నూతన పంచాయతీరాజ్ చట్టంలో మూడేండ్లలో గ్రామం మొత్తం అక్షరాస్యత సాధించాలనే నిబంధన ఉన్న నేపథ్యంలో.. నిరక్షరాస్యులైన వీరు ఎలా వ్యవహరిస్తారనేది ఆసక్తిగా మారింది.

ఇది గ్రామాల్లో మార్పునకు నాంది

విద్యావంతులు రాజకీయాలకు దూరంగా ఉండి ఆ రంగాన్ని నిందించడం సరికాదు. అవకాశం వచ్చినపుడు రాజకీయాల్లోకి వచ్చి వారు కోరుకుంటున్న, సమాజం కాంక్షిస్తున్న మార్పును తీసుకొచ్చేందుకు ప్రయత్నించాలి. ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో పోటీచేయడానికి ఉన్నత విద్యావంతులు ఉత్సాహంగా ముందుకు రావడం గ్రామాల్లో మంచి మార్పునకు నాంది. ఇదే ఒరవడి కొనసాగితే భవిష్యత్‌లోనే రాష్ట్ర రాజకీయరంగం ఆదర్శంగా నిలుస్తుంది.

- కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, ఎల్కతుర్తి, వరంగల్ అర్బన్ జిల్లా (ఐటీఐ లెక్చరర్)

గుండెపోటుతో ఉపసర్పంచ్ మృతి



శ్రీశైలం (ఫైల్)

పెద్దేముల్: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం రుక్మాపూర్ గ్రామ నూతన ఉప సర్పంచ్ శ్రీశైలం(35) శనివారం గుండెపోటుతో మరణించాడు. శ్రీశైలం శనివారం గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి హాజరయ్యాడు. ఇబ్బందిగా ఉందంటూ మధ్యలోనే ఇంటికి వెళ్లాడు. కుటుంబ సభ్యులు తాండూర్‌లోని ప్రభుత్వం దవాఖానకు తీసుకెళ్లగా శ్రీశైలం అప్పటికే మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈయన మొదటి విడుత పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్‌గా గెలిచి ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.

ఓటు వేస్తూ ఫొటో.. ఆపై సోషల్ మీడియాలో పోస్ట్

- మెట్‌పల్లి మండలం ఆత్మకూర్‌వాసిపై కేసు

మెట్‌పల్లి రూరల్: రెండో విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వేసిన ఓటును సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఓ వ్యక్తిపై మెట్‌పల్లి పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం ఆత్మకూర్‌లో సాగర్ అనే వ్యక్తి సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేసి బ్యాలెట్ పేపర్‌ను సెల్‌ఫోన్‌లో ఫొటో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. సంబంధిత బూత్ పీవో ఫిర్యాదు మేరకు సాగర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై శంకర్‌రావు తెలిపారు.

266 మంది ఎన్నికల సిబ్బందికి నోటీసులు

నాగర్‌కర్నూల్‌టౌన్: మొదటి, రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులకు హాజరుకాని 266 మంది సిబ్బందికి నోటీసులు జారీ చేసినట్టు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ శ్రీధర్ శనివారం తెలిపారు. గైర్హాజరైన సిబ్బందికి ప్రజా ప్రాతినిధ్య చట్టం 134 సెక్షన్ ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నోటీసులు అందుకున్న వారు 24 గంటల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించారు.


ఏపీకి కృష్ణాబోర్డు వత్తాసు!



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లో కనీస నీటి సేకరణ స్థాయి (ఎండీడీఎల్) దిగువన నీటిని తోడేందుకు ఏపీ ప్రభుత్వం పావులు కదుపుతున్నది. దానికి కృష్ణాబోర్డు అధికారులు కూడా ముందూ వెనుకా చూడకుండా వత్తాసు పలికేందుకు సిద్ధమయ్యారు. ఎండీడీఎల్ దిగువన నీటి విడుదలపై అభిప్రాయం చెప్పాలంటూ తెలంగాణ నీటిపారుదలశాఖకు బోర్డు సభ్యకార్యదర్శి పరమేశం లేఖ రాయడంపై విమర్శలు వస్తున్నాయి.

- శ్రీశైలం, సాగర్‌లో ఎండీడీఎల్ దిగువన నీటి విడుదలపై దృష్టి
- ఏపీ లేఖతో రంగంలోకి దిగిన బోర్డు అధికారులు
- అభిప్రాయం చెప్పాలంటూ తెలంగాణకు లేఖ

ఎండీడీఎల్ దిగువన నీటి విడుదలకు కృష్ణాబోర్డు, తెలంగాణ అంగీకరించినా.. అక్కడి నుంచి ఏపీ నీటిని తరలించుకుపోయేందుకు ఆస్కారం ఉండదు. కేవలం ముచ్చుమర్రి ద్వారా కొంతమేర మాత్రమే నీటిని లిఫ్టు చేయవచ్చు. తెలంగాణకు ఎలాగూ తన వాటా ఉన్నందున శ్రీశైలం నుంచి తన అవసరాలకు నీటిని వాడుకునే వెసులుబాటు ఉంది. అందుకే తాజాగా ఏపీ సాగర్‌పై కన్నేసింది. ఎండీడీఎల్ దిగువన నీటి విడుదలకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. బోర్డు ద్వారా నీటి విడుదల ఉత్తర్వులు ఇప్పించుకొని ఎండీడీఎల్ ఎగువన ఉన్న నీటిలో తన వాటాను తరలించుకుపోవాలని ప్రయత్నిస్తున్నది. ప్రస్తుతం సాగర్‌లో 510 అడుగుల కంటే ఎగువన నీటి నిల్వల్లో సింహభాగం తెలంగాణ వాటానే. తెలంగాణ కూడా ఎండీడీఎల్ ఎగువన తన వాటాను వాడుకున్న తర్వాత.. రెండు రాష్ట్రాలు అత్యవసరమైతే ఎండీడీఎల్ దిగువన వాటాకు వెళ్లాలి. కానీ, కుడి కాల్వకు అదనంగా ఐదు టీఎంసీలు కావాలని.. ఇందుకోసం ఎండీడీఎల్ దిగువన నీటివిడుదలకు అనుమతివ్వాలని కొన్నిరోజుల కిందట ఏపీ జల వనరులశాఖ ఈఎన్సీ వెంకటేశ్వరరావు కృష్ణాబోర్డును కోరారు. దీనిపై అభిప్రాయాన్ని చెప్పాలని బోర్డు తెలంగాణకు లేఖ రాసింది. నిజానికి తెలంగాణను తన వాటాను వినియోగించుకోనివ్వడంతోపాటు ఈ ఏడాది ఆగస్టువరకు రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని కృష్ణాబోర్డు నియంత్రణ చేపట్టాల్సిఉన్నది. కానీ అవేవీ పట్టించుకోకుండా ఎండీడీఎల్ దిగువన నీటి విడుదలపై అభిప్రాయం చెప్పాలంటూ తెలంగాణకు లేఖ రాయడంతో, బోర్డు ఏపీ కి అనుకూలంగా వ్యవహరిస్తున్నదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




పులిగోర్లతో నిందితుడు సాయిలు

పులి గోర్లు స్వాధీనం

జైపూర్: మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం శివ్వారం అటవీ ప్రాంతంలో పోలీసులు శనివారం పులి గోర్లను స్వాధీనం చేసుకున్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ వీ సత్యనారాయణ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ సీఐ సాగర్ సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టారు. పులిని చంపిన నిందితుడు దంతవేన సాయిలుతో కలిసి పులిని హతమార్చిన రెండు కిలోమీటర్ల దూరంలో దాచిపెట్టిన గోర్లను కనుగొన్నారు. శుక్రవారం ఇదే ప్రాంతంలో పులికి సంబంధించి కొన్ని అవయవాలు సేకరించారు. వాటిని ఫారెస్టు అధికారులు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. అత్యంత కీలకంగా మారిన పులి హత్య కేసును ప్రత్యేకాధికారుల ద్వారా విచారణ జరిపిస్తున్నట్టు తెలిసింది. వన్యప్రాణుల కోసం విద్యుత్ తీగలు అమర్చడంతో వాటికి తగిలి పులి మరణించినట్టుగా భావిస్తున్నారు. పోలీసుల వెంట మంచిర్యాల అటవీ అధికారి రామలింగం, ఎఫ్‌డీఓ జేవీరావు, ఆర్వో మధునయ్య ఉన్నారు.

90 రోజులు.. 150 కోట్లు లక్ష్యం!

- పెన్‌డ్రైవ్‌లో గ్రీన్ గోల్డ్ బయోటెక్ రహస్యాలు
- మార్చిలో విదేశాలకు చెక్కేసేందుకు స్కెచ్
- దృష్టి మళ్లించేందుకు ఏజెంట్లకు కార్లు!
- రాచకొండ పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే విషయాలు



నిందితుడు శ్రీకాంత్

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ / ఉప్పల్: 90 రోజులు.. రూ.150 కోట్లు లక్ష్యం. ఇదీ గ్రీన్‌గోల్డ్ బయోటెక్ సంస్థ నిర్వాహకుడి పథకం. గతంలో మాదిరిగా పోలీసులకు దొరికిపోకుండా ఉండాలని పకడ్బందీ ప్లాన్‌తో గొలుసుకట్టు వ్యాపారానికి పూనుకొన్నాడు. మూడునెలలపాటు తన మోసం బయటకు రాకపోయివుంటే రూ.150 కోట్లు వసూలుచేసి విదేశాలకు చెక్కేసేవాడే. పారిపోయే ముందు ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు తన వద్ద నమ్మకంగా పనిచేస్తున్న ఏజెంట్లకు ఖరీదైన ఫార్చ్యూనర్ కార్లను బహుమతిగా ఇవ్వాలని కూడా నిర్ణయించుకొన్నాడు. ఇదీ ఉప్పల్ కేంద్రంగా అమాయకులను పల్లినూనె పేరుతో పెద్ద ఎత్తున మోసం చేసి పోలీసులకు చిక్కిన గ్రీన్‌గోల్డ్ బయోటెక్ సంస్థ నిర్వాహకుడు శ్రీకాంత్ పక్కా స్కెచ్ ఇది! బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగి శ్రీకాంత్ కార్యాలయంలో కంప్యూటర్ హార్డ్‌డిస్కులు, పెన్‌డ్రైవ్‌లు, ఫైళ్లను విశ్లేషిస్తున్న పోలీసులకు విస్తుపోయే విషయాలు తెలుస్తున్నాయి. మార్చి నెలలో విదేశాలకు పారిపోయేందుకు వేసుకొన్న పథకం వివరాలు, వివిధ సందర్భాల్లో డిపాజిట్‌దారులు, ఇతరులతో జరిపిన సంభాషణల రికార్డ్ వాయిస్‌లు పెన్‌డ్రైవ్‌లో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఎవరెవరికి డబ్బు ఇచ్చింది, మామూళ్లు తీసుకొన్నవారి వివరాలను నోట్ చేసిపెట్టుకొన్నట్టు తెలిసింది. పారిపోయేందుకు వేసుకొన్న రూట్‌మ్యాప్ దొరుకడంతో.. అతడికి సహకరించినవారు, వెనుకాల ఉండి గొలుసుకట్టు వ్యాపారాన్ని ప్రోత్సహించిన పెద్దమనుషుల వ్యవహారంపై పోలీసులు దృష్టిపెట్టినట్టుగా సమాచారం.

పల్లినూనె పేరుతో పల్టీ కొట్టించాడు

శ్రీకాంత్ తన మోసాలకు గృహిణులను టార్గెట్‌గా ఎంచుకొన్నా డు. రూ.లక్ష డిపాజిట్ చేస్తే పల్లినూనె తీసే యంత్రంతోపాటు 200 కిలోల పల్లీలు ఇస్తాడు. నూనె తీసి తిరిగి తనకే విక్రయిస్తే కేజీకి రూ.30 నుంచి రూ.35తోపాటు అదనంగా నెలకు రూ. పదివేల గౌరవ వేతనం ఇస్తానని కూడా ఒప్పంద పత్రం రాసిస్తాడు. సభ్యత్వం తీసుకొన్నవారు కనీసం 40 లీటర్ల నూనె తీయాలని అగ్రిమెంట్‌లో నిబంధన పెట్టి సంతకం పెట్టించుకొంటాడు. ఆ మాటలు నమ్మిన చాలామంది మహిళలు లక్ష చొప్పున డిపాజిట్ చేసి యంత్రాలు, పల్లీలు తీసుకొన్నారు. అయితే శ్రీకాంత్ ఏ ఒక్కరికి కూడా నగదు చెల్లించకుండా బుకాయిస్తూ కాలం వెళ్లదీస్తున్నాడు. మోసపోయామని అనుమానించిన ఇద్దరు మహిళలు ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శ్రీకాంత్ గుట్టురట్టయింది. ఇప్పటివరకు ఇతగాడు రూ.20 కోట్లకుపైగా డిపాజిట్లు వసూలుచేసినట్టు పోలీసులు అంచనా వేస్తున్నారు. పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఈ వ్యాపారం ప్రారంభమై ఆరునెలలు గడుస్తున్నా ఉప్పల్ పోలీసులు గుర్తించకపోవడం కొసమెరుపు.

గ్రామీణ నేపథ్యం.. ఆహార్యం ఆధునికం..

నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం సుంకెట్ గ్రామం శ్రీకాంత్ పుట్టినఊరు. ఈయన అసలు పేరు జిన్న కాంతయ్య. సుంకెట్ గ్రామంలో గుడ్డికాంతయ్యగా ఫేమస్. ధనవంతుడై దర్జాగా బతకాలని ఆశపడే ఈయన.. కాంత్, శ్రీకాంత్, విశ్వకాంత్‌గా పేర్లు మార్చుకొంటూ 2007 నుంచి గొలుసుకట్టు వ్యాపారాలు నిర్వహించాడు. మహాలైఫ్ గోల్డ్, గ్రీన్ గోల్డ్, జిన్నా ట్రేడింగ్, గ్రీన్ గోల్డ్ ఇండియా పేరుతో గొలుసుకట్టు వ్యాపారాలు చేసి పోలీసులకు చిక్కి కటకటాలపాలయ్యాడు. తాజాగా ఉప్పల్‌లో గ్రీన్ గోల్డ్ బయోటెక్ పేరుతో సంస్థను ప్రారంభించాడు. సంస్థ పేర్ల చివరన గోల్డ్ అనే పదం చేర్చడం సెంటిమెంట్‌గా భావిస్తాడని తెలిసింది. ఈయన హంగు, ఆర్భాటాలను చూస్తే మోసగాడనే అనుమానం ఎవరికీ రాదు. సొంతూరుకు ఖరీదైన కార్లలో వచ్చేవాడని, వచ్చినప్పుడల్లా స్నేహితులకు పార్టీ ఇస్తుంటాడని, గ్రామస్థులతో మర్యాదగా ఉంటాడని ఇక్కడివారు చెప్తున్నారు. కాగా సుంకెట్‌లో ఓటు హక్కు కలిగివున్న శ్రీకాంత్.. ఇటీవలి అసెంబ్లీ, గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటేసినట్టు గ్రామస్థులు పేర్కొనడం విశేషం.

ONLY Today

www.southerntravels.com



BOOK A DOMESTIC HOLIDAY
Attractive Cash Back on the spot + * Silver Coin

Meet our Travel Destination Experts
Heavy Cash Discounts
27th January 2019 from 10 AM to 9 PM

BOOK AN INTERNATIONAL HOLIDAY
Get attractive Cash Back upto Rs. 45,000/- on the spot + Domestic Holiday Free + *Silver Coin

Karimnagar
Prathima Regency
Opp.Police Parade Ground
81250 23236

Warangal
Suprabha Hotel
Nakkala Gutta, Hanamkonda
81425 23236

Khammam
Budget Hotel
Gandhi Chowk, Near Gandhi Statue
88868 23236

Suryapet
Hotel Balaji Grand
MG Road, Manasa Nagar
72868 17999

Hyderabad
The Golkonda Hotel,
Masab Tank
95057 28000

Hyderabad

ECIL X Road
Hotel Swagath Grand
Near Radhika Theatre
9346 11 5536

Hitech City
The Peerless Inn
Near Biodiversity Complex
83675 23236

Miyapur
Hotel Sree Krishna Grand
Miyapur X Road
98480 71155

*T/C Apply

Holidays to
- USA, Europe, Singapore, Malaysia, Bangkok, Sri Lanka, Dubai, Australia, Mauritius, South Africa…..more
- Kerala, Ooty, Kodaikanal, Mysore, Bangalore, Andhra Pradesh, Telangana, Kashmir, Shimla, Manali, Badrinath, Kedarnath, Gangotri, Yamunotri, Goa, Sikkim, Bhutan, Shilong, Kaziranga, Kailash Manasarovar, Mukthinath, Pokhra... more

SOUTHERN TRAVELS™
happy holidaying...
Since 1970

SOUTHERN TRAVELS PVT. LTD.
(Recognised by Ministry of Tourism, Govt. of India)

No. 7, Mustafa Towers,
Ayodhya Junction, Lakdikapul, Hyd - 04
Tel.: 040 - 2331 8866, 66 55 55 37
Mob.: 98480 23236
email: hyd@southerntravels.in

Jeevanlal Complex, Chowrasta,
Hanamkonda, Warangal.
Tel.: 0870 - 255 5536, 257 8888,
Mobile: 81250 23236
e-mail: warangal@southerntravels.in

Contact: 95057 28000 | 98480 23236

Winners of National Tourism Award as the "Best Domestic Tour Operator" Continuously for 8 Years from the Ministry of Tourism, Govt. of India.

నమస్తే తెలంగాణ
జిందగీ
ఆదివారం 27 జనవరి 2019 WWW. NTNEWS.COM /nt.zindagi

• పద్మవిభూషణ్



తీజన్‌బాయి
రంగం : ఆర్ట్ -జానపద గానం
రాష్ట్రం : ఛత్తీస్‌గఢ్

- అంతరించి పోతున్న పాండవనీ జానపద కథను చెప్పడంలో ప్రసిద్ధురాలు తీజన్‌బాయి.
- పురుషులు మాత్రమే చెప్పే ఈ కథను పద్దెనిమిది పర్వాలు ఒకేసారి పాడగలిగే అద్భుత ప్రావీణ్యం ఆమె సొంతం.
- ఆదివాసీ నేపథ్యం నుండి వచ్చి అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు దేశంలోని ప్రతిష్టాత్మక పురస్కారాలు పద్మశ్రీ, పద్మభూషణ్‌లను అందుకున్నది.
- కేంద్రం ఈ ఏడాది పద్మవిభూషణ్ ఆవార్డుకు ఎంపిక చేసిన నలుగురిలో ఏకైక మహిళ తీజన్‌బాయి.

ఆ పురస్కారం అత్యున్నతం. ఆ సత్కారం గౌరవప్రదం.
అంతటి విలువైన ఆ సత్కారమే 'పద్మ'.
112 పద్మ అవార్డులను భారత ప్రభుత్వం ప్రకటించగా..
అందులో **94** అవార్డులు పద్మశ్రీలే.
ఇందులో **20** పద్మశ్రీలు మహిళలను వరించడం విశేషం.
వారి సేవలు చిరస్మరణీయం.. స్ఫూర్తిదాయకం.
విభిన్న రంగాల్లో.. విశిష్టసేవలందిస్తూ..
విప్లవాత్మక మార్పులు సాధించిన ఆ మహిళామణులెవరో చూద్దాం.

మహిళా పద్మాలు



• పద్మశ్రీలు

1 బచేంద్రి పాల్
రంగం : క్రీడలు (పర్వతారోహణ)
రాష్ట్రం : ఉత్తరాఖండ్



- మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించిన మొదటి భారతీయ మహిళ, ప్రపంచంలో ఐదో మహిళ.
- దేవుడిని విశ్వసించే బచేంద్రిపాల్ దుర్గా మాత చిత్రపటం, హనుమాన్ చాలీసాను ఎవరెస్ట్‌పై ఉంచారు.
- 'కెన్ డూ' సిద్ధాంతాన్ని నమ్మి.. ఎన్నో పర్వతాలను అధిరోహించారు బచేంద్రి పాల్. ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలిచారు.

2 ముక్తాబెన్ పంకజ్‌కుమార్ దగ్లీ
రంగం : సామాజిక సేవ (దివ్యాంగుల సంక్షేమం)
రాష్ట్రం : గుజరాత్



- ఏడేండ్ల వయసులోనే కండ్లను కోల్పోయారు ముక్తాబెన్.
- అంధజన్ మండల్ సంస్థ ద్వారా దివ్యాంగులకు సేవలందిస్తున్నారు.
- అంధ విద్యార్థులు స్థిరపడేందుకు ఉద్యోగ శిక్షణ ఇచ్చి.. బంగారు భవిష్యత్‌ను ప్రసాదిస్తున్నారు.

3 రాజ్‌కుమారి దేవి
రంగం : వ్యవసాయం
రాష్ట్రం : బిహార్



- ముజఫ్ఫాపూర్‌కు చెందిన రాజ్‌కుమారి దేవి కిసాన్ చాచీగా ప్రసిద్ధి. 40 ఏండ్ల నుంచి రాజ్‌కుమారి దేవి కేవలం ఎకరం పొలంలో ఏడాదికి నాలుగు పంటలు పండిస్తున్నారు.
- మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతంలో మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చడంలో ఎంతో సేవ చేశారు.

4 భగీరథి దేవి
రంగం : మానవ సంబంధాలు (రాజకీయాలు)
రాష్ట్రం : బిహార్



- ప్రభుత్వకార్యాలయంలో స్వీపర్‌గా పని చేసే భగీరథి దేవి అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చారు. రామ్ నగర్ నియోజక వర్గానికి వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. సామాజిక, న్యాయం, మహిళా చైతన్యం కోసం పాటు పడ్డారు.

5 ద్రోణవల్లి హారిక
రంగం : క్రీడలు (చెస్)
రాష్ట్రం : ఆంధ్రప్రదేశ్



- ఆరేండ్ల ప్రాయం లోనే చెస్‌లో ఓనమాలు నేర్చుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నది హారిక.
- 2000లో స్పెయిన్ ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌లో రజతం గెలిచి వెలుగులోకి వచ్చింది.
- ప్రపంచకప్, యూత్ చాపింయన్ షిప్, కామన్‌వెల్త్, ఆసియా క్రీడల్లో పలు పతకాలు గెలిచి.. 2011లో గ్రాండ్‌మాస్టర్ హోదా పొందింది.

6 గోదావరి దత్తా
రంగం : ఆర్ట్ (పెయింటింగ్)
రాష్ట్రం : బిహార్



- 60వ శతాబ్దానికి చెందిన ప్రాచీన మిథిల (మధుబాని) పెయింటింగ్‌లో ప్రావీణ్యురాలు గోదావరి దత్తా.
- గోడకు వేసే ఈ సంప్రదాయ చిత్రకళ అంతరించిపోకుండా కాపాడుతున్న ఏకైక మహిళ. ఇప్పటి వరకు 5వేల మందికి ఈ ఆర్ట్‌లో శిక్షణ ఇచ్చారు.ం
- 1934లో మిథిల రాజ్యం శిథిలాల్లో ఈ చిత్రకలను గుర్తించి.. ఆంగ్లేయులు వెలుగులోకి తెచ్చారు.

7 ద్రౌపది ఘిమిరే
రంగం : సామాజిక సేవ (దివ్యాంగులకు)
రాష్ట్రం : సిక్కిం



- సిక్కిం వికలాంగ సహాయతా సమితిని స్థాపించి ఎంతో మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించారు.
- ఎన్జీవోల సాయంతో మహిళా సాధికారత కోసం ప్రయత్నిస్తున్నారు.

8 రోహిణి గడ్బోలే
రంగం : సైన్స్
రాష్ట్రం : కర్ణాటక



- పార్టికల్ ఫిజిక్స్‌లో ముప్పై ఏండ్లుగా పరిశోధన చేస్తున్నారు. యూరోపియన్ ఆర్గనైజేషన్ ఫర్ న్యూక్లియర్ రీసర్చ్‌తో కలిసి పని చేసి గుర్తింపు పొందారు. కాలిడార్స్ మీద పరిశోధనలతో ప్రసిద్ధికెక్కారు.
- ప్రస్తుతం ఐఐఎస్‌సీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్)లో సెంటర్ ఫర్ హై ఎనర్జీ ఫిజిక్స్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

9 ఫ్రైడెరిక్ ఇరీనా
రంగం : సామాజిక సేవ (జంతు సంరక్షణ)
దేశం : జర్మనీ



- ఇరువై మూడేండ్లుగా యూపీలోని రాధాకుండ్‌లో గోశాల నడుపుతూ 1200 ఆవుల సంరక్షణ చూస్తున్నారు. సుదేవీ మాతగా ప్రసిద్ధి చెందారు.
- 20 ఏండ్లుగా మన దేశంలో ఉంటూ గోవులను సంరక్షిస్తున్నారు

10 స్మిత, రవీంద్రా కోల్హే (దంపతులు)
రంగం : వైద్యం (ఆయుర్వేద చికిత్స)
రాష్ట్రం : మహారాష్ట్ర

- బైరాగఢ్ గ్రామానికి రోడ్లు సరిగా లేకపోవడం వల్ల 40 కి.మీ నడిచి ప్రజలకు వైద్యం చేస్తున్నారీ దంపతులు.



- 30 యేండ్లుగా కేవలం ఒక్క రూపాయికే రోగులకు మందులు అందిస్తున్నారు.
- వెయ్యి రూపాయలకు అయ్యే ఖర్చు 60 రూపాయలకే అందుబాటులోకి తెచ్చారు.

11 బొంబ్యాలా దేవి లైశ్రామ్
రంగం : స్పోర్ట్స్ (విలువిద్య)
రాష్ట్రం : మణిపూర్



- బొంబ్యాలా 11 యేండ్ల వయసు లోనే విలువిద్య శిక్షణలో చేరింది.
- విలువిద్యలో అంతర్జాతీయ స్థాయిలో ఐదు వెండి, నాలుగు బంగారు, నాలుగు కాంస్య పతకాలను సొంతం చేసుకున్నది. పదేండ్ల పాటు మన దేశపు జట్టుకు ప్రాధాన్యం వహించింది.

12 గీత మెహతా
రంగం : సాహిత్యం
దేశం : యుఎస్ఏ




- కర్మకోల (1979), రాజ్ (1989), స్నేక్స్ అండ్ ల్యాడర్స్, గ్లింప్సెస్ ఆఫ్ మోడ్రన్ ఇండియా (1997), ఇటర్నల్ గణేష, బర్త్ టు రిబర్త్ (2006) అనే పేర్ల పుస్తకాలు రాసింది. ఈమె రాసిన పుస్తకాలు 21 భాషల్లోకి అనువాదమయ్యాయి.
- మన సంస్కృతి సంప్రదాయాల మీద వివిధ డాక్యుమెంటరీలను నిర్మించి, దర్శకత్వం వహించారు.

13 మదురై చిన్న పిళ్లై
రంగం : సామాజిక సేవ (సూక్ష్మరుణాలు)
రాష్ట్రం : తమిళనాడు



- తమిళనాడులో రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సూక్ష్మరుణాలు (మైక్రోఫైనాన్స్) ఇవ్వడం ప్రారంభించారు.
- దేశంలో తొలిసారిగా గ్రామీణ మహిళల పొదుపు, రుణ సమాఖ్యను నెలకొల్పారు. ఏపీ, కర్ణాటక, పుదుచ్చేరిలలో 'కలాంజియం కమ్యూనిటీ బ్యాంకింగ్' ప్రారంభించారు.

14 తావో పోర్చోన్ లించ్
రంగం : ఆరోగ్యం (యోగ)
దేశం : అమెరికా



వందేండ్ల వయస్సులో ఈవిడ గత 70 ఏండ్లుగా యోగ అధ్యాపకురాలిగా సేవలందిస్తున్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా పేరుతో అమెరికాలో యోగా సంస్థను స్థాపించారు. 15 వందల మందికిపైగా శిక్షకులను తయారు చేసింది. యోగాలో శిక్షకురాలిగా 2012లో గిన్నిస్ బుక్ రికార్డు సాధించింది. భారతీయ సనాతన సంప్రదాయాలంటే లించ్‌కు ఎంతో గౌరవం.

15 కమల పూజారి
రంగం : వ్యవసాయం
రాష్ట్రం : ఒడిశా



- సేంద్రియ వ్యవసాయం ద్వారా వందకు పైగా పంటలు పండిస్తున్నారు.
- ప్రస్తుతం ఒడిశా ప్రభుత్వ ప్రణాళిక సంఘ సభ్యురాలిగా కొనసాగుతున్నారు.

16 మిలెనా సాల్వినీ
రంగం : ఆర్ట్ (కథాకళి నృత్యం)
దేశం : ఫ్రాన్స్



- మిలెనా సాల్విని ఇండియాకు వచ్చి కథాకళి, భరతనాట్యం, మోహినీ హాట్టం నేర్చుకున్నారు.
- ఫ్రాన్స్‌లో 'సెంటర్ మండప' పేరుతో డాన్స్‌స్కూల్‌ను స్థాపించి భారతీయ కళలను నేర్పుతున్నారు. సుమారు 100 మందికి శిక్షణ ఇచ్చారు.
- భవిష్యత్‌లో దేశవిదేశాల్లో మరిన్ని డాన్స్ స్కూల్స్ స్థాపించాలనుకుంటున్నారు.

17 ప్రశాంతి సింగ్
రంగం : క్రీడలు (బాస్కెట్‌బాల్)
రాష్ట్రం : ఉత్తరప్రదేశ్



- ఇండియన్ నేషనల్ ఉమెన్స్ బాస్కెట్ బాల్ టీమ్ కెప్టెన్. పదేళ్లుగా భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.
- ప్రశాంతి మూడు ఏషియన్ ఇండోర్ గేమ్స్‌కి ప్రాతినిధ్యం కూడా వహించారు.
- నేషనల్ చాంపియన్‌షిప్స్‌లో 23 మెడల్స్, కప్పులు గెలుచుకున్నారు.

18 డాక్టర్ శారదా శ్రీనివాసన్
రంగం : ఆర్కియాలజీ
రాష్ట్రం : కర్ణాటక



- సైంటిఫిక్ స్టడీ ఆఫ్ ఆర్ట్, ఆర్కియాలజీ, ఆర్కిమెటలర్జీ, కల్చర్‌లో ఈమె స్పెషలైజేషన్ చేశారు.
- దక్షిణ భారతదేశంలోని కాంస్య విగ్రహాలపై పీహెచ్‌డీ చేశారు.
- 1988లో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో స్పెషల్ కేటగిరీ చిత్రంగా ఎంపికైన 'న్యూక్లియర్ వింటర్' సినిమాకు నటిగా, కొరియోగ్రాఫర్‌గా, దర్శకురాలిగా పనిచేశారు.

19 సాలుమరద తిమ్మక్క
రంగం : సామాజిక సేవ (పర్యావరణం)
రాష్ట్రం : కర్ణాటక



- తిమ్మక్క హులికుల్-కుదుర్ జాతీయ రహదారికి ఇరువైపులా నాలుగు కిలోమీటర్ల మేర 384 మర్రిచెట్లు పెంచారు.
- 106 ఏండ్ల ఈవిడ 60 ఏండ్లుగా వేలాదిగా మొక్కలు నాటారు. 1995లో భారత ప్రభుత్వం ఆమెను భారతీయ పౌర పురస్కారంతో సన్మానించింది. 1997లో ఇందిరా ప్రియదర్శిని వృక్ష మిత్ర పురస్కారం అందజేసింది.

20 జమునాతుడు
రంగం : సామాజిక సేవ (పర్యావరణం)
రాష్ట్రం : జార్ఖండ్



- జమున పర్యావరణమే ప్రపంచంగా సేవలు అందిస్తున్నారు. ముతుర్ఖకు ఆనుకొని ఉన్న 150 ఎకరాల అటవీ ప్రాంతాన్ని స్మగ్లర్ల బారినుంచి కాపాడేందుకు నడుం బిగించింది.
- 60 మంది మహిళలతో కలిసి 'వన సంరక్షణ సమితి'ని ఏర్పాటు చేశారు. జమున జట్టును అమ్మల దళంగా పిలుస్తుంటారు.

II.
నమస్తే తెలంగాణ
సింగిడి
[కరీంనగర్]
ఆదివారం 27 జనవరి 2019

పచ్చబొట్టు అర్థమిదే !

ఒక్కసారి కన్నుగీటి ఎందరినో షేక్ చేసిన సుందరి ప్రియా ప్రకాష్ వారియర్. తాను నటించిన 'ఓరు అడార్ లవ్' సినిమా.. తెలుగులో 'లవర్స్ డే'గా రానున్నది. అయితే, మొన్న జరిగిన ఆడియో ఫంక్షన్‌లో ప్రియా పచ్చబొట్టు గురించే అంతా చర్చించుకుంటున్నారు.



'లవర్స్ డే' సినిమా ఆడియో ఫంక్షన్‌లో కెమెరాల ఫోకస్ అంతా ప్రియా వైపే ఉన్నది. కారణం.. తన ఒంటిపై కనిపిస్తున్న పచ్చబొట్టు. దాని అర్థం తెలుసుకోవడానికి ఎంతోమంది ఎన్నో విధాలుగా ప్రయత్నాలు మొదలు పెట్టి చివరికి సఫలం అయ్యారు. ఇంతకూ ఆ పచ్చబొట్టు అక్షరాలు ఏంటంటే 'Carpe Diem'. ఇదో లాటిన్ పదం. 'ప్రస్తుతంలో జీవించండి.. కలల్లో తేలిపోకండి' అనేది ఈ పదం అర్థం. కన్నుగీటి కుర్రకారు హృదయాలను కొల్లగొట్టేసిన మలయాళ సుందరి టాటూ కూడా ఇప్పుడు పాపులర్ అవుతున్నది. కేవలం ఒక్క సన్నివేశంతోనే తిరుగులేని క్రేజ్‌ని సంపాదించింది ప్రియా. ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం రోజున ఈ మూవీని విడుదల చేస్తున్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఆడియో వేడుకను నిర్వహించారు. అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో నాజూకు అందాలతో కవ్వించే కళ్లతో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది మల్లూ బ్యూటీ ప్రియా వారియర్.

సహజత్వం ఉట్టిపడేలా..

ఈ ఫొటోలు చూడండి. బావున్నాయి కదా. కానీ అవి ఫొటోలు కాదు. కలర్ పెన్సిల్స్‌తో గీసిన బొమ్మలు మాత్రమే. కెమెరా కంటితో చెక్కినంత ఇంపుగా ఎంత స్వచ్ఛంగ ఉన్నాయో కదా!..





ఈ పెన్సిల్ కళాకారుడి పేరు శశికాంత్ ధోత్రే. మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లా శిరాపూర్ గ్రామం. ధోత్రే పెన్సిల్ నుంచి జాలువారే బొమ్మలు ఆ బ్రహ్మను మరిపించాయో లేదో తెలీదు కానీ.. కళాకారుల హృదయాలను మాత్రం కొల్లగొడుతున్నాయి. ఎందుకంటే గీసేది పెన్సిల్‌తోనే అయినా.. ఆయన ఆర్ట్‌లో ఎక్కడా లోపం కనిపించదు. ఏ ఆర్ట్‌లో చూసినా సహజ సౌందర్యం ఉట్టిపడుతుంది. అందుకే అనేక అవార్డులు శశికాంత్‌ను వరించాయి. తాను గీసిన ఈ పెన్సిల్ బొమ్మలతో ఎన్నో ఎగ్జిబిషన్లు నిర్వహించాడు కూడా. ప్రముఖులు, విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు శశికాంత్. ఆ బొమ్మల్లోని సహజ సౌందర్యాన్ని మీరూ ఆస్వాదించండి.



దర్శకధీరుడు రాజమౌళి కుమారుడు కార్తికేయ పెండ్లి జైపూర్‌లోని ఓ స్టార్ హోటల్‌లో జరిగింది. బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా, నిక్ జోనస్‌ల వివాహం జోధ్‌పూర్‌లోని ఉమైద్ భవన్ ప్యాలెస్‌లో జరిగింది. అలాగే రణ్‌వీర్-దీపిక పెండ్లి ఇటలీలోని లేక్ ఐలాండ్‌లో వైభవంగా జరిగింది. పందిరిని వదిలి, ఫంక్షన్ హాళ్లను కాదని ఇలా చేసుకోవడానికి ఒక్కటే కారణం. పది కాలాల పాటు గుర్తుండిపోయే పెండ్లిని గ్రాండ్‌గా చేసుకోవడానికే. ఇందుకు స్వర్గాన్ని తలపించే పెండ్లి వేదికలకు పయనమవుతున్నాయి కొత్త జంటలు. మన భూతలంలో ఉన్న ఆ పెండ్లి వేడుకలేంటో చూసొద్దామా?

భూతల స్వర్గంలో.. పెండ్లి

జీవిత భాగస్వామిగా ఎవరిని ఎంపిక చెయ్యాలో ఆ దేవుడే నిర్ణయిస్తే.. ఆ పెండ్లిని భూతల స్వర్గంలో అంగరంగ వైభవంగా ఎలా జరుపుకోవాలో కాబోయే దంపతులు నిర్ణయించుకుంటున్నారు. హిందూ సంప్రదాయంలో.. ముఖ్యంగా భారతదేశంలో అన్ని వర్గాల వారికి పెండ్లి ఓ పండుగతో సమానం. రెండుమూడు నెలల నుంచే పెండ్లిని ఎంత ఘనంగా చెయ్యాలోనని ఆలోచనలు చేస్తుంటారు. వారి వారి ఆర్థిక స్థోమతను బట్టి.. ఉన్నదాంట్లోనే వేడుకలా ఘనంగా నిర్వహిస్తున్నారు కూడా. ఇదే మన దేశంలో పెండ్లికి ఉన్న ప్రత్యేకత. అయితే.. త్వరలోనే పెండ్లిండ్ల సీజన్ ప్రారంభం కాబోతున్నది. మీరూ పెండ్లిని చాలా ప్రత్యేకంగా జరుపుకోవాలనుకుంటే.. మన దేశంలో ఉన్న ఈ ప్రదేశాలు, హోటళ్ల గురించి తెలుసుకోండి. పెండ్లి అనే తీపి జ్ఞాపకాన్ని పది కాలలపాటు పదిలంగా దాచుకోండి.

రాజుల తరహాలో..



మారిన అభిరుచుల కారణంగా పెండ్లిని చాలా వైవిధ్యంగా జరుపుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు కొత్త జంటలు. చాలామంది రాచరికపు పెండ్లిండ్ల తరహాలో తమ వెడ్డింగ్‌ను ప్లాన్ చేసుకుంటున్నారు. అందుకు అనువైన ప్రదేశం రాజస్థాన్. ఈ తరహా వివాహాలు ఉదయ్‌పూర్, జోధ్‌పూర్, జైపూర్, పుష్కర్‌లలో ఎక్కువగా జరుగుతున్నాయి. దీ లీలా, ది తాజ్ లేక్ ప్యాలెస్, ది ట్రిడెంట్, దేవీ గఢ్, మనేక్ చౌక్, రంబాగ్ ప్యాలెస్, రాజ్ ప్యాలెస్, గోల్డ్ ప్యాలెస్, ఉమైడ్ భువన్ ప్యాలెస్, మెహరంగాగఢ్ ఫోర్ట్, తాజ్ హరి మహల్, పుష్కర్ రిసార్ట్స్, ది గ్రీన్‌హౌస్ రిసార్ట్, ది వెస్టిన్ పుష్కర్ రిసార్ట్ అండ్ స్పా వంటి హోటళ్లలో పెండ్లిండ్లు హుందాగా జరుగుతున్నాయి.

హైదరాబాద్

రాయల్ వెడ్డింగ్‌కు మన హైదరాబాద్ చాలా ఫేమస్. ఇక్కడ జరిగే పెండ్లిండ్లలో హుందాతనం ఉట్టిపడుతుంది. తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్, తాజ్ డెక్కన్, ది పార్క్, ట్రిడెంట్, దస్పల్లా హోటల్, ఫోర్ట్ గ్రాండ్ హోటళ్లు ఈ తరహా పెండ్లిండ్లకు వేదికలవుతున్నాయి.



మధుర జ్ఞాపకం గోవా తీరం



అందాల నెలవు గోవా బీచ్.. పెండ్లిండ్లకు స్వర్గధామం. చుట్టూ సముద్రం, బీచ్‌కు అనుకొని కొబ్బరి చెట్లు, చక్కని గ్రీనరీ.. చూడ్డానికి ఆహ్లాదకరంగా ఉంటుంది ఇక్కడి వాతావరణం. బీచ్ పక్కన ఉండే రిసార్ట్స్, హోటళ్లు పెండ్లిండ్లకు వేదికలవుతున్నాయి. వాటిల్లో దీ లీలా, ర్యాడిసన్ బ్లూ రిసార్ట్, కేరవెలా బీచ్ రిసార్ట్, ది లలిత్ గోల్ఫ్ అండ్ రిసార్ట్, తాజ్ హాలీడే విలేజ్ రిసార్ట్ అండ్ స్పా ముఖ్యమైనవి.

అండమాన్, నికోబార్ దీవుల్లో..



చాలామంది ప్రముఖులు తమ పెండ్లిండ్లను దీవుల్లో ఎక్కువగా జరుపుకుంటున్నారు. చుట్టూ సముద్రం, అలల చప్పుడు, లయబద్ధమైన సంగీతం, మిరుమిట్లు గొలిపే లైటింగ్‌లో జరిగే పెండ్లిండ్లు వీనుల విందుగా ఉంటాయి. ది ముంజో ఓషియన్ రిసార్ట్, సిల్వర్ స్టాండ్ బీచ్ రిసార్ట్, సీ షెల్ హ్యావ్‌లాక్ వంటి హోటళ్లు పెండ్లి వేదికలు అవుతున్నాయి.



కేరళలో తక్కువ ఖర్చు

కేరళ రాష్ట్రంలో జరిగే పెండ్లిండ్లకు చాలా ప్రత్యేకత ఉంటుంది. ఇక్కడి అందమైన ప్రదేశాలు సంస్కృతీ సంప్రదాయాలు చూపరులను ఇట్టే ఆకట్టుకుంటాయి. తక్కువ ఖర్చుతో, ప్రశాంతంగా, సింప్లీ సూపర్బ్‌గా మీ పెండ్లి ఉండాలంటే కేరళ బెస్ట్. ఇక్కడ వేదిక్ విలేజ్ రిసార్ట్స్, కోకోనట్ లాగూన్, దీ లీలా, కుమారకూం లేక్ రిసార్ట్, లేక్ కెనోపే హోటళ్లు చాలా ఫేమస్. వీటిల్లో చాలా తక్కువ ఖర్చుతో మీ అందమైన కలను సాకారం చేసుకోవచ్చు.



ముంబై సముద్ర తీరంలో..

చుట్టూ సముద్రం.. బంధువులు పట్టేంత వేదిక.. చిరు దీపాల వెలుగులో జరిగే పెండ్లిండ్లకు చాలామంది ఫిదా అవుతున్నారు. ముంబైలోని అలీబాగ్‌లో ఈ తరహా పెండ్లిండ్లకు చాలామంది మొగ్గు చూపుతున్నారు. పైగా ఇక్కడ తక్కువ ఖర్చుతో.. ఘనంగా పెండ్లి చేసుకోవచ్చు. ర్యాడిసన్ బ్లూ రిసార్ట్స్ అండ్ స్పా, యూ ట్రోపికానా, ఎలీషియం రిసార్ట్ వంటి హోటళ్లు ఇందుకు వేదికలవుతున్నాయి.



ఆగ్రాలో అంగరంగ వైభవంగా..

ఆగ్రాలో జరిగే పెండ్లిండ్లలో ఎప్పుడూ కొత్తదనం కనిపిస్తుంది. ప్రేమకు ప్రతిరూపమైన తాజ్‌మహల్‌ను ప్రతి పెండ్లిలోనూ వేదికగా అలంకరించడం ఇక్కడ ఆనవాయితీ. ఇక్కడ కూడా రాజుల తరహాలో పెండిండ్లు జరుగుతుంటాయి. ఇందుకు ఐటీసీ మొఘల్, ర్యాడిసన్ బ్లూ ఆగ్రా తాజ్ ఈస్ట్ గేట్, డబుల్‌ట్రీ బై హిల్టన్, ది గార్డెన్ ఇంపీరియల్ వంటి ప్రముఖ హోటళ్లు వేదికలవుతున్నాయి.

...✍ డప్పు రవి

పెద్ద తిమింగలంతో ఈత!


చాలామంది సముద్రంలో ఈత కొడుతూ ఎంజాయ్ చేస్తుంటారు. మరికొంతమంది సముద్ర గర్భంలో స్క్యూబా డైవింగ్ చేస్తూ పలు విషయాలు పరిశోధిస్తుంటారు. ఈమె మాత్రం అలాకాదు.. పెద్దదైన తిమింగలంతోనే కలిసి ఈతకొట్టింది.



వినడానికి ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్న ఈ విషయం నిజమేనండోయ్. హవాయిలోని ఓహూ తీరంలో కింబర్లీ అనే మహిళా ఫొటోగ్రాఫర్ ఈ సాహసం చేసింది. సముద్రంలోని గ్రేట్ వైట్ షార్క్‌లు చాలా పెద్దవి. వాటితో సమానంగా డీప్ బ్లూ షార్క్‌లూ పెరుగుతాయి. కింబర్లీ కలిసి ఈదిన తిమింగలం వయసు దాదాపు 50 యేండ్లు ఉంటుందట. దాని బరువు రెండున్నర టన్నులపైనే ఉంటుందని చెబుతుంది. మొదట దానిని చూసిన తర్వాత గుండె ఆగినంత పనైందట. అయినా ధైర్యం చేసి ఆ తిమింగలంతో పాటు ఈతకొట్టింది కింబర్లీ. అంతేనా.. ఆ తిమింగలంతో సెల్ఫీలు కూడా తీసుకున్నది. ఈ ఫొటోలను తన స్నేహితుడు ఆంద్రూ తన కెమెరాలో బంధించాడు. 'నడిచే సింహం పక్కనే ఫొటో తీయించుకున్నట్లు ఉంది' అని కింబర్లీ చెబుతున్నది. ఎంతైనా ఇలాంటి ప్రమాదకర విన్యాసాల జోలికి వెళ్లొద్దంటూ ఆమెకు హితవు పలుకుతున్నారు.

వైరల్ ఎగ్ సృష్టికర్త మనోడే

ఇన్‌స్టాగ్రామ్‌లో జనవరి 4న 'world_record_egg' పేరుతో పోస్టు చేసిన 'గుడ్డు'.. ఎన్నో రికార్డులను తిరగరాసింది. ప్రస్తుతం 50 మిలియన్ లైకులతో దూసుకెళ్తుతున్నది కూడా. ఈ గుడ్డును పోస్ట్ చేసింది ఎవరన్నదీ మొన్నటి వరకూ తెలియదు. అయితే, ఆ గుడ్డుతో లైకుల రికార్డును బద్ధలు కొట్టింది మనోడే.





ప్రముఖ రియాలిటీ టీవీ స్టార్.. కైలీ జెన్నర్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తన కూతురు స్టార్మీ ఫొటో పెట్టింది. దానికి 18 మిలియన్లకు పైగా లైకులు వచ్చాయి. అయితే, ఈ చరిత్రను ఒక బ్రౌన్ కలర్ గుడ్డు తిరగరాసింది. ఇది దాదాపు 50 మిలియన్ లైకులను సొంతం చేసుకొని ఇన్‌స్టాగ్రామ్‌లో సరికొత్త చరిత్రను సృష్టించింది. ఆ 'గుడ్డు' పోస్టును పెట్టింది మాత్రం మన దేశానికి చెందిన ఇషాన్ గోయల్. ఒక్క 'గుడ్డు'తో ఇన్‌స్టాగ్రామ్ రికార్డులను బద్ధలు కొట్టాడు. ఇషాంత్ మార్కెటింగ్ స్ట్రేటజిస్ట్ కావడంతో ఈ గుడ్డును పోస్ట్ చేసి.. అత్యధిక లైకులు వచ్చేలా ప్లాన్ చేశాడు. అతడు ఊహించినట్లే ఆ గుడ్డు రికార్డులు సాధించింది. అయితే, తాజాగా ఆ గుడ్డుకు పగుళ్లు రావడానికి కారణం ఏమిటనేది సస్పెన్స్‌గా మారింది. ఇంతకీ ఆ గుడ్డు ఎందుకు పగులుతుంది? ఏమైనా కారణాలున్నాయా? ఏదైనా స్టార్టప్ కంపెనీ పబ్లిసిటీ స్టంటా! అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

సుడోకు

డైలీ సుడోకు 48 సమాధానం

1	6	5	4	2	7	9	3	8
2	9	4	8	3	5	7	1	6
7	3	8	6	9	1	2	4	5
9	2	3	7	1	6	8	5	4
4	5	6	9	8	3	1	2	7
8	1	7	5	4	2	6	9	3
5	8	9	1	6	4	3	7	2
3	7	1	2	5	8	4	6	9
6	4	2	3	7	9	5	8	1

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

డైలీ సుడోకు -49

				6	3			7
1	5				2			
	2	3			5	8		
6				1				2
	4							9
9			6			7		3
			5	7			3	
		8						
	9			4				6

ట్వీట్



తెల్లవారుజామునే మేల్కొన్నా. కుటుంబంతో కలిపి ఇదిగో పర్వతారోహణ చేశాను. గణతంత్రం ఇచ్చిన ఆత్మవిశ్వాసమే మమ్మల్ని ఇలా కదిలేలా చేసింది.

అక్షయ్‌కుమార్
@akshaykumar



అక్షయ్‌కుమార్‌ని ట్విట్టర్‌లో ఫాలో అవుతున్న వారి సంఖ్య
2,92,93,674

కామన్‌మ్యాన్ వాయిస్

పీవీ నరసింహారావు గాయకుడు కాదు కాబట్టి.. నటుడు కాదు కాబట్టి ఇవ్వలేదు ఓకే.. కానీ దేశానికి, ప్రజలకు విస్తృత స్థాయిలో ప్రయోజనం కలిగించిన కోణానికి ప్రాధాన్యం ఉంటే.. రత్నాలలో ముందు వరుసలో పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ ఉంటారు.
– Murali Buddha

పేద, ధనిక తారతమ్యాలు లేని సామ్యవాద సమాజాన్ని ఈ డెబ్బై యేండ్లలో మనం సాధించుకోగలిగాం.. ఎంతటి గొప్పోడయినా, ఎంత దరిద్రగొట్టోడయినా ఆధార్ నదిని దాటవల్సిందే! వైతరిణి నదికి కొత్తపేరు.. ఆధార్ నది.
– Vasireddy Venugopal

గణతంత్ర దినోత్సవాన.. చాక్లెట్లు, బిస్కెట్లు కాదు, రాజ్యాంగ ప్రతులు పంచి పెట్టండి.
– Narendar Madoori

వైరల్ వీడియో



మెగా ఫ్యామిలీ నుంచి వచ్చిన అమ్మాయి నిహారిక. ఇప్పుడు ముచ్చటగా మూడో సినిమాకి సంబంధించిన టీజర్ విడుదల చేసింది. వరుణ్ తేజ్ ప్రొడక్షన్‌లో వస్తున్న ఈ టీజర్ ఆకట్టుకుంటున్నది. అందుకే ట్రెండింగ్ లిస్ట్‌లో టాప్-3 పొజిషన్ లోకి చేరింది.

Suryakantam Teaser – Niharika, Rahul Vijay | Pranith Bramandapally | Nirvana Cinemas
Total views : 13,80,495+
Published on 25 Jan 2019

III.
నమస్తే తెలంగాణ
అల్లరి
[కరీంనగర్]
ఆదివారం 27 జనవరి 2019

జతపరుచండి

దినపత్రికల ఫీచర్స్ పేజీల లోగో పేర్లని కనిపెట్టండి.

1. నమస్తే తెలంగాణ
2. సాక్షి
3. ఆంధ్రజ్యోతి
4. ఈనాడు
5. నవతెలంగాణ

A. నవ్య
B. జిందగీ
C. మానవి
D. ఫ్యామిలీ
E. వసుంధర

బ్లడ్ రిలేషన్స్



1. బావ అత్తకూతురు నీకేమవుతుంది?
2. అక్క మరిది చెల్లి నీకేమవుతుంది?
3. అన్న తమ్ముడి కోడలు మీ నాన్నకేమవుతుంది?
4. చెల్లి మరిది మీ అమ్మకేమవుతుంది?
5. అమ్మ మేనత్త మీ నాన్నకేమవుతుంది?

ఔరా..
నీ తెలివితేటలు!

ముంబై, పుణె వంటి పెద్ద నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు సర్వ సాధారణం.
ఈ సమస్యకు ఎలాగైనా పరిష్కారం చూపాలనుకున్నాడు ఈ ఏడేండ్ల బుడతడు. తన ఐదుగురు స్నేహితులతో కలిసి ఓ రోబోను తయారు చేసి, పరిష్కారం కనుగొన్నాడు.



పుణెకు చెందిన 7వ తరగతి మేధావి పేరు ఆది కాంచంకర్. పుణెలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు తన స్నేహితులతో కలిసి 'రోడియో' అనే పైలెట్ రోబోని తయారు చేశాడు. 'బ్రెయిన్‌చైల్డ్ డెవలపర్స్' సహాయంతో చేసిన ఈ రోబో చాలా ప్రత్యేకమైంది. వాహనదారులంతా ట్రాఫిక్ నియమాలు పాటించే విధంగా సాంకేతికతను జోడించారు. ఈ రోబో 16 అంగుళాల ఎల్‌ఈడీ డిస్‌ప్లే కలిగి ఉంటుంది. ఎవరైనా సిగ్నల్ జంప్ చేసినా, హెల్మెట్ ధరించకపోయినా, ట్రాఫిక్ నియమాలు పాటించకపోయినా వారి వివరాలు నమోదు చేస్తుంది. మనిషి అవసరం లేకుండానే ఇన్ని పనులు చేస్తున్నది ఈ రోడియో రోబో. దీని పనితనాన్ని చూసిన డీసీపీ తేజస్వీ సాత్పూట్.. కాంచంకర్ బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. జనవరి 15 నుంచి పుణెలోని ప్రధాన ప్రాంతాల్లో దీనిని వినియోగిస్తున్నారు కూడా. చూశారుగా కాంచంకర్ తెలివితేటలు. అయితే, భారతదేశంలోనే ట్రాఫిక్ నియంత్రణకు రోబోని వినియోగించడం పుణెలోనే ప్రథమం.

పిల్లలూ మీరు చదువుల్లో, ఆటల్లో ఫస్ట్ వస్తే.. స్కూల్‌లో బహుమతులు ఇస్తారు కదా!. ఆ విధంగానే మన దేశానికి ఉపయోగపడేలా పలు రంగాల్లో సేవలు అందించిన వారికి కూడా మన భారత ప్రభుత్వం కొన్ని పురస్కారాలు అందజేస్తుంది. అవేంటో మీకు తెలుసా? ఎంతగా కృషి చేస్తే.. ఆ పురస్కారాలు అందుతాయో తెలుసా? మరింకెందుకు ఆలస్యం.. ఆ పురస్కారాలు, వాటి విలువ, స్థాయి ఎలాంటిదో తెలుసుకుందాం.

దేశ అత్యున్నత పురస్కారాలు!



భారతరత్న

భారతదేశంలో ఇదే అత్యున్నత పురస్కారం. ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారికి దీనిని ప్రదానం చేస్తారు. ఇప్పటి వరకు 40 మందికి ఈ పురస్కారాన్ని అందజేశారు. కేవలం ప్రతిభ ఆధారంగానే ఈ పురస్కారాన్ని అందజేస్తారు. ఎలాంటి వయో, లింగ భేదాలు ఉండవు. భారతరత్న పొందిన వారికి 7వ స్థాయి గౌరవం లభిస్తుంది. మొదటి ఆరుగురు ఎవరంటే.. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, రాష్ట్రాల గవర్నర్లు, మాజీ రాష్ట్రపతులు, ఉప ప్రధాని, ముఖ్య న్యాయాధీశులు. 1954 జనవరి 2న రెండు పౌర పురస్కారాలను ప్రారంభిస్తున్నట్లు భారత రాష్ట్రపతి కార్యదర్శి కార్యాలయం నుంచి ఒక ప్రకటన జారీ అయింది. వాటిలో మొదటిది అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న కాగా రెండవది మూడంచెల పద్మవిభూషణ్ పురస్కారం. ఈ పురస్కారం భారతీయులకే ప్రదానం చేయాలన్న నిబంధన ఏమీ లేదు. 35 మిల్లీ మీటర్ల వ్యాసార్థం కలిగిన బంగారు పతకాన్ని ఈ పురస్కారం సమయంలో బహూకరిస్తారు. పతకం ముఖభాగంలో సూర్యుని బొమ్మ, కింది భాగంలో వెండితో 'భారతరత్న' అని దేవనాగరి లిపిలో రాసి ఉంటుంది. వెనుకవైపు మధ్యభాగంలో ప్లాటినం లోహంతో భారత చిహ్నం, కింది భాగంలో వెండితో 'సత్యమేవ జయతే' అని రాసి ఉంటుంది. ఇపుడున్న భారతరత్న పతకం రావి ఆకు ఆకారంలో ఉంటుంది. 59 మి.మీ పొడవు, 48 మి.మీ వెడల్పు ఉండి ప్లాటినం చట్రం కలిగి ఉంటుంది. పతకం మధ్యభాగంలో సూర్యుని బొమ్మ ఉంటుంది. ముందుభాగంలో భారతరత్న పదాలు వెనుకవైపు భారత జాతీయ చిహ్నం, సత్యమేవ జయతే ఉండేలా తయారు చేశారు. ఈ పతకాలను కోల్‌కతాలోని అలిపోర్ ప్రభుత్వ ముద్రణశాలలో ముద్రిస్తారు. దీనిని 45 మందికి బహూకరించారు.



పద్మ విభూషణ్

పద్మ విభూషణ్ పురస్కారం 1954 జనవరి 2న రూపొందించారు. తర్వాత 1955 జనవరి 15న మూడు వర్గాలుగా విభజించారు. మొదటిది పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీలుగా పునర్వర్గీకరించారు. భారతరత్న తరువాత ప్రాముఖ్యంలో దీనికి రెండవ స్థానం ఉంది. దీనిని వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన భారత పౌరులకు భారత రాష్ట్రపతి ఈ పతకాన్ని ఇచ్చి గౌరవిస్తారు. ఇప్పటివరకు ఈ అవార్డును 307 మందికి బహూకరించారు.



పద్మ భూషణ్

ఈ పురస్కారాన్ని వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన భారతీయులకు అందజేస్తారు. ఈ పతకాన్ని కోల్‌కతాలోని అలిపోర్ ప్రభుత్వ ముద్రణశాలలో ముద్రిస్తారు. పద్మశ్రీ, పరమ వీర చక్ర వంటి పౌర, సైనిక పురస్కారాలకు ఇచ్చే పతకాలన్నీ ఇక్కడే ముద్రిస్తారు. పద్మభూషణ్‌ని 1,254 మందికి బహూకరించారు.



పద్మశ్రీ


పద్మశ్రీ అంటే భారత ప్రభుత్వం నుంచి ప్రదానం చేసే పౌర పురస్కారం. దీనిని ఎవరికి పడితే వారికి ఇవ్వరు. పద్మశ్రీని పొందాలంటే అర్హత ఉండాలి. వివిధ రంగాలైన కళలు, విద్య, పరిశ్రమ, సాహిత్యం, సైన్స్, క్రీడలు, సామాజిక సేవ, ప్రజా జీవితాలలో సేవ చేసినవారికి పౌరపురస్కారంగా ఈ అవార్డును అందిస్తారు. పౌరపురస్కారాలలో పద్మశ్రీ నాలుగవ స్థానం కలిగి ఉంటుంది. ఈ పురస్కారం పతకం రూపంలో ఉంటుంది. దీనిపై దేవనాగరి లిపిలో 'పద్మ' 'శ్రీ' అని రాసి ఉంటుంది. ఈ పురస్కారాన్ని 1954లో స్థాపించారు. ఇప్పటివరకు ఈ పురస్కారాన్ని 2577 మందికి బహూకరించారు.

వనజ వనిపెంట

కుక్క బొమ్మను గుర్తించండి




చిక్కు ప్రశ్న




పండగకి ఒక మామగారు అల్లుడిని ఇంటికి పిలిచాడు. ఆ అల్లుడు ఒక కండీషన్ పెట్టాడు. ఏంటంటే.. 'మామగారు, నేను జనవరి నెల 1 నుంచి 31లోపు ఏ తేదీన వస్తే ఆ తేదీ నంబర్ ఎంతయితే అన్ని గ్రాముల బంగారం ఇవ్వాలి' అని అన్నాడు. దానికి మామగారు సరేనని కంసాలిని కలిసి అన్ని తేదీలకు 1గ్రా. నుంచి 31 గ్రా. వరకు మొత్తం 31 బంగారు బిళ్లలు చేయమని అడిగాడు. కంసాలి బాగా ఆలోచించి 5 బిళ్లలు చేసి, ఈ బిళ్లలతో మీ అల్లుడు ఏ రోజు వచ్చినా వీటిని ఇవ్వొచ్చు అని చెప్పాడు. ఇంతకీ ఆ బిళ్లల మీద అచ్చు వేసిన సంఖ్యలు ఏమిటి?

చుక్కలు కలుపండి




ఆకారాలతో పదాలను కలుపండి



పది తేడాలు గుర్తించండి



పదాలు కలుపండి!



1. నాన్న చెల్లినేమంటారు?
2. డస్ట్‌బిన్‌లో ఉండేదేంటి?
3. న్యూ తెలుగులో?
4. ఒంగోలు వేటికి ప్రత్యేకం?
5. నెమ్మదిగా నడిచే ప్రాణి?
6. తలదిండు ఇంకోలా?

జవాబులు

పదాలు కలుపండి :1. అత్త 2. చెత్త 3. కొత్త 4. గిత్త 5. నత్త 6.మెత్త
బ్లడ్ రిలేషన్స్ :1. అక్క/చెల్లి 2. మరదలు/వదిన 3. మనవరాలు 4. అల్లుడు 5. పిన్ని/పెద్దమ్మ
జతపరుచండి : 1.B, 2.D, 3.A, 4.E, 5.C
చిక్కు ప్రశ్న : 1,2,4,8,16

నిపుణ — విద్య, ఉద్యోగ సమాచారం —

బిలాయ్ స్టీల్ ప్లాంట్‌లో 153 ఖాళీలు

ఛత్తీస్‌గఢ్ (బిలాయ్)లోని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ పరిధిలో పనిచేస్తున్న బిలాయ్ స్టీల్ ప్లాంట్ (బీఎస్‌పీ) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ట్రెయినీ తదితర పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

सेल SAIL BHILAI

- మొత్తం పోస్టులు : 153
- **విభాగాలవారీగా ఖాళీలు:** ఫైర్ ఇంజినీర్-3, ఆపరేటర్ కమ్ టెక్నీషియన్ ట్రెయినీ-116, జూనియర్ స్టాఫ్ నర్స్ ట్రెయినీ-8, ఫార్మసిస్ట్ ట్రెయినీ-5, జూనియర్ మెడికల్ టెక్నాలజిస్ట్ ట్రెయినీ-17, అటెండెంట్ కమ్ టెక్నీషియన్ (బాయిలర్ ఆపరేషన్)-3, బ్లాస్టర్-1
- **అర్హత:** ఫైర్ ఇంజినీర్ పోస్టులకు.. బ్యాచిలర్ ఆఫ్ ఫైర్ ఇంజినీరింగ్. ఆపరేటర్ కమ్ టెక్నీషియన్ పోస్టులకు.. మెట్రిక్యులేషన్/పదోతరగతితోపాటు ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెటలర్జీ, మెకానికల్, కెమికల్, రిఫ్రాక్టరీ ఇంజినీరింగ్/సిరామిక్స్, సివిల్ ఇంజినీరింగ్‌లో మూడేండ్ల డిప్లొమా. ఫార్మసిస్ట్ పోస్టులకు.. ఫార్మసీ (డిప్లొమా/డిగ్రీ). ఏసీటీ బాయిలర్ ఆపరేషన్ పోస్టులకు..పదోతరగతి +ఐటీఐ. బ్లాస్టర్ పోస్టులకు పదోతరగతి+బ్లాస్టర్ సర్టిఫికెట్. జూనియర్ మెడికల్ టెక్నాలజిస్ట్ పోస్టులకు బీఎస్సీ (నర్సింగ్, ఎంఎల్‌టీ, రేడియోగ్రఫీ, ఆప్టోమెట్రీ, ఆడియాలజీ, రెనల్ డయాలసిస్) లేదా ఇంటర్‌తోపాటు సంబంధిత విభాగంలో అనుభవం ఉండాలి. నిర్దేశిత శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.
- **వయస్సు:** 2019 ఫిబ్రవరి 9 నాటికి 18 నుంచి 28 ఏండ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు, పీహెచ్‌సీలకు పదేండ్లవరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ప్రొబేషనరీ పీరియడ్:** రెండేండ్లు (ట్రెయినింగ్ సమయంలో మొదటి ఏడాది రూ. 10,700/-, రెండో ఏడాది రూ. 12,200/- కన్సాలిడేటెడ్ రూపంలో చెల్లిస్తారు)
- **పే స్కేల్:** ఫైర్ ఇంజినీర్‌కు రూ. 20,600-46,500/-, బ్లాస్టర్/అటెండెంట్ కమ్ టెక్నీషియన్ బాయిలర్‌కు రూ. 15,830-22,150/-, మిగతా వారికి రూ. 16, 800-24,110/-నెలకు జీతం చెల్లిస్తారు.
- ఎంపిక : రాతపరీక్ష, స్కిల్ టెస్ట్/ట్రేడ్ టెస్ట్, ఇంటర్వ్యూ
- **దరఖాస్తు :** ఆన్‌లైన్‌లో
- **అప్లికేషన్ ఫీజు :** ఫైర్ ఇంజినీర్‌కు రూ. 500/-, బ్లాస్టర్/అటెండెంట్ కమ్ టెక్నీషియన్‌కు రూ. 150/-, మిగతా పోస్టులకు రూ. 250/-
- **దరఖాస్తులకు చివరితేదీ:** ఫిబ్రవరి 9
- **వెబ్‌సైట్:** www.sailcareers.com.

సీనియర్ లైబ్రేరియన్

హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ కింది పోస్టులను భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.



- **పోస్టు:** సీనియర్ లైబ్రేరీ అండ్ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్ (కాంట్రాక్టు)
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- అర్హత, జీతం, వయస్సు, పని వివరాలు తదితరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
- **వెబ్‌సైట్:** www.svpnpa-gov.in

సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్‌లో

హైదరాబాద్‌లోని సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న జూనియర్ టెక్నీషియన్ తదితర పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

SPMCIL SECURITY PRINTING AND MINTING CORPORATION OF INDIA LIMITED

- మొత్తం పోస్టులు: 38
- సూపర్‌వైజర్ (రిసోర్స్ మేనేజ్‌మెంట్)-4 ఖాళీలు
- **అర్హత:** బీకాం/డిప్లొమా ఇన్ ట్యాక్సేషన్, బీబీఏ లేదా ఏదైనా ప్రథమశ్రేణి డిగ్రీతోపాటు హెచ్‌ఆర్‌లో డిప్లొమా ఉండాలి.
- జూనియర్ టెక్నీషియన్-30 ఖాళీలు
- **అర్హత:** పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడుల్లో ఐటీఐ ఉత్తీర్ణత. డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు.
- **వయస్సు:** 18 నుంచి 25 ఏండ్ల మధ్య ఉండాలి.
- **పే స్కేల్ :** రూ. 5200-20,200 + గ్రేడ్ పే రూ. 1800/-
- ఫైర్‌మెన్-3 ఖాళీలు
- **ఎంపిక:** ఆన్‌లైన్ రాతపరీక్ష
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 11
- **ఆన్‌లైన్ రాతపరీక్ష:** మార్చి/ఏప్రిల్
- **వెబ్‌సైట్:** https://spphyderabad.spmcil.com

సైంటిస్టులు

కోల్‌కతాలోని సీఎస్ఐఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ బయాలజీలో సైంటిస్ట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- సైంటిస్ట్-2 (లెవల్-11) , ▪ ఖాళీలు-2
- **జీతం:** నెలకు రూ.97,889/-
- **వయస్సు:** 32 ఏండ్లు మించరాదు
- **పోస్టు:** సీనియర్ సైంటిస్ట్ (లెవల్-12), ▪ ఖాళీలు-8
- **జీతం:** నెలకు రూ.1,12,652/-
- **వయస్సు:** 37 ఏండ్ల మించరాదు
- ప్రిన్స్‌పల్ సైంటిస్ట్ (లెవల్-13)
- **వయస్సు:** 45 ఏండ్ల మించరాదు
- **జీతం:** నెలకు రూ.1,71,571/-
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో ▪ **చివరితేదీ:** ఫిబ్రవరి 28
- **వెబ్‌సైట్:** www.career.iicb.res.in

హైదరాబాద్‌జిల్లాలో మెడికల్ ఆఫీసర్లు

హైదరాబాద్ జిల్లాలో మెడికల్ ఆఫీసర్ (పార్ట్ టైమ్) పోస్టుల భర్తీకి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం (డీఎంహెచ్‌ఓ) ప్రకటన విడుదల చేసింది.

- **పోస్టు పేరు :** మెడికల్ ఆఫీసర్
- మొత్తం ఖాళీలు- 53
- **అర్హతలు:** ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత. తెలంగాణ/ఏపీ మెడికల్ కౌన్సిల్‌లో సభ్యత్వం కలిగి ఉండాలి.
- **గమనిక :** ఈ పోస్టులను నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ (ఎన్‌యూహెచ్‌ఎం)లో భాగంగా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీచేస్తారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేయాలి.
- **పే స్కేల్ :** రూ. 20,050/- (నెలకు కన్సాలిడేటెడ్ పే రూపంలో)
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో. నిర్ణీత నమూనాలో దరఖాస్తులను నింపి, సంబంధిత పర్సనల్ అధికారికి ఆర్డినరీ పోస్ట్‌లో పంపాలి.
- **చిరునామా:** O/o. District Collectorate, Abids, Hyd
- **ఇంటర్వ్యూ తేదీ:** ఫిబ్రవరి 6
- **వెబ్‌సైట్:** http://hyderabad.telangana.gov.in

నమస్తే తెలంగాణ


చిత్రం

[హైదరాబాద్]

ఆదివారం 27 జనవరి 2019



పాయల్ రాజ్‌పుత్



డిస్కోరాజా జోడీగా..

'ఆర్‌ఎక్స్ 100' సినిమాలో ప్రతినాయిక ఛాయలతో కూడిన పాత్రలో చక్కటి అభినయాన్ని కనబరిచింది పాయల్ రాజ్‌పుత్. ఈ సినిమాతో యువతరంలో మంచి క్రేజ్‌ను సొంతం చేసుకున్నది ఈ సొగసరి. 'ఆర్‌ఎక్స్ 100' విజయం అనంతరం పాయల్ రాజ్‌పుత్‌ను పలు సినిమా అవకాశాలు వరించాయి. వైవిధ్యతతో కూడిన వినూత్నమైన పాత్రల కోసం ఇన్నాళ్లు నిరీక్షించిన ఆమె తాజాగా 'డిస్కోరాజా' సినిమాలో రవితేజకు జోడీగా నటించనున్నది. వి.ఐ ఆనంద్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. రామ్ తాళ్లూరి నిర్మిస్తున్నారు. హైదరాబాద్, గోవా, చెన్నై, లడఖ్, మనాలీతో పాటు ఉత్తర భారతంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఇందులో రవితేజకు జోడీగా పాయల్‌రాజ్‌పుత్‌తో పాటు మరో ఇద్దరు నాయికలు నటించబోతున్నారు. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.

శర్వానంద్- సమంత కలయికలో..!





విజయ్ సేతుపతి, త్రిష జంటగా నటించిన తమిళ చిత్రం '96'. ఈ చిత్రాన్ని తెలుగులో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై నిర్మాత దిల్‌రాజు రీమేక్ చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు. గత కొంత కాలంగా ఈ చిత్ర తెలుగు రీమేక్‌లో ఎవరు నటిస్తారా అని ఆసక్తి నెలకొంది. ఇందులో శర్వానంద్, సమంత జంటగా నటించనున్నారు. తమిళ మాతృకకు దర్శకుడిగా వ్యవహరించిన సి.ప్రేమ్‌కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. 'ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మార్చి నుంచి చిత్రీకరణ ప్రారంభిస్తాం. ఈ చిత్రానికి సంబంధించిన మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలోనే ప్రకటిస్తాం' అని చిత్ర బృందం తెలిపింది.

సీత ప్రేమకోసం..



బెల్లంకొండ సాయిశ్రీనివాస్, కాజల్ అగర్వాల్

బెల్లంకొండ సాయిశ్రీనివాస్, కాజల్ అగర్వాల్ జంటగా నటిస్తున్న చిత్రం 'సీత'. తేజ దర్శకత్వం వహిస్తున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం చిత్రబృందం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదలచేసింది. ఇందులో బెల్లంకొండ శ్రీనివాస్, కాజల్ విచిత్రమైన హావభావాలతో సరదాగా కనిపిస్తున్నారు. నిర్మాత మాట్లాడుతూ 'వైవిధ్యమైన కథ, కథనాలతో తెరకెక్కుతున్న కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఇది. సీత ప్రేమ కోసం అభినవరాముడు ఎలాంటి పోరాటం సాగించాడన్నది ఆసక్తిని పంచుతుంది. చిత్రీకరణ తుదిదశకు చేరుకున్నది' అని తెలిపారు. మన్నారా చోప్రా, సోనూసూద్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనూప్ రూబెన్స్, సినిమాటోగ్రఫీ: శీర్షరాయ్.



'ఎదురీత' చిత్రంలో శ్రవణ్ , చరణ్ రామ్

ఓ తండ్రి ఎదురీత

'నలభై ఏళ్ల తండ్రికి తన కొడుకే సర్వస్వం. అతడిపై ఉన్న అమితమైన ప్రేమాభిమానాలతో ఏది అడిగినా కాదనకుండా ఇస్తుంటాడు. కొడుకు పట్ల ఉన్న ఆ ఇష్టమే తండ్రిని ఎలా సమస్యల వలయంలో చిక్కుకునేలా చేసిందో తెలియాలంటే తెరపై చూడాల్సిందే' అంటున్నారు బాలమురుగన్. ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ఎదురీత'. శ్రవణ్ రాఘవేంద్ర, లియోనా లిషోయ్ జంటగా నటిస్తున్నారు. శ్రీ భాగ్యలక్ష్మి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై బోగారి లక్ష్మీనారాయణ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ చిత్ర ఫస్ట్‌లుక్ మోషన్‌పోస్టర్‌ను చిత్ర బృందం విడుదలచేసింది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ 'తమిళ దర్శకుడు విజయ్ మిల్టన్ వద్ద గోలీసోడా, కడుగు చిత్రాలకు సహాయకుడిగా పనిచేసిన బాలమురుగన్ హృద్యమైన కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. కొడుకు కోసం ఓ కన్నతండ్రి సాగించిన ఎదురీత నేపథ్యంలో భావోద్వేగభరితంగా ఈ సినిమా ఉంటుంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాల్ని జరుపుతున్నాం. మార్చిలో సినిమాను విడుదలచేస్తాం' అని తెలిపారు. మాస్టర్ చరణ్ రామ్ ,జియాశర్మ, నోయల్‌సేన్, థర్టీ ఇయర్స్ పృథ్వీ, మహేష్, కాశీవిశ్వనాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: విజయ్ అర్పుదరాజ్, ఎడిటింగ్: నగూరన్ రామచంద్రన్.



రఘురాజ్ ,ఉదయ్‌కుమార్, రాఘవేంద్రరావు, ఈశ్వర్

నాలుగు అక్షరాల ప్రేమ

'నేటితరం యువత మనోభావాలకు దర్పణంలా టీజర్ ఉంది. హీరో ఈశ్వర్‌కు ఇదే తొలి సినిమా అయినా నటనాపరంగా చక్కటి పరిణతి కనబరిచాడు' అని అన్నారు ప్రముఖ దర్శకుడు కె. రాఘవేంద్రరావు. ఈశ్వర్, టువ చక్రవర్తి, అంకిత మహారాణా నాయకానాయికలుగా నటిస్తున్న చిత్రం '4 లెటర్స్'. ఆర్.రఘురాజ్ దర్శకుడు. దొమ్మరాజు హేమలత, దొమ్మరాజు ఉదయ్‌కుమార్ నిర్మిస్తున్నారు. ఈ చిత్ర టీజర్‌ను శనివారం రాఘవేంద్రరావు విడుదలచేశారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్ ఇది. హైదరాబాద్‌లో టాకీపార్ట్, బ్యాంకాక్‌లో పాటలను చిత్రీకరించాం. ఈ నెల 30న ఆడియోను, ఫిబ్రవరి రెండో వారంలో సినిమాను విడుదలచేస్తాం' అని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ ''కలుసుకోవాలని' సినిమా తరువాత తెలుగులో నేను దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నేటితరం ప్రేమకథతో వినూత్నంగా ఉంటుంది. ప్రేమ, పెళ్లి లాంటి కీలకమైన విషయాల పట్ల యువతరం ఆలోచనలు, అభిరుచులు ఎలా ఉంటున్నాయనే కథాంశంతో రూపొందిస్తున్నాం. వాస్తవికతకు దగ్గరగా సాగుతూ ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తుంది. టీజర్‌ను రాఘవేంద్రరావు విడుదలచేయడం ఆనందంగా ఉంది' అని తెలిపారు. కౌసల్య, అన్నపూర్ణ, విద్యుల్లేఖరామన్, సత్యకృష్ణ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి పాటలు: సురేష్ ఉపాధ్యాయ, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: చిట్టిబాబు.కె.